
ఆంధ్రసచిత్రవారపత్రిక

2-9-77
75 పైసలు



బళ్లు తెరిచారు బాబోయ్.


ఈ వెధవన్ని బళ్లో చేర్పించి మూడు రోజులైందో లేదో మళ్లీ పలకల పగలగొట్టాడు! ఇలా అయితే వీడ్ని చదివించడం — నావల్లకాదంతే!
రేపు కాలేజీకి అరగంట లేటుగా వస్తానంటున్నావ్- ఎందుకే!?
లేటుగా వస్తే గుమ్మంలో నిలబడి 'ఎక్స్క్యూజ్ మి' చెప్పాలిగా... అప్పుడు క్లాసులో అందరి దృష్టి నాపైనే పడుతుంది కదా - రేపు కొత్తచీర కట్టుకుంటా మరి!!
అబ్బే బియ్యం బస్తా కాదు! మన బంటి వెధవకి స్కూల్లో ఇచ్చిన పుస్తకాల లిస్టంతా కొని తెచ్చా!!
మున్సిపల్ స్కూల్
క్లాసు రూములు తక్కువ పిల్లలు ఎక్కువ - అందుకే ఇలా కూర్చోబెడుతున్నా సార్!!
రాగతి పండరి



అట్ట మీద బొమ్మ

నటి హేమామాలిని పోలికలతో కూడుకొని యున్న పద్మప్రియగారి ముఖచిత్రంతో వెలువడి 29—7—77 నాటి మా అభిమానవారపత్రిక చాలా మనోహరంగా ఉంది. కథలలో 'స్వయంవరం' చాలా బాగుంది.

కె. బి .కె. రెడ్డి, యు. కె. రెడ్డి, (బరంపురం)

* * *

నటి సోమాఆనంద్‌తో వెలువడిన ఈ వారం 22—7—77 మీ (మా) పత్రిక నాకెంతోసంతోషము కలిగించినది.

సీరియల్స్—రసవత్తరంగానే ఉంటూయున్నాయి. సినిమా శ్రీనివాస్‌గారు నటీనటులపైనా, సాంకేతిక నిపుణులపైన పొగుడుతూ వ్రాయాలా !లేకపోతే మీ (మా) పత్రికలో ప్రచురించుటకు చోటే ఉండదా ? ఈ వారం సినిమా ఎబ్బెట్టుగా ఉంది.

కథలు డాక్టర్ సుగుణ, త్రివేణి బాగున్నాయి

ఈవారం 'ప్రశ్నావళి రామలక్ష్మిగారు జవాబులు బాగులేదనుటకు విచారిస్తూ యున్నా ... ఉత్తరాలు శీర్షిక మొదట పేజీలోకి వచ్చినందుకు సంతోషిస్తూ ఉన్నాను.

బులుసు వెంకటరమణయ్యగారి 'ధర్మపథం బాగుగానే ఉన్నది.

ఇన్ని శీర్షికలు—కథలు—సీరియల్స్— అవి ఇవి అన్నీ ప్రచురించి, అన్ని పత్రికలకంటే ఎంతో మిన్న అనిపించుకున్నట్లుగానే ఉంటుందని అనుటకు గర్వపడుతూ సంతోషిస్తూ ఉన్నాను.

జి. వి. సత్యలక్ష్మణశాస్త్రి, (విశాఖపట్నం)

సోమా ఆనంద్

22—7—77 వ తేది సోమా ఆనంద్ ముఖచిత్రంతో వెలువడిన (మీ) మా అభిమాన ఆంధ్ర సచిత్రవార పత్రికను చూసిన తరువాత మీకు ఉత్తరం వ్రాయాలనిపించింది. ఇంతవరకు చూసిన పత్రికలలో ఈ వారపత్రిక సమ్మోహనంతో ఆకర్షించి, ఆనందాన్నిచ్చింది. ముఖ్యంగా ఈ పత్రికలో అంతకుముందు ప్రచురించిన కథలలో ఇప్పుడు ప్రచురించిన కథలు బాగుంటున్నవి. అది కాకుండా ఈ కథలు చదువుతుంటే మాకే కాకుండా అందరకు విజ్ఞానదాయకమైన విషయాలు కనిపిస్తున్నాయి. కాని మాకు ఒక్కటే [మీ] మా పత్రికలో లోపం కనిపిస్తుంటాయి. చాలామంది పాటకులు ఉత్తరాలు మీ (మా) పత్రికకు రాస్తుంటారు ఫలానా కథ బాగుంది, బాగులేదు. ముఖచిత్రం బాగుంది, బాగులేదని కాని ఆ కథ ఎందుకు బాగులేదు ? ఏ విషయంలో బాగుంది ? అని కనీసం ఒక్క పాటకుడైన పత్రికలో వ్రాయడం కనిపించడంలేదు అదే కాకుండా పాటకు[ల]కు కేవలం వారి పేర్లు ఆంధ్ర సచిత్ర వార పత్రికలో కనిపిస్తేసరి పేరుపడిన తరువాత చూసి సంతోషిస్తారు. పేరులేకపోతే నా పేరు ప్రచురించలేదని బాధపడుతుంటారు. అది కాకుండా పాటకులు చేసే పొరపాటు కూడ కనిపిస్తున్నాయి. ఉదా : ప్రశ్నావళి చూస్తుంటాం చాలామంది సోదరీ ... మనస్సుకు బాధను కల్గించే ప్రశ్నలు అడుగుతుంటారు. కాని ఆ ప్రశ్నలో ఏది ఉపయోగానిచ్చే పదాలు కన్పించదు పాటకులకి.

పాటకులు కూడా మంచి ఉత్తరాలు మరియు ప్రశ్నలు ఆంధ్ర పత్రికకు పంపిస్తే బాగుంటుందని మా మనవి. ఈ ఉత్తరం [మీ] మా ఆంధ్ర సచిత్ర వార పత్రికలో కొంతచోటు అలంకరించుటకు మా ప్రార్థన.

వి.మన్మథ పట్నాయక్, ఎస్.రమేష్‌బాబు [బరంపురం]

పోస్టులో ముద్దులు

పద్మప్రియ ముఖచిత్రంతో వెలువడ్డ 29.7.77 తేదీ వారపత్రిక చాలా బాగుంది. ఇందులోని ఒకానొక పెళ్ళికొడుకు కథ నాకు బాగా నచ్చింది ముద్దులు పోస్ట్ చేయటం తమాషాగా ఉంది.

కె. అశోక్‌కుమార్ (నంద్యాల)

* * *

అనన్య అందాల విరాజిత అయిన కుమారి సోమా ఆనంద్‌గారి ముఖచిత్రంతో వెలువడిన 22 7.77 నాటి (మీ) మా అందరి ఆంధ్రసచిత్రవారపత్రి చాలా ఆకర్షణీయంగా వుంది. ఈ పత్రికలోని రెండు కథలునూ చాలా బాగున్నాయి. ఒక కన్య చెప్పిన కథ సీరియల్ ఎక్స్‌ప్రెస్ బండిలాగ సాగుతూ వుంది.

ఎన్. రాజేశ్వరిగారి డాక్టరు సుగుణ మరియు చెల్లూరి సీతారాజేశ్వరరావుగారి త్రివేణి కథ కూడా చాలా బాగుంది.


పి. బషీరు అహమద్‌ఖాన్, [బెళుగుప్ప]

* * *

ఈ వారం మీ(మా) తే. 22.7 77దీ ఆంధ్ర పత్రిక సోమా ఆనంద్ అందమైన ముఖారవిందంలో నీలాకాశంలా సన్నావరించింది. డాక్టరుదాశరధిగారు రచించిన స్వాప్నికుడు గేయం చాలాబాగుంది భద్రకాళిలో నటి జయప్రద కాళీ అవతారంలో యిచ్చిన స్టిల్ బావుంది. కాట్యూరిగారి కార్టూన్ (కాలేజి) చాలా బాగుంది.

కోట వెంకటనారాయణ, (బరంపురం)

లోకం పోకడ — ఈమెన



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938-1972]
శుక్రవారం . 2-9-'77
పింగళనామ సం శ్రావణ బ. పంచమి
సంపుటము 70 సంచిక 53
సంపాదకుడు .
శివలెంక రాధాకృష్ణ
★
పోస్టులో ఏడాది చందా రు 41-60
ఆరు మాసాల చందా రు 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

కష్టప్రతికవక!

తిరువేంద్రం మెడికల్ కాలేజికి లక్షరూపాయలు విలువచేసే పరికరాలు విదేశాల నుంచివస్తే వాటిని ఫుడ్ ఆర్టికల్స్ అనగా తినే సామగ్రిగా ఎంచి అరవైవేల రూపాయలు ఎక్సైజు డ్యూటీ



విధించారట. కస్టమ్స్ బాబుల్లారా యివి ఎడిబుల్స్ కావు మొర్రో అంటే డిపార్ట్‌మెంట్ దిగిరాదని, మరోమాట లేదని సుంకం కట్టితీరాల్సిందేననీ అన్నారట ఇంతకూ ఆ పరికరం పేరు గాస్ట్రోస్కోపిక్ ఎండోస్కోప్ ట ఎగ్జామిన్‌కు చెందిన రోగాల పరిశీలనకిది ఉపయోగమట. కెన్‌ది ఆపరేటస్ బి యాటెన్ !

ఆడవారిసీటు!

ఢిల్లీలో వో సిటీబస్సులో ఒకాయన ఆడవారి సీటులో హాయిగా కూర్చుంటే వో సుందరి వచ్చి అయ్యా తమరు ఆడవారిసీటులో కూర్చున్నారు. దయచేసి ఖాళీచేయండి అన్నదట. దానికా మగ సింహం గాండ్రించి, ఆడవారిసీటులో కూర్చోరాదనీ కూర్చుంటే ఖాళీ చెయ్యాలనీ రూల్‌వుందా? ఈ నాటి ప్రధాని కూడా ఆడసీటులోనేకదా కూర్చున్నది అన్నాడట.

సర్వరోగనివారిణి మూత్రం!

ఔషధాలన్నిటిలోనూ మూత్రం దివ్యమైన ఔషధమని, ఎవరి మూత్రం వారు త్రాగడంవల్ల చాలా రోగాలు తగ్గుతాయని, మూత్రం సర్వరోగ నివారిణి అని 16వ శతాబ్దంలోనే మనదేశం అన్నదట. మూత్రంలో అతి విలువయిన లవణాలు వగైరాలు ఉంటాయని దానివల్ల కాన్సరు, క్షయ, కుష్టు, అతి మూత్ర వ్యాధి కిడ్నీ, లివరు, హృదయము వీటికి సంబంధించిన రోగాలు, మలేరియా, టైఫాయిడు, కలరా వంటి రోగాలూ అన్నీ పోతాయని రోజూ రోజులో మొట్టమొదటిసారి వచ్చే మూత్రం వో అరగ్గానుడు సేవిస్తే ఏ రోగం ఆ మనిషి వంటదనీ యీ శాస్త్రం అంటోంది. ఈ ప్రక్రియకు శివాంబు అని పేరట. ఏ రోగికయినా ఆతని మూత్రమే మందని యీ శాస్త్రం అంటుందట. కాశీకి చెందిన భావమిశ్ర అనే పండితుడు 16వ శతాబ్దంలో ఈ విషయాన్ని పేర్కొన్నాడట. బొంబాయిలో యీ వైద్యం— యీ వైద్యంవల్ల తమ రోగాలు నయమైనవాళ్లు ఉన్నారట బాబూ భాయ్ అనే ఆయన గత కొన్నేళ్లగా తను ఏనాడూ ఉదయం తన మూత్రం తాగడం ఏ ఆటంకం వచ్చినా మానలేదని, తను తన రోగం [గ్యాస్ట్రిక్] తగ్గి హాయిగా ఉన్నాననీ చెప్పారట కాన్సరువంటి రోగాలున్నవారికింత కన్నా దివ్య ఔషధం లేనే లేదని వారు నిశ్చయంగా నమ్ముతున్నట్టు చెప్పారట. అతి ఘోరమైన, ఘోరాతి ఘోరమైన వాసనలు, రుచులు కలిగివున్న మందులు ఇంగ్లీషు డాక్టర్లు చెప్పారను కుంటూ రోగులు తాగేస్తారు. తమ మూత్రం మాత్రం ఇంత విలువయినదని తెలిసినా అది వో అరగ్గానుడు త్రాగడానికి యాక్కురారీ అంటారు. బట్! మూత్రం దివ్య ఔషధము అన్నారుట. డాక్టర్స్! వై నాట్ యూ ప్రిస్క్రైబ్ యూరిన్! మూత్రమూ! మిత్రమా! మూత్రం ఏమాత్రం!!

పుచ్చకాయలో పాము!


ఢిల్లీకి చెందిన డిసౌజా అనే ఆయన భార్య బజారెళ్లి రెండున్నర రూపాయలెట్టి వో పెద్ద సైజు పుచ్చకాయ కొన్నదట. ఆ పుచ్చకాయకో చిన్న కన్నమున్నాకూడా కారుచవుకకదాని కొనేసిందట. ఇంటికి తీసుకొచ్చి ఆశమీరా దాన్నికత్తితో తెగేసేసరికి లోపల్నుంచి బుస్సునో పాము ఎగిరి భూమ్మీద పడిందట. మిసెస్ డిసౌజాకు కెయ్యిమారడానిక్కూడా వైఫులేక ఎగిరి గంతేసిందట.

చిత్రహింస సహించలేక ఆత్మహత్య

ఫరిదాబాద్‌కు చెందిన వో పెద్ద కర్మాగారంలో ఆ కర్మాగారం తయారుచేసే ఎలెక్ట్రికల్ సామానులు వో లక్షన్నర రూపాయల కిమ్మత్తువి పోయాయిట. యజమానులు ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న హర్నామ్‌సింగ్ అనే ఆతన్ని అనుమానించి ఆ సంగతి పోలీసులకు తెలియజేసి, ఆతన్ని భయపెట్టో, హింసించో అసలు విషయం కక్కించమనికోరారట. ఇదితెలిసిన హర్నామ్‌సింగ్ జూన్ 13వ తేదీన రాజీనామాయిస్తే, యజమాన్యం ఒప్పలేదట. పోలీసు ఆతన్ని జూన్ 20వ తేదీన అరెస్టు చేసి ఆతన్ని వో రహస్య స్థలంలో బంధించిందట. ఆతని అన్నగారు బల్‌బీర్‌సింగ్, హర్నామ్‌సింగ్ భార్య పోలీసులను ప్రాధేయపడితే వారు బల్‌బీర్‌సింగ్‌ను హర్నామ్‌సింగ్‌ను ఉంచిన ఊరుకు తీసుకెళ్లి చూపారట. హర్నామ్‌సింగ్ తిండి, లిప్పలు, నీరు కూడా లేకుండా విలవిల్లాడుతున్నాడట. ఆనక పోలీసులు హర్నామ్‌సింగ్‌ను ఫ్యాక్టరీకి [29వ తేదీ జూన్] తీసుకువెళ్లి ముక్కెలు విరగతన్ని నిజం చెప్పమన్నారట. పోలీసులు అతని చేతుల సంకెళ్లు విప్పదీయడంతోనే హర్నామ్‌సింగ్ పరుగున పక్కనే ఉన్న ఎలెక్ట్రో ప్లేటింగ్ రూములోకి పారిపోయి సోడియం సైనైడ్ ద్రావకాన్ని గటగట త్రాగేసి, పాపాత్ములారా మీరు నన్ను పెట్టే యమ బాధల కన్నా యీ చావే నయం. ఏ పాపం ఎరగని నన్ను ఇంత హింసపెట్టారు అని శపించి విలవిలా తన్నుకొని చనిపోయాడట. దీనితో ఆ కంపెనీ (పెస్టోలైట్ ఇండియా వర్కర్సు సమ్మె చేస్తే పోలీసు ఇన్‌స్పెక్టరును ప్రభుత్వం సస్పెండు చేసిందిట. దానికి వారు సంతృప్తిపడలేదట. కంపెనీ పనివారలతోపాటు తోటి కంపెనీల పని వారంతా కలిసి, సమ్మె చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించేసరికి హరియానా ప్రభుత్వం వో జుడిషియల్ ప్రోబు ఏర్పాటుచేసిందట. ఇదా కథ!

సర్పంచిల సస్పెన్షన్

మెహసినా జిల్లాలో అస్పృశ్యతను పాటించి చట్టధిక్కారం చేసిన నేరానికిప్పటికి 41మంది సర్పంచిలను సస్పెండు చేశారట.



కల్పనకో కమ్మని కల...

ఆ కలలో ఓ చక్కదనాల పుత్తడిబొమ్మ.

ఆ బొమ్మ సరసనే ఓ అందాల రాజకుమారుడు.

ఆ బొమ్మ ఎవరో కాదు— తనే! రాజకుమారుడి పేరూ రాజే!

కల్పన

శ్యామల





ఇద్దరూ చేతులు పట్టుకొని నవ్వుతూ, కబుర్లు చెప్పుకుంటూ, మల్లెల సౌరభాల్లో చల్లని గాలుల్లో మునిగి తేలుతూ, ఆ సాన్నిహిత్యంలో ప్రపంచాన్నే మరిచి— ఇదంతా కలే!

ఆ రోజు కల్పనకి బాగా గుర్తు. ఎస్. ఎస్. ఎల్. సి. రిజల్ట్స్ వచ్చాక స్కూలుకి వెళ్ళి రిజిస్టరు తీసుకు వస్తున్నది. మార్కులయితే బాగా వచ్చాయికాని కాలేజీలో చేరటానికి అనుకూలించని ఇంటి పరిస్థితులు తనవి. స్నేహితులందరూ 'ఏ గ్రూప్ తీసుకోవాలి' అని మాట్లాడుకుంటూంటే తను ఒంటరిగా మిగిలిపోయినట్లు ఫీలయి, కళ్ళల్లో నీళ్ళు ఉబుకుతుంటే మెల్లగా స్కూలు బయటకు వచ్చేసింది ఒక్కతే.

అలా వచ్చేస్తూ— రోడ్డుపైన అటూ ఇటూ చూడకుండా తలదించుకొని వచ్చేస్తూ— తనను తానే ఓదార్చుకోవటానికి ప్రయత్నించింది కల్పన. 'కాలేజీలో చేరకపోతేనేమిటే, టైపు నేర్చుకుంటాను' అనుకుంది కల్పన. ఎదురుగా కనిపిస్తున్న టైపు ఇన్‌స్టిట్యూట్‌ని చూస్తూ. మరి కొంత దూరంలోనున్న 'విద్యుత్ సౌధ'లో నించి వెలుపలికి వస్తున్న అమ్మాయిలను చూస్తూ— 'మరో ఏడాదిలో నేనూ ఇలాగే

చక్కగా అలంకరించుకొని పెద్ద ఆఫీసులో ఉద్యోగం చేయనూ...' అనుకుంది.

పదహారేళ్ళ కల్పనకి జీవితంలోని సర్దాలంటే యిష్టం వుండటంలో అసహజమేమీ లేదు. ఇంటి ఆర్థిక పరిస్థితులు ఆ సరదాలు తీర్చలేనివి కావడంలో అసహజమేమీ లేదు. తీరని కోరికలను కలల్లో తీర్చుకోవటం కల్పనకి అలవాటు!

ఆలోచిస్తూ వస్తున్న కల్పన చటుక్కున ఆగిపోయింది.

కళ్ళు నులుపుకొని మరీ చూసింది, నయనానందకరమైన ఆ దృశ్యాన్ని.

ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేక అలాగే నిలబడిపోయింది కాస్సేపు.

ఇంతకీ కల్పనని అంతగా ఆకర్షించిన దేమిటంటే —

వో చక్కని చీర! గులాబీపూల సౌకుమార్యం పుణికి పుచ్చుకున్నట్లున్న రోజా రంగు షిఫాన్‌చీర దానిమీద జరీతో కుట్టిన పూలు. వో షాపుముందర అందంగా వ్రేలాడదీసి ఉంది.

కల్పనకి ఆ చీర ఎంతగా నచ్చిందో చెప్పలేం. దగ్గరకు వెళ్లి చూసింది. ఇంకా అందంగా కనిపించింది. ధర చీటీ చూసి వో నిట్టూర్పు విడిచికూడా, ఎలాగయినా ఆ చీరకొని కట్టుకోవాలని నిశ్చయించుకుంది ఆ క్షణానే!

ఇంటికి వెళ్లేసరికి రాము మామయ్య వచ్చి ఉన్నాడు విజయవాడనించి.

"హలో, కల్పనా, స్కూల్‌ఫైనల్ పాసయినావట కదా! నిజంగానే!?" కళ్ళు పెద్దవిచేసి విస్మయంగా అడిగాడు.

"పో మామయ్యా! నేను పాసవటమే అంత ఆశ్చర్యమా నీకు?" మూతి ముడుచుకుంది కల్పన.

"ఆశ్చర్యం కాదేమిటీ? నిజం చెప్పు కాపీకొట్టావా?" రహస్యంగా అడిగాడు.

"అసలు నాతో మాట్లాడకు!" ఉడుక్కుంటూ లోపలికి నడిచింది.

"నీకు 'కల్పన' అని కాక 'సత్యభామ' అని పేరుపెడితే బాగుండేది!" లోపలికి వస్తూ అన్నాడు.

మార్కుల రిజిస్టరు అతనిపైకి విసిరేసింది.

"నిజంగా ఇన్ని మార్కులు నీవేనా? ... పొరపాటున ఇంకెవరి రిజిస్టరో నీకు ఇచ్చి ఉంటారు! ... అరె, నీదేనే, నీ పేరే ఉంది దీనిపైన. ఏం చేసుకుంటావే ఇన్ని మార్కులు?!"

"అమ్మా, చూడు" ఏడుపు ముఖంతో ఫిర్యాదు చేసింది కల్పన. "ఎన్నాళ్ళుంటావు మామయ్యా, నువ్విక్కడ?" కోపంగా అడిగింది.

"మనకి ఈ ఊరికే బదిలీ అయింది అమ్మడూ! ఇప్పట్లో కదలం"

తలుపు చప్పుడవటంతో లేచి వెళ్లింది కల్పన. కళ్లలో ఆ అందమైన చీరె మెదులుతున్నది. అది కట్టుకుంటే ఎలా ఉంటుందనే ఊహే మదిలో కదులుతున్నది.

తలుపు కొట్టిన ఆగంతకుడు "రాము ఉన్నాడాండీ?" అని అడిగాడు, తదేకంగా కల్పనని చూస్తూ.

"ఉన్నాడు కూర్చోండి" అంది కల్పన తడబాటుగా.

అంతలోనే వచ్చాడు రాము. "రావోయ్, రాజూ! ఇల్లు తేలికగానే తెలుసుకున్నావా? ... ఈ అమ్మాయి మా అక్కయ్య కూతురు కల్పన — కల్పనా, వీడు నా ప్రాణ మిత్రుడు కనకరాజు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు ప్రస్తుతం" అంటూ పరిచయం చేశాడు.

కనకరాజు ఆకర్షణీయమైన విగ్రహం కల్పనని వెంటనే ఆకట్టుకుంది.

ఆ సాయంత్రం, "నీ కేదయినా గిఫ్ట్ కొనిపెడతాను కల్పనా, బజారుకి రా" అని రాము అడిగినపుడు బట్టలషాపుకి తీసుకు వెళ్లింది అతన్ని.

కల్పన చూపించిన చీర ధర చూసి, "ఇంకొకటి ఏదయినా తీసుకుందూ! అయినా నువ్వువేసుకొనేవి చీరలు కాదు కదా, వోణీలేగా!" అన్నాడు రాము.

"స్కూల్ ఫైనల్ కూడా అయిపోయింది. ఒక్కటయినా చీరె లేకపోతే ఎలా మామయ్యా?" ముద్దుగా అడుగుతుంటే ఏమీ అనలేకపోయాడు.

షాపుఅతను సమస్య అర్థం చేసుకున్నాడు "ఇదిగోనమ్మా, ఈ చీర చూడండి. ఇదే రంగు, ఇదే షిఫాన్‌క్లాత్. జరీ పువ్వులు లేవు కనక ధర తక్కువ పడుతుంది. మీరు కావాలనుకుంటే అర్వాల ఎప్పుడయినా కుట్టించుకోవచ్చు."

ఇద్దరికీ నచ్చింది ఆ సలహా. ప్లెయిన్ చీరకొని బయటకు వచ్చారు.

రాముకి ఇల్లుదొరికి, భార్యని తీసుకొని వచ్చి అక్కగారింటినించి వెళ్లేసరికి రెండు నెలలు పట్టింది. ఈ రెండు నెలల్లోను అతని స్నేహితుడు కనకరాజుతో కల్పనకి మంచి స్నేహం ఏర్పడింది.

రోజూ టైపుక్లాసుకి కల్పన వెళ్లే సమయానికి వస్తాడు కనకరాజు. ఆమెతో

ఏప్రిల్-మే కాలంలో 33 రైలు ఇంజన్ల ఉత్పత్తి

రైలింజన్లు, రైలు పెట్టెలు తయారుచేసే రైల్వేశాఖ, కర్మాగారాలలో గత ఏప్రిల్ — మే నెలలో 33 రైలింజన్లు తయారయ్యాయి. అన్ని సౌకర్యాలు అమర్చిన 94 రైలు పెట్టెలు ఈ సౌకర్యాలు అమర్చని 96 పెట్టెలు తయారయ్యాయి. చిత్తరంజన్ ఫ్యాక్టరీలో 10 బ్రాడ్‌గేజ్ ఎలక్ట్రిక్ రైలింజన్లు, నాలుగు డిసెల్ షంటింగు ఇంజన్లు తయారయ్యాయి. వారణాసిలోని డిసెల్ ఇంజన్ల ఫ్యాక్టరీ 14 బ్రాడ్ గేజ్ ఇంజన్లను, ఐదు మీటర్‌గేజ్ ఎలక్ట్రిక్ — డిసెల్ ఇంజన్లను తయారుచేసింది. పెరంబూర్‌లోని రైలుపెట్టెల కర్మాగారం అన్ని సౌకర్యాలు అమర్చిన 94 రైలు పెట్టెలను, ఈ సౌకర్యాలు అమర్చని 96 పెట్టెలను తయారుచేసింది

ఈ మూడు విభాగాలలోనూకూడా ఉత్పత్తి ఈ ఆర్థిక రంగం మొదటి రెండు మాసాలకు నిర్ణయించిన లక్ష్యం మేరకు సాగింది.

ప్రభుత్వరంగం సంస్థ అయిన హిందూస్తాన్ కేబుల్స్‌లో గత — ఏప్రిల్—మే మాసాలలో ఉత్పత్తి 12.89 శాతం పెరిగింది గత సంవత్సరం ఇదే రెండు మాసాలలో ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిల విలువ 5.97 కోట్లు కాగా, ఈ ఏడాది రెండు మాసాలలో ఉత్పత్తి 6 74 కోట్లు ఉన్నది

కబుర్లు చెప్తూ పైవు ఇన్‌స్టిట్యూట్ వరకు నడుస్తాడు. ఒక్కోసారి క్లాసు అయిపోయేవేళకి బయట వెయిట్ చేస్తూ ఉంటాడు. అతను తనపట్ల చూపే శ్రద్ధ కల్పనకి ఎంతో ఆనందంగా ఉంటుంది. జీవితాన్ని అతనితో పంచుకున్నట్లు కలలు కంటూ ఉంటుంది. ఎప్పుడూ ఊహాలోకంలో కాలంగడిపే కల్పనకి ఎన్నో కలలు... అన్ని కలల్లోనూ కమ్మనిదో కల ... ఆ కమ్మని కలలో —

జరీ ఎంబ్రాయిడరీ చేసిన గులాబీ రంగు షిఫాన్ చీరలో తను గులాబీ పూవులా ముగ్ధ మనోహరంగా మెరిసిపోతూ ఉంటుంది. తన ప్రక్కనే రాజు —

రాజుకి తెల్లని దుస్తులు బాగా నప్పుతాయి. ఆ దుస్తుల్లో ఉన్నాడతను. తమ వీధి చివర, తనకోసం ఎదురుచూస్తూ ఉంటాడతను.

జడలో గులాబీలతో వెళ్తుంది తను.

ఇద్దరూ కలిసి ఖుషీగా నవ్వుకుంటూ హుషారు మాటలు రువ్వుకుంటూ వో టాక్సీ

కల్పన

ఎక్కి 'రవీంద్ర భారతి'కి వెళ్తారు (కల్పన ఎప్పుడూ టాక్సీ ఎక్కలేదు! 'రవీంద్ర భారతి' లోనికి వెళ్ళలేదు.)

అక్కడ వెనకసీట్లలో వాలి, రాజు భుజంపైన తలవాల్చి తన దుస్తుల పైనున్న సెంటువాసనలు ఇద్దర్నీ మత్తెక్కిస్తుంటే అందరూ నిశ్శబ్దంగా స్టేజీపైన జరుగుతున్న భరతనాట్యం చూస్తుంటే, అలా రాజు స్పర్శలోని ఆనందాన్ననుభవిస్తూ ఉంటుంది తను.

రవీంద్రభారతి నుండి బయటకు వచ్చాక తామిద్దరూ చట్టాపట్టాలు వేసుకొని నడుచుకుంటూ, 'ఫిర్‌దౌజ్ వోపెన్ ఎయిర్ రెస్టారెంట్'కి వస్తారు. (అక్కడ రంగు రంగుల గొడుగుల క్రింద కూర్చున్న జంటలను చాలాసార్లే చూసింది కల్పన!)

యూనిఫారమ్‌లో బట్లర్లు హడావిడిగా అటు ఇటు తిరుగుతుంటే, వో చెట్టు కింద లైట్ల వెలుగులో తామిద్దరూ, నిశ్శబ్దంగా కూర్చొని ఐస్‌క్రీమ్ తింటారు. చలాకీగా కేరింతలు కొట్టటంలో కంటె, నిశ్శబ్దం నిండి ఉన్న సాన్నిహిత్యంలో మాధుర్యం కనిపిస్తుంది వారి కప్పుడు!

రాత్రవుతున్నా యిళ్ళకి వెళ్ళాలనిపించదు ఇద్దరికీ... మవునంగానే టాంక్ బండ్‌కి వెళ్తారు. హుసేన్ సాగర్‌లో లైట్ల ప్రతిబింబాలు చూసుకుంటూ, చల్లని గాలి మృదువుగా శరీరాలను స్పృశిస్తుంటే, బ్రిడ్జి రెండు మైళ్ళ పొడవునా నడుస్తారు ప్రపంచంలో తామిద్దరే తప్ప మరెవరూ లేరేమోననే అనుభూతి కలిగిస్తుంది ఆ నడక.

వంతెన చివర మరో టాక్సీ ఎక్కి తమ యింటికి వచ్చేస్తారు దిగబోతుంటే, రాజు చటుక్కున చేయి పట్టుకొని ఆపేస్తాడు. వారించే లోపలే తమ పెదవులు కలుస్తాయి ఆ మధురిమని ఆస్వాదిస్తూ, అలాగే ఉండిపోవాలనిపించినా, తెలివి తెచ్చుకొని పారిపోతుంది తను.

నవ్వుకుంటూ తన రూమువైపు నడుస్తాడు రాజు.

ఆ రాత్రి తనకి నిద్రే పట్టదు. పర్సాడు "ఉదయమే మామయ్యతో మాట్లాడుతాడు రాజు. తర్వాత పెద్దవాళ్ళ మధ్య మాటలు మొదలవుతాయి...

పదహారేళ్ళ కల్పన ఊహలు అంతకు మించి పోలేదు ఇంతటి మధురమైన కల నిజం చేసుకోవాలనే కోరిక బలపడింది ఆమెలో

వో రోజు రాజుకి వివరించింది కల్పన. ఈ కలని విని నవ్వేశాడతను: "నీ కెవరు పెట్టారో కాని కల్పన అనే పేరు బాగా సూట్ అయింది. ఎప్పుడూ కల్పనా లోకంలో విహరిస్తూ వుంటావు!"

"నిజం చెప్పు రాజూ ఆ కల నిజం చేసుకోవాలని నీకు మాత్రం అనిపించటం లేదూ?"

"తప్పకుండా నిజం చేసుకుందాం!" అంటూ కల్పన చేతిలో చేయివేశాడు రాజు.

టైపు నేర్చుకుంటూనే డబ్బు సంపాదించే మార్గాలు వెతకసాగింది కల్పన. నలుగురు చిన్న పిల్లలకి ట్యూషన్‌చెప్పే అవకాశం దొరకటంతో కలిగిన ఆనందం అంతా ఇంతాకాదు. రెండు నెలలు జీతం సమకూరాక, మామయ్య ప్రెజెంట్ చేసిన చీరపై జరీ పూలు కుట్టించింది. వో సెంటుబాటిల్‌కూడా కొనుక్కుంది.

రవీంద్రభారతికి, హోటల్‌కి, టాక్సీలకి అవబోయే ఖర్చు లెక్కవేసింది. ఇంకో కొన్ని నెలలు పనిచేస్తేకాని నిజం కాదు! కొన్ని నెలలు .. అబ్బ!.. నిరాశే అనిపించినా, 'తప్పదు వెయిట్ చేయాలి' అనుకుంట్టూ నిబ్బరం తెచ్చుకుంది.

ఈలోగా రాజుకి గుమాస్తా ఉద్యోగం దొరికింది వో కంపెనీలో ఎంతో ఉత్సాహంగా కల్పనకి ఉద్యోగం లభించిన వార్త చెప్పి "ఎలాగో ఫస్టు తారీకువరకు వోపిక పట్టు కల్పనా నీ కల నిజంచేస్తాను" అన్నాడు

సంతోషం వెల్లివిరిసిందికల్పనముఖంలో.

పదిహేనవతారీకు రవీంద్ర భారతిలో భరతనాట్య ప్రదర్శన ఒకటి ఉన్న సంగతి పేపర్లోచూసి, ఆ రోజు ఫిక్స్‌చేసింది తమ ప్రోగ్రామ్‌కి

ఒకటవతేదీ మధ్యాహ్నం టైపుక్లాసులో ఉండగా ఫోన్ వచ్చింది రాజువద్దనించి.

"వెంటనే ఇంటికి రమ్మని టెలిగ్రామ్ ఇచ్చారు నాన్న! ఇప్పుడే వెళ్తున్నాను" కంగారుగా చెప్పాడు.

కల్పనకీ కాస్త భయం అనిపించింది. అయినా "నీవేం కంగారుపడకు రాజూ. వెళ్ళగానే ఉత్తరం రాయి నాకు" అంది.

వెళ్ళగానే ఉత్తరం వ్రాయలేదు రాజు. కల్పనకి ఆత్రుతగా ఉంది.

పది రోజులకి వచ్చాడు. కల్పన ఒక స్నేహితురాలి యింటికి వెళ్ళివస్తుంటే ఎదురయినాడు.

"ఎప్పుడొచ్చావు రాజూ? ఎలా ఉన్నావు? నన్ను చూడటానికి రాలేదేం?" అడిగింది ఆత్రంగా.

"ఈ ఉదయమే వచ్చాను. సాయంకాలం మీ యింటికి రావాలనే అనుకున్నాను. మాబామ్మకి ఒంట్లో బాగులేక, నన్ను

23-9-'77

వినాయక చవితి

సంచిక

చూడాలని గొడవచేస్తే టెలిగ్రామ్ యిచ్చారు. ఇప్పుడు ఆవిడ బాగానే ఉంది."

"వెళ్ళాక నాకు లెటర్ రాయలేదేం? నేనెంత కంగారుపడ్డానో తెలుసా?"

చిన్నగా నవ్వి ఊరుకున్నాడు రాజు.

ఎందుకో అతడు ఉదాసీనంగా ఉన్నట్లనిపించి. "ఎందుకలా ఉన్నావు?" అంది.

"ఎలావున్నాను? నైట్ బస్‌లో ప్రయాణం చేసి వచ్చానుకదూ? కాస్త అలసటగా ఉంది"

"అంతేకదా!" తేలికగా అంది.

"ఇంకనే వెళ్తాను. కాస్సేపు రెస్టు తీసుకోవాలి."

పదిరోజుల తర్వాత కనిపిస్తున్నాడు. అయినా తనతో మాట్లాడాలనే ఉత్సాహమే ఉన్నట్లు లేదు మనిషిలో! నిరాశగా అనిపించింది కల్పనకి. అతను వెనుదిరగబోతుంటే —

"మన ప్రోగ్రామ్ పదిహేనవ తేదీన ... గుర్తుంది కదూ?" అంది చటుక్కున.

"మన ప్రోగ్రామా? ఆఁ... ఎందుకు గుర్తులేదు!" వెళ్ళబోతున్నవాడల్లా ఆగి కల్పన కళ్ళలోకి దీక్షగా చూశాడో క్షణం. ఆ అమ్మాయి కళ్ళలో కనిపించిన ఏవో భావాలకు చలించినట్లయి, "నీ కల తప్పకుండా నిజంచేస్తాను కల్పనా!" మృదువుగా అని వెళ్ళిపోయాడు.

అతని ధోరణి అర్థంకాని కల్పన అయోమయంగా చూస్తూ ఉండిపోయింది.

ఎదురు చూసిన రోజు రానేవచ్చింది. ఎన్నాళ్ళగానో పెట్లోనేఉన్న కొత్తచీర కట్టుకొని మురిసిపోయింది కల్పన. "స్నేహితురాలితో కలిసి సినిమాకి వెళ్తున్నాన"ని చిన్న అబద్ధంచెప్పి ఇల్లుదాటింది ఆ సాయంత్రం.

అంతా అనుకున్నట్లుగానే జరుగుతున్నది కల్పనకి ఎంతో ఉత్సాహంగా ఉంది.

ఎంతో ఆనందంగా ఉంది.

చక్కని దుస్తులపైన, సినిమాలపైనా షికార్లపైన సరదాలుకల మనస్సు,వయస్సు కల్పనది. ఆ సరదాలను తీర్చలేని పరిస్థితుల్లోనించి వెలికివచ్చి, ఒక్క సాయంత్రమైనా కలగా గడపగలగడంతో ఉరకలు వేస్తున్నది ఆ హృదయం.

అంతా బాగానే ఉంది కాని—

ఆ 'కాని'లోనే ఉన్నదంతా! ఏదో అసంతృప్తి. ఎక్కడో అసంపూర్తిగా ఉన్నట్లు భావన.

రాజు ధోరణి ఉదాసీనంగా ఉన్నదేమోననుకుంది మొదట. అతడి మాటలూ పొడిగానే ఉన్నట్లనిపించాయి.

రవీంద్రభారతిలో, మెత్తని సీట్లపైన చీకట్లో ప్రక్క ప్రక్కనే కూర్చునప్పుడు అతనివైపు వంగి, "ఒంట్లో బాగాలేదా?" అని అడిగింది తీయగా.

"బాగానే ఉన్నాను డియర్! డాన్స్ చూడు. ఉష్ మాట్లాడకు" ఆప్యాయంగా అతను పలకటంతో స్టేజీవైపు తిరిగి చూడసాగింది.

ఒక్కొక్కటే — టాక్సీ, రవీంద్రభారతి, హోటల్, టాంక్ బండ్‌పై నడక— అన్నీ కోరుకున్నట్లే జరుగుతున్నాయి.

చివరికి టాక్సీ కల్పన యింటి ముందు ఆగింది.

"వెళ్ళొస్తా రాజూ" అంటూ అతనివైపు చేయి జాపింది.

ఆ చేయి నందుకోలేదతను. "గుడ్‌బై" అన్నాడు పొడిగా.

ఇద్దరూ టాక్సీ దిగారు. రాజు ఫేర్

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

వి. వి. ధి — పాములపాడు

నా వయస్సు 19 సం. లు. నా రక్తములో ఇస్నోఫీలియా వున్నది. దీనివలన కొంచము ఆలసట ఎక్కువగా వుంటుంది. ఇది తగ్గుటకు ఏమి చెయ్యాలి.?

ఇదివరకెన్నో సార్లు వ్రాసినట్లుగానే మీకు కూడా ఈస్నోఫీలియా ఒక రోగం కాదనీ — అది అంతర్గతమైన ఉన్న ఒక రోగానికి [క్రిములకి] నాందిగా ఏర్పడే లక్షణమనీ తెలియజేస్తున్నాను.

మల పరీక్ష చేయించుకొని క్రిములు ఉన్నాయని తేలితే వాటికి తగిన మందులు వైద్య సలహా పై వాడండి.

లేక వేరే ఇతర కారణాల వల్ల, అయితే పరీక్షానంతరం వైద్య సలహా పొంది ఆ ప్రకారం చికిత్స పొందితే ఈ స్నోఫిల్స్ లెక్క తగ్గుతుంది. ఆయాసం, ఈ రోగ ప్రత్యేక లక్షణం కాదు. యునాని కార్బజాన్ పోర్ట్ మాత్రలు పూటకి ఒకటిగా రెండు పూట్లా వరుసగా 7 రోజులు వాడండి.

వి. జి. ఆర్ — ఖరగ్‌పూర్

నా స్నేహితుని కొడుకు పుట్టిన వారం దినముల వరకూ ఆరోగ్యముగానే వుండి ఎనిమిదవ దినమున శరీరం పచ్చగా మారి చనిపోయాడు. చివరి మూడు దినములూ విరోచనము కలేదు?. ఈ విధంగా జరుగుటకు కారణం ఏమిటి?

ఈ రోగం హిమొలిటిక్ జాండీస్ అని నా అంచనా. రక్తంలో ఎర్రకణాలు కొన్ని కారణాల వల్ల కరిగి పోయి వాటి ముఖ్య పని అయిన ప్రాణవాయువుని శరీర భాగాలకు అందజేసే క్రియను చేయలేక పోతాయి. ఒకే సారి ఎక్కువ ఎర్రకణాలు ఇలా నాశనమవటం వల్ల హిమోగ్లోబిన్ పిగ్మెంట్ శరీరంలో ఎక్కువగా చేరి కాలేయానికి శక్తికి మించిన పని అప్పచెప్పటం జరిగి, లివర్ ఫెయిల్యూర్ కామెర్లు తర్వాత ఏర్పడుతుంది.

ఒక్కోసారి కన్‌జెనిటల్ బిలియరీ సిర్రోసిస్ అంటే పుట్టుకతోనే కాలేయ నిర్మాణంలో ఏర్పడే లోపాల వల్ల కూడా ఇలా జరుగుతుంది. విరేచనం కాకపోవటానికి కాలేయంనుంచి ఉత్పత్తి అయ్యే పిత్తరసం లోపించటమే!

పి. హెచ్. ఆర్ — విశాఖపట్నం

మా పాప వయస్సు 5 సం. లు పాప ఆరోగ్యంగానే వుంటుంది. పొడవు మాత్రం వయస్సుకి మించి వున్నట్లు అనిపిస్తోంది. ఇప్పుడు పాప పొడవు 38'' పొడవు అదుపులో వుంచాలంటే ఏమి చెయ్యాలి ?

మీ పాప పొడవు వయస్సుకి మించి ఉన్నదని ఎలా నిర్ణయించుకొన్నారో అర్థం కావటం లేదు! 5 సం. ల వయస్సు అంటే 5 పూర్తయి 6 వ సం జరుగుతున్నదనా? లేక 5 వ సం జరుగుతున్నదనా?

ఒక వేళ 5 వ సం తీసుకున్నా, 42 అంగుళాలనుంచి 44 అంగుళాల పొడవు ఉండటం సక్రమ పెరుగుదలకి నిదర్శనం. మీ పాప 44 ఉండటం మామూలనే కదా అర్థం. పొడవును అదుపులో ఉంచే ప్రయత్నం గురించి మీరు ఆందోళన పడటంఅనవసరం.

పి. ఖర్. జమానగుంట

కొన్ని నెలలుగా మా అక్క 'కడుపులో నొప్పి' నీరసముతో బాధపడుచుండెను. డిసెంబర్‌లో హాస్పిటల్‌లో ఎక్స్‌రే తీసి గర్భసంచీలో గడ్డ వున్నదని ఆపరేషన్ చేశారు. మరల ఇప్పుడు కడుపునొప్పి అని వెడితే ఇప్పుడు కాన్సర్ హాస్పిటల్‌కి వెళ్లమన్నారు. దీనివలన ఏమైనా ప్రమాదమా ?

వైద్యుల సలహా ప్రకారం నడచుకోవటం—అన్ని విధాలా శ్రేయస్కరం కాబట్టి— ప్రమాదమోకాదో అనే దిగులు అనవసరం.

రోగాన్ననుసరించి చికిత్స, అదీ చేయతగినదైతేనే చేయటం జరుగుతుంది. నిరాశ, నిస్పృహలతో మధనపడేకన్నా దేవునిమీద భారంవేసి వైద్యుల సలహా ప్రకారం చికిత్స చేయించుకోవటం శ్రేయస్కరం.

ఎమ్. కె. ఎమ్. వెంకటాయపాలెం

మా బాబుకు 5 సం.లు రెండవ సంవత్సరములో జలుబు, దగ్గువచ్చి, మెడమీద గోళీలులాగ వుండి, రెండు చెంపలు క్రింద వాచినది. డాక్టరును సంప్రదించగా ట్యూబర్ క్లోసెస్ అని మందులు వాడమన్నారు. మందులు వాడిన తర్వాతగూడా అవిపూర్తిగా తగ్గలేదు. యిప్పటికీ బాగాదగ్గుతాడు అప్పుడప్పుడు జ్వరము వస్తోంది.

వైద్యులు చెప్పినది, సరిఅయినదే! మందులు క్రమంగా, వైద్యుల సలహాను తూచా తప్పకుండా పాటిస్తే ఒకసంవత్సరంలో పూర్తిగా తగ్గిపోతాయి మీరు అశ్రద్ధచేసి వుంటే అవి తగ్గక పోవటంలో ఆశ్చర్యంలేదు.

ఇప్పటికైనా — వారానికి రెండు స్ట్రెప్టోమైసిన్ ఇంజెక్షన్లు, ప్రతిరోజూ 30 మిల్లీగ్రాముల ఐసోనెక్స్ మాత్రలు — ఒక సం. పాటు వాడితే తప్పక ఫలితం కనబడుతుంది. ఈ మందుల వాడకం మానకూడదు.

చెల్లించగానే వెళ్ళిపోయింది టాక్సీ.

అతను ఏమైనా చెప్తాడేమోనని ఎదురు చూసింది కల్పన కొన్ని క్షణాలు.

''రేపు మామయ్యతో మాట్లాడ్తావుగా?'' అంది అతన్నే చూస్తూ.

అమాయకంగా రెపరెప లాడుతున్న ఆ కను ఆ ముగ్ధబాలను చూస్తుంటే, గొంతు నిండు కొచ్చినట్లయింది రాజుకి. ఏదో చెప్పాలని రెండుసార్లు ప్రయత్నించి చెప్పలేక ఊరుకున్నాడు.

''ఏమిటి రాజూ, అలా చూస్తున్నావు?'' విస్మయంతో కన్నులు విప్పారంగా అడిగింది.

''కల్పనా, నీ దగ్గర ఇంక నేను దాచలేను! మొన్న ఊరు వెళ్లినపుడు, బామ్మ చావుబ్రతుకుల్లో ఉన్నదంటూ, నా పెళ్లి చూడాలని ఆవిడ కలవరిస్తున్నదంటూ, నా

కల్పన

యిష్టాయిష్టాల ప్రసక్తి లేకుండా నా పెళ్లి ఏర్పాటు చేశారు. ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. చావుబ్రతుకుల్లో ఉన్న ఆ వృద్ధురాలి కోసం నేనూ తలొగ్గాను చివరికి. అంతా హడావిడిగా నిమిషాల మీద జరిగిపోయింది. ఊరినించి వస్తూనే నీకు చెప్పేయాలనుకున్నాను. కాని నీ కల నిజం చేయాలనీ, ఒక్కపూటయినా నిన్ను సంతోష పెట్టాలనీ, ఈ విషయం నాలోనే దాచుకున్నాను. నిన్ను మోసంచేసే ఉద్దేశంతో మాత్రం కాదు.'' అతని ప్రయత్నం లేకుండానే మాటలు దొర్లి వస్తున్నాయి.

దిమ్మెరపోయి చూస్తున్నది కల్పన.

'కల్పనా ... అలా చూడకు ... ప్లీజ్, నన్ను క్షమించు.'' మెల్లిగా వెనక్కి తిరిగి వెళ్లిపోయాడు.

కల్పనకి చటుక్కున కళ్లలో నీళ్లు తిరిగాయి. కోపం, బాధ పెనవేసుకురాగా అంతకు మించిన జాలితో—తనపైన తనకే జాలి—మది నిండి పోయింది.

దూరంగా చీకట్లో కలిసిపోయాడు రాజు.

ముఖం కప్పుకొని రోదిస్తూ ఇంట్లోకి వెళ్లిపోయింది కల్పన. ఎదురయిన అమ్మకి అస్తవ్యస్తంగా ఏదో సమాధానం చెప్పి, మలినమైన ముఖాన్నీ చీరతో తుడుచుకుంటూ ప్రక్కమీద వాలింది. అది ఏంచీరో మరిచిపోయింది ఆ సమయంలో.

కల్పన కల కరిగిపోయింది.

మళ్లీ ఎన్నడూ కలలు కన లేదు కల్పన.

(గత సంచిక తరువాయి)

సీరియల్

శాంతి తీరం



చక్కిలం.విజయలక్ష్మి

సాయంకాలం దాదాపు ఐదు గంటలయింది వసంత, మాధవి చీని తోటలో పచ్చికమీద కూర్చున్నారు నీరెండపడి తోటంతా బంగారు నీటిలో తడిసినట్లు మెరిసిపోతోంది అప్పుడే మాలి నీళ్ళు కట్టాడేమో తడిసిన మట్టివాసన కమ్మగా గాలిలో తేలివస్తోంది. బాబు తప్పటడుగులు వేస్తూ ఆడుకుంటున్నాడు.

వసంత మాధవివైపు చూసింది. అంతవరకూ వుత్సాహంగా నవ్వుతూన్న మాధవి ముఖం చిన్నబోయి వుంది. ఏవో జ్ఞాపకాలతో కాబోలు ఆమె కళ్ళు శూన్యంలోకి చూస్తున్నాయి. అంతలో చప్పున కళ్ళు వాల్చుకుంది. మాధవి జాగ్రత్తపడినా ఆమె కళ్ళలోని పల్చని నీటిపొరలు సూర్యుని లేత కిరణాలుపడి తళుక్కుమననే అన్నాయి! వసంత మనసు చివుక్కుమంది. మాధవి ఎన్నడూలేనంత వుత్సాహంగా వుంది ఈ రోజు. ఎంతో ముచ్చటగా తనను అలంకరించి మురిసిపోయింది. ఆమె ఆనందాన్ని తను కావాలనే భగ్నం చేస్తోంది. అయినా తప్పదు. మాధవి గతం తెలుసుకునేందుకు ఇంతకంటే మంచి అవకాశం రాదు. దానికోసం ఈ ఒక్క రోజూ మాధవి నెంతైనా కష్టపెట్టగలదు తను.

"మధూ..."

కళ్ళెత్తి వసంతకేసి చూసింది మాధవి. కన్నీరు గుడ్లలోనే కుక్కుకోవటంవల్ల కన్నీళ్ళు బుగ్గలమీదకు జారలేదుగానీ కనురెప్పలు కొద్దిగా తడిసివున్నాయి. కళ్ళు బాగా ఎర్రబడి మంకెన పూవులను గుర్తు చేస్తున్నాయి. వణికే పెదిమల్ను పై పంటితో నొక్కిపట్టి బలవంతంగా, చిన్నగా నవ్వింది. చెలియలి కట్ట వేసినా పొంగి వచ్చిన నదిలా ఆ నవ్వులోంచి విషాదం పొంగుకొచ్చింది.

వసంత హృదయం ద్రవించి పోయింది. 'ఒద్దు...ఒద్దుమధూ, అంతబాధపడుతూ ఏమీ చెప్పకులే. నేను చూడలేను'అనబోయి అతికష్టం మీద నిగ్రహించుకుంది. మాధవి నుండి చూపు మార్చి దూరంగాతోటమాలి చేతుల్లో కిలకిల నవ్వుతూన్న బాబు వంక చూస్తూ,

"మధూ, ఇన్ని రోజులుగా నిన్నేమీ అడగలేదు. ఈరోజు నాపుట్టిన రోజు.నేనేం అడిగినా ఇస్తానన్నావు .అందుకే అడిగాను. చెప్పు· ఇప్పుడైనా నిన్ను బాధపెట్టడం నావుద్దేశంకాదు.నీబాధలో నీకష్టంలో పాలు పంచు కుందామని మాత్రమే. వీలైతే నీబాధను..."

"నాబాధ ఒకరు తీసివేయ గలిగేది కాదు వసూ" నిర్లిప్తంగా అంది మాధవి,

"ఆ విషయం నీ వెలా చెప్పగలవ్? దేవుడు ప్రతిసమస్యకూ ఒక పరిష్కారం..."

వసంత మాటలను త్రుంచివేస్తూ అంది మాధవి "వసూ, నా మాట మీద నమ్మకం లేకపోతే ... విను...బాబు మీద ఒట్టువేసి చెబుతున్నాను. నా సమస్యకు పరిష్కారం లేదు పరిష్కార మంటూ ఏదైనా వుంటే అది మీ దగ్గరకు వచ్చినప్పుడే జరిగిపోయింది నా జీవితానికి ఇంతకంటే అనుకూలమైన, శాంతియుతమైన పరిష్కారం మరొకటి లేదు."

వసంత చేతిని తన చేతిలోకి తీసుకుని ఆప్యాయంగా నొక్కుతూ తిరిగి అంది. "మీ దంపతుల సాన్నిహిత్యంలో, ఆత్మీయతలో నా కెంతో తృప్తిగా, ప్రశాంతంగా గడిచిపోతోంది. 'జీవితాంతం ఈ మాత్రంగా జరిగిపోతే ఇక నేను కోరేదేమీ లేదు. నా బ్రతుకనే నావకి కల్లోలిత సముద్రంలో మీ సాన్నిధ్యం ఒక శాంతి తీరం" తృప్తిగా కళ్ళు మూసుకుంది మాధవి.

తన చేతిని పట్టుకున్న మాధవి చేతిమీద తన రెండో చేతి నుంచి, తెరచిన మాధవి కళ్ళలోకి చూస్తూ "అదే నిజమైతే నేను ధన్యురాలిని. కానీ నీ బ్రతుకును అంత కల్లోలం చేసిన ఆ కష్టమేమిటో కనీసం తెలుసుకునేందుకైనా నాకు అర్హత లేదంటావా ?" బాధగా అంది వసంత.

"ఇందులో అర్హతానర్హతల ప్రసక్తి ఎక్కడుంది వసూ ?"

తన చేతులు చటుక్కున లాక్కుని నిష్ఠుర స్వరంతో గట్టిగా అంది వసంత. "ఎందుకు లేదు? మన కాలికి చిన్న ముల్లు విరిగినా ఆత్మీయులన్న వారికి వెంటనే చెప్పుకుని, ఆ చెప్పుకోవటంలోనే సగం బాధ దింపుకుంటాము. నీకు సరిచేసుకోలేని కష్టం కలిగినా, వచ్చి దాదాపు ఒకటిన్నర సంవత్సరం కావస్తున్నా నేనంటూ ఒకదాన్ని వున్నానని నీకు గుర్తయినా రాలేదు. నీ కోసం నే నెంత బాధ పడుతున్నా నన్నదైనా గ్రహించ లేనంతటి అమాయకురాలివంటే నేన్నమ్మను."

విషాదంగా నవ్వుతూ "నీ అభిప్రాయం, నీ కోపం సమంజసమే అయినా నా జీవితంలో జరిగిపోయిన ఆ దురన్యాయం చాలా అసహజమైంది. నీకు చెప్పి నేను వుపశమనం పొందినా, దాని ప్రభావం నిన్ను క్రుంగదీస్తుంది. నీవు తట్టుకోలేవు. నీ స్వభావం అంత క్రౌర్యాన్ని భరించలేదు"

"అనుభవించిన నీ కంటే..."

జరిగినకథ 2: గమ్యం తెలియకుండా ప్రయాణిస్తూ రైల్లో తారసిల్లిన మాధవిని తనతోపాటు తీసుకొస్తాడు శ్రీనాధ్. మాధవి, శ్రీనాధ్ భార్య వసంత స్నేహితులు. పెళ్లి కాకుండానే గర్భవతయిన మాధవి వసంత ఇంట్లోనే వుండిపోతుంది. బిడ్డనుకన్న మాధవి కాలక్షేపంకోసం అంటూ పట్టుపట్టి వుద్యోగంలో చేరుతుంది. వేరే ఇల్లు తీసుకుని వెళ్లిపోతుంది మాధవి.

శూన్యంలోకి చూస్తూ "అది నా పోతాయి. ప్రారబ్ధం" అంది మాధవి.

నిశ్శబ్దంలో ఐదు నిముషాలు గడిపి వసంత.

"సరే... వెళదాం" లేవబోయింది మాధవి.

"ఆగు" వసంత, చేయి పట్టుకుంది మాధవి.

"ఇంతదూరం వచ్చాక దాచుకోవడంలో అర్థంలేదు. నీకు తెలియడమే మంచిది. ఇన్నాళ్లూ హృదయపు అట్టడుగున బలవంతంగా నొక్కి వుంచాను. ఈరోజు ఆ జ్ఞాపకాల సుడిగుండాలు హృదయంలోకి తన్నుకు వచ్చేలా చేశావు. ఈ ఒత్తిడిని నేను భరించలేను. కూర్చో...కూర్చోవసూ. చెబుతాను"

"వద్దు. బలవంతంగానైనా నీ జీవితంలోకి చేయిపట్టి లాక్కుతెచ్చుకున్న శాంతికి అంతరాయంవేసే కాఠిన్యం నాకు లేదు. రా, వెడదాం" మాధవి చేయి లాగింది వసంత.

"హుఁ! శాంతి! పూలతీగను చుట్టిన మిన్నాగులా నా జీవితాన్నే ఆవరించింది అశాంతి. ఈ తాత్కాలికమైన శాంతిని తెచ్చుకోవడంగానీ, తెంచుకోవడంగానీ పెద్ద శ్రమేమీ కాదులే."


"మధూ!" భయంగా చూసింది వసంత.

నవ్వింది మాధవి.

"కూర్చో"

అమాయకంగా చూస్తూ కూర్చుంది వసంత.

"మధూ, నీ వింతగా కదిలిపోతావనుకోలేదు. అనుకునివుంటే అసలడిగి వుండేదాన్నే కాదు. నన్ను క్షమించు" పశ్చాత్తాప స్వరంతో అంది వసంత.




విజయ్
పిల్లలాగానే పైర్లు కూడా ఏపుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. అందుకై నత్రజని, భాస్వరం, పోటాష్‌లను అవసరమైనంతగా పైరకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వున్నాయి.
మీ భూముల, పంటల అవసరాన్ని గుర్తించి తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17-17-17, విజయ్ 14-28-14, విజయ్ 24-24-0.
ఆసియాలో పెద్దది, అధునాతనమైనది అయిన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో విజయ్ ఎరువులు మీకై తయారుచేయ బడుతున్నాయి.
విజయ్ ఎరువులనుగురించి ఇంకా వివరాలకు
ఈ క్రింది వారిని సంప్రదించండి.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028
VIJAY
MADRAS FERTILIZERS
VIJAY
COMPLEX 24-24-0
VIJAY
COMPLEX 17-17-17
VIJAY
COMPLEX 14-28-14
VIJAY
UREA-N46
MFL 1512

"ఫరవాలేదు. అలల తాకిడికి రాళ్ళు కదులుతాయా? కరుగుతాయా? నా గుండె బండలా కఠినంగా మారిపోయింది. కొత్తగా కదిలేదేమీ లేదు'' మామూలుగా నవ్వుతూ అంది మాధవి.

మాలి బాబు నెత్తుకుని వచ్చాడు. వసంత అందుకుని, ముద్దు పెట్టుకుని తిరిగి ఇస్తూ, "తాతా, బాబును ఇంటికి తీసికెళ్ళి లక్ష్మికివ్వు. పాలు పడ్తుంది'' అని చెప్పింది.

మాలి బాబును తీసుకుని వెళ్ళిపోయాడు.

కొంతసేపు ఇరువురి నడుమా మాటలు లేకుండా గంభీరంగా గడిచిపోయింది.

చెట్లు మాటున అస్తమిస్తున్న సూర్యుని చూస్తూ "చీకటి తర్వాత వెలుగు వస్తుంది. ఇప్పుడు అస్తమించిన సూర్యుడు రేపు వుదయిస్తాడు. జీవితం కూడా చీకటి వెలుగుల కలయిక అంటారు. నిజమే, చాలామంది జీవితాలలో కష్ట సుఖాలు చీకటి తర్వాత వెలుగులా వస్తూ పోతూ వుంటాయి. కానీ నా జీవితాన్ని మాత్రం గాఢాంధకారం శాశ్వతంగా ఆవరించింది'' అంది మాధవి.

"ప్రపంచంలో అంధకార మెప్పుడూ శాశ్వతంకాదు మధూ.''

"ప్రపంచానికి కాకపోవచ్చు. దురదృష్టవశాత్తూ అంధులైనవారికి ప్రపంచంలో వెలుగున్నా తమపరంగా మిగిలేది శాశ్వతమైన అంధకారమే కదా? నాకు, అంధు

శాంతి తీరం

లకూ పెద్ద తేడా లేదు వసూ.''

ఏమీ అనలేక నిట్టూర్చింది వసంత.

"కాలేజీలో జయశ్రీ నాకు బాగా దగ్గరగా వచ్చిన స్నేహితురాలు. వాళ్ళది ఏదో పల్లెటూరు. తను హాస్టల్‌లో వుండి చదువుకునేది. వాళ్ళన్నయ్య ఆనంద్ అగ్రికల్చరల్ ఆఫీస్‌లో డెమాన్స్ట్రేటర్. బయట గది తీసుకుని వుండేవాడు. వాళ్ళమ్మగారి ఆరోగ్యం అంత మంచిది కానందువల్ల వీళ్ళకోసం ఆమె రాలేక పోయింది. ఆనంద్‌కు త్వరలో పెళ్ళయితే యిల్లు తీసుకుని ముగ్గురూ వుండాలని అనుకునేవాళ్ళు.

జయతోపాటు అప్పుడప్పుడూ నేనూ వాళ్ళన్నయ్య గదికి వెళ్ళేదాన్ని. ఆనంద్ చాలా కలుపుగోరు మనిషి. నన్నూ జయలాగే చూసుకునేవాడు. అతని దగ్గర బాగా చనువు నాకు.

ప్రతి ఆదివారం వుదయం ఆనంద్ హాస్టల్‌కువచ్చి, చెల్లెళ్ళి చూసేవాడు. ఉదయం అతను రాకపోతే తప్పనిసరిగా ఆ సాయంకాలం జయ అతని గదికి వెళ్ళి చూడాలి. అదీ నియమం. అలా అన్నగారి దగ్గరకు వెళ్ళే సమయాల్లో ఎప్పుడైనా నన్నూ లాక్కువెళ్ళేది.

ఒక ఆదివారం సాయంకాలం మేము వెళ్ళేసరికి ఆనంద్ నీళ్ళగదిలో వున్నాడు.

జయ తారస్థాయిలో అన్నగారిని తిట్టడం ప్రారంభించింది.

"ఇప్పుడే ఇంత తీరిక లేకుండాపోయావ్ ఇక అవిడగారొస్తే మా వూసే గిట్టదనుకుంటాను. ముగ్గురం ఒక్కచోట వుంటామనుకుంటున్నావేమో అదేం కుదరదు. నీ సోదరప్రేమ పరీక్షకు పెట్టాలి. నేను హాస్టల్‌లోనే వుంటాను. అప్పుడు ఎంత వరకు వచ్చి చూస్తావో చూస్తాను.

"అమ్మ! అమ్మ! వరుసగా మూడు వారాలైంది! నేనే రావాలా! ఉండు. నాన్నగారికి లెటర్ వ్రాసి పడేస్తాను. ప్రతి సాయంకాలం హాస్టల్‌లో అటెండెన్స్ ఇచ్చేలా చేస్తేగానీ బుద్ధిరాదు.''

"కావాలంటే అదనపు పోస్టేజి నేనిచ్చుకుంటానుగానీ ఎక్స్‌ప్రెస్ లెటర్ వ్రాయి. ప్రతివారం ఈ బేకార్ కొలువు నాకూ బేజారుగా వుంది'' నేనూ కొంత వంత పాడాను.

"కాకుల్లా ఇంత గొంతు చించుకుంటున్నామా? పలుకుతాడేమో చూడు! గంట నుంచి ఒళ్ళేనా తోమేది? హూఁష్, ఆ వచ్చే దేవత్తోగానీ ఈయనగారు స్నానానికి వెళ్ళి వచ్చేలోగా ముసలిదై కూర్చుంటుంది.''

"అందుకని ముసలిదాన్నే కడ్తే పోలా?' నవ్వాపుకుంటూ అన్నాను.

"అప్పుడు వీడు బయట పడేలోగా దాని మరో జన్మ ఎత్తి వుంటుంది'' కసి? అంది జయ.


లోపల తాపీగా నీళ్ల శబ్దం!

"ఓయ్ సోదరాధమా! తలుపు తీస్తావా కన్ని విరగ్గొట్టమన్నావా.'' తలుపు మీద పిడికళ్లతో ధపధపమని బాదసాగింది జయ

జయ అలసిపోయి బాదడంమానేసి కొన్ని యుగాల తర్వాత తలుపు తీసుకుని శాస్త్రి బయటకు వచ్చింది. ఇద్దరంబిక్కచ పోయాం; సిగ్గుతో చచ్చిపోయాం.

జయ ముఖం దాచుకునేందుకు "ఒక నిముషం. ముఖం కడుక్కుని వచ్చేస్తాను అంటూ బాత్ రూంలోకి దూరి తలుపేసుకుంది.

ఆ వచ్చినతను మరోమాట లేకుండా ఆ తలకు తిరిగితాపీగా టవల్‌తో ముఖం తుడుచుకోసాగేడు! బిక్కచచ్చిన నేను అతను వైపు తిరగడంతో ధైర్యంగా అతని చూశాను.



గళ్లలుంగీ కట్టుకున్నాడు. ఒంటిమీద బనీను కూడా లేదు. విశాలమైన భుజాలతో వీపు పచ్చగా మెరుస్తోంది. జుట్టు నల్లగా, ఒత్తుగా ఇంతెత్తున వుంది. భుజం మీది టవల్‌తో ముఖం తుడుచుకుంటున్నాడు.

అలా చూస్తూన్న నేను వులికిపడ్డాను. అతని ముందు డ్రెసింగ్ టేబుల్ వుంది. అద్దంలోంచి రెండు చిన్నకళ్ళు మెరుస్తూ చురుగ్గా నన్నే చూస్తున్నాయి! కోపం బుస్సున పొంగింది. కానీ అంతలోనే చల్లారిపోయింది. అతను ఆ వైపు తిరిగాడనే ధైర్యంతో నేను మాత్రం అతన్ని చూడటం లేదూ? అతను – పాపం – అద్దంలో చూసుకుంటూ, అలాగే కనిపించిన నన్ను చూస్తున్నాడు. చటుక్కున పక్కకు జరిగాను.

ఈ పరిస్థితి నాకు చాలా ఇబ్బందిగా వుంది. జయ బాత్‌రూంలో కెళ్ళి ఇంకా రాలేదు. ఈ మహానుభావు డెవరోగానీ కనీసం మరో మనిషి వున్నట్లు కూడా ప్రవర్తించటంలేదు. ఒక్కమాట మాట్లాడి "కూర్చోండి" అంటే ఈ బెరుకంతా పోతుంది కదా? అయినా ఈ ఆనంద్ ఏమైనట్లు? కొంపదీసి గది వెకేట్ చేయలేదు కదా!" ఓరగా గదంతా పరిశీలించాను. థేంక్‌గాడ్. ఆనంద్ వస్తువులన్నీ

శాంతి తీరం

చెక్కు చెదరకుండా వున్నాయి. ఎటు చెక్కేశాడో స్వామి! ఇంతకూ ఇది బాత్‌రూంలోంచి వూడిపడడేం? నీళ్ల శబ్దం కూడా రావటం లేదేం మైగాడ్! ఇది సిగ్గుతో చచ్చిపోయి ఆత్మహత్య చేసుకోలేదు గదా!?

నేను ఒక్క వుదుటున లేవబోయాను. అదే క్షణంలో "నరేన్, మా శూర్పణఖ గాని రాలేదు గదా?" అంటూ లోపలకు వచ్చాడు ఆనంద్.

నేనూ బాగా వేడిలోనే వున్నాను. ఏదో అనబోతూండగా దభాలున తలుపు తీసుకుని వచ్చి "ఏం రావణాసురా, ఇప్పుడు తెల్లవారిందా?" అని అరిచింది జయ.

బెదురు నటిస్తూ "అబ్బ తిట్టకే హడలి ఛస్తాను" అన్నాడు ఆనంద్.

"ఇంకేం లిడ్డారులే పాపం. తిట్టవలసినవన్నీ నన్ను తిట్టేసి బాగా అలసి వున్నారు" చాలా మామూలుగా నవ్వకుండా అన్నాడా నూతన వ్యక్తి ఇటు తిరిగి.

"తిట్టావా?! బాగా తిట్టావా!? అర్భకుడు కదే పాపం!" సానుభూతిగా అన్నాడు ఆనంద్.

నాకు నవ్వాగింది కాదు అతణ్ణి అర్భకుడంటూవుంటే. అతనా అర్భకుడు! బనీను కూడా లేని ఆ వక్షస్థలం మీదా, జబ్బల మీదా కండలు మెలితిరిగి కనిపిస్తున్నాయి.

జయకూడా కోపంపోయి నవ్వేసింది.

"ఆఁ ఇంతకూ ఇతణ్ణి పరిచయం చేయలేదుకదూ? పేరు నరేంద్ర. బి. ఇ. ఫైనల్‌లోకి వచ్చాడు. నా ఫ్రెండ్ ప్రకాష్‌కు దగ్గరి బంధువు. ఇంతకాలం వాళ్ళింట్లో వుండేవాడు. వాళ్ళు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోవడంతో నా దగ్గరుండమన్నాను. హాస్టల్‌లో వుండడం అంతగా ఇష్టంలేదు. అందుకని.

నరేన్, ఈమెగారు మా శూర్పణఖ — సారీ — మా చెల్లెలు జయశ్రీ. ఈ అమ్మాయి మాధవి. జయ ఫ్రెండ్. ఇద్దరూ బి. ఏ. ఫైనల్" పరిచయాలు ముగించాడు ఆనంద్.

అతను చిరునవ్వుతో "నమస్తే" అన్నాడు.

నాలో అప్పటి సిగ్గు ఇంకా పోవక ప్రతి నమస్కారం కూడా చేయలేకపోయాను. పైగా తలకూడా వంచుకున్నాను. చిత్రం! జయనుండికూడా రెస్పాన్స్ లేదు! ఓరగా చూశాను. అది కిటికీలోంచి చూస్తోంది. ఆనంద్ బిక్కపడి చూస్తున్నాడు మా ముగ్గుర్నీ.

"ఏంలేదు ఆనంద్. ఇందాక నేను బాత్‌రూంలో వుండగా నీవే అనుకుని..." మధ్యలోనే ఆపేసి వచ్చేనవ్వు నాపుకున్నాడు నరేంద్ర.

పక్కున నవ్వి "అదా సంగతి? అందుకనేమో పాపం, అమ్మాయిలిద్దరూ సిగ్గుపడుతున్నారు" అన్నాడు ఎగతాళిగా ఆనంద్.

జయ ఆనంద్‌కేసి గుర్రుగా చూసి, నరేంద్ర నుద్దేశించి "క్షమించండి" అంది.

"నెవర్ మైండ్" అంటూ అతడు నాకేసి చూశాడు.

'నీ పంతు' అన్నట్లా!? ఎంత ధైర్యం! అయితే నేనేమీ అనలేదు. సిగ్గుచేతో లేక 'నీ పొగరు నా దగ్గరా' అన్నట్లో మరి!

కాసేపట్లోనే జయ బిడియం వదలి అతనితో కలిసిపోయింది. సహజంగా నేనూ కలుపుగోరు మనిషిని, అల్లరిదాన్నే అయినా ఎందుకో అతని ముందు అందరితోలా మాట్లాడలేకపోయాను. అప్పుడప్పుడూ మాట కలుపుతూ ఎవర్నూ నన్ను గమనించ

(36వ పేజీ చూడండి)



సీరియల్

(గత సంచిక తరువాయి)

ఆఖరి కెలాగయితేనేం నిర్మల తాతగారి అడ్రస్ సంపాదించగలిగేడు రామకృష్ణ. ఆ ఇంటికి వెళ్లి ఫలానా ఊళ్లో, ఫలానా ఆయన మీ అల్లుడేనా అంటే ముసలాయన ఔనన్నాడు ఆ ముసలాడికి అనుమానం రాకండా, నిర్మల అక్కడ వున్నదీ లేనిదీ సమాచారం అడగ్గా, నిర్మల అక్కడ లేదని తేలింది. ఎక్కడుంది అని అడుగుతే, ''ఏమోనండి, మాకేం తెలుసు ? ఆ అమ్మాయి తల్లిదండ్రులనే అడగండి ? ఇంతకీ ఆ అమ్మాయి గురించి మీకెందుకండీ బోగట్టా'' అని ముసలాడు అడిగేడుట. ''నా చెల్లెలు నిర్మల ఫ్రెండండి ఆ ఊళ్లో వున్నప్పుడు — నేనిక్కడకి దగ్గర ఊర్లో పని చేస్తున్నాను — యిక్కడామె వుందని ఎవరో అంటే కనుక్కుందామని వచ్చేను.'' ఏ ఏ బంధువులు ఎక్కడెక్కడున్నారో అని ప్రయత్నించగా ఆ ప్రయత్నం ఫలించలేదు. నిర్మల ఆ యింట్లోనే వుందని రామకృష్ణ అనుమానం. కాని లోనికి తోసుకొని ఎలా వెళ్లగలడు? రామకృష్ణ తిరిగివచ్చేడు —

ఇప్పుడా మనిషిలో పూర్వమున్న ఆత్మవిశ్వాసమూ, ఉత్సాహమూ లేవు. ఊళ్లో వున్న కొందరు పెద్దలతో అతను మాట్లాడేడు. నిర్మల కేదో ఆపద కలిగివుంటుందన్న తన భయం వారికి చెప్పేడు. వారుమాత్రం ఏం చెయ్యగలరు? ఒక అమ్మాయిని బలవంతంగా తెచ్చి నీకు కట్టబెడితే మేం అంతా జైలుకి వెళ్లవలసి వుంటుంది. ఆ ప్రయత్నం మానుకొని హాయిగా నిక్షేపంలాటి పిల్లనెవర్నన్నా చేసుకో అని సలహా యిచ్చేరు. పోలీసు రిపోర్టిద్దామా అనుకున్నాడు తనకి తెలిసిన పోలీస్ ఇన్స్పెక్టర్‌తో ఆ సంగతి కదుపుతే దానివల్ల ఏమీ లాభంలేదన్నాడు. ఆ పిల్ల కప్లెంటివ్వందీ ఎవ్వరూ ఏమీ చెయ్యలేరని చెప్పేడు నిర్మల కనిపిస్తేకద కంప్లెంటివ్వడానికి ? కనిపించినా తల్లిదండ్రులమీద కంప్లెంటిస్తుందా?

కొందరు తెలిసినవాళ్లచేత నిర్మల తండ్రితో మాట్లాడించేడు. అతనొకటే మాటన్నాడు — ''చూడండి బాబూ ! నేను ఇంకా మహాబతుకుతే మరో పదేళ్లు. నేను పోయేక ఏం జరిగినా నాకు సమ్మతమే నేను బతికుండగా ఈ పని చెయ్యలేను. ఒకసారి దానంచేసిన కన్యని మరోసారి దానంచేసే అర్హత నాకు లేదు. దానికి మరో పెళ్లి చేసుకోవాలన్న ఉద్దేశమూ లేదు 'నాన్నా! నాకిక్కడ బాగులేదు !' అంటే మా బంధువుల యింటికి పంపేను. దాని జీవికకి లోటులేకుండా ఏదో ఏర్పాటుచేసే పోతాంలెండి.'' అంటూ ఉపన్యసించేడు.

''ఈ యిరవైయ్యో శతాబ్దంలో కూడా యిటువంటి మనుష్యులుంటారా ?'' అని అడిగేను దుర్గపిన్నిని. ''చూస్తున్నావుగా ? అడగడం దేనికి ?'' అని జవాబిచ్చింది

వాణీ రాణుల హత్య తరవాత, అలివేణి సంఘటన తరవాత, నా రాకపోకలమీదకూడా కొన్ని ఆంక్షలు వేసారు అన్నా, నాన్నా — ''చూడమ్మా ! నీ మ్కూలు మాట దేవుడెరుగును కాని — అలా పెళ్లిన్నీ వెంటవేసుకొని, రోడ్లంట తిరగబోకు. రోజులు బాగాలేవు. ఎర్రగా బుర్రగా ఆడది కనిపిస్తే అల్లరిపెట్టే వెధవలు లక్షమందున్నారు —'' అందువల్ల పిల్లలతోవెళ్లే నా అబ్జర్వేషన్ విజిట్లు ఆగిపోయేయి. కనకదుర్గ నొచ్చుకుంది కాని ఏం అనగలదు ? దేనికేదయినా తప్ప ఆమెమీదకి వస్తుంది. నా బుద్ధి మంచిదవవచ్చు. కాని నన్ను రోడ్డుమీద చూసే మగాళ్లందరిబుద్ధీ మంచిదని ఎలా అనుకోగలం ? ఎవరికే క్షణం ఏ బుద్ధి పుడుతుందో ? అన్నయ్య వాదనముందు ఏమీ అనలేకపోయింది.

ఇంట్లోకూడా నామీద ఒక కన్ను వేసే వుంచేరు అన్నా, నాన్నా — వదినని కూడా కనిపెట్టి వుండమన్నారు — రామకృష్ణ రాకపోకలు వాళ్లకి నచ్చలేదంతగా — అతనితో నేను మాట్లాట్టమూ వాళ్ల కంతగా నచ్చలేదు. అన్నకి కొంత ఆశ వుండేను మొదట, నన్ను చేసుకుంటాడేమోనని. ఆ సంగతి అన్న వదినతో అంటే వదిన అసలు సంగతి చెప్పిందిట — అతను ఎందుకు వస్తున్నాడో కూడా చెప్పింది —

''అయితే మీ మహిళామండలివారు ఒక వితంతు వివాహం జరిపించే ఉద్యమంలో పడ్డారన్న మాట — బాగుంది బాగుంది — యింత మంచి సంబంధం ఒస్తావుంటే కాల తన్నడానికి వాళ్ల కెలా మనసొప్పిందే ?'' అని అనకుండా వుండలేక పోయేడన్న.

అన్నయ్య నాకు మాత్రం ఒక వార్నింగిచ్చేడు. ''చూడమ్మా — అనసూయా — నీ నడవడిమీద మా అందరికీ మంచి నమ్మకం వుంది. మా నమ్మకాన్ని నిలబెడతావనే ఆశ. రోజులు ఏమీ బాగోలేవు. అందరూ పెద్దమనుషుల్లానే కబుర్లు చెప్తారు — కాని ఆడది అగపడేసరికి ఏ తెగులు పుడుతుందో చెప్పలేం — నీతో మంచిగా మాటాడుతూనే మనసులో దురాలోచనలు చేస్తూవుంటారు. కనక, ఎంత మంచివాడుకానీ పరాయి మగాడితో జాగర్తగా మసలుకోవాలి — బ్రహ్మదేవుడూ, బెల్లంముక్కా కధ నీకు తెలిసిందే.'' అని నాకో ఉపన్యాసం యిచ్చేడు అన్నయ్య. ఇంత కరాఖండిగా ఎప్పుడూ మాట్లాడలేదు అన్న. తన బాధ్యత తను నిర్వర్తించేడు.

అందువల్ల ఇల్లు వదిలి బైటకి వెళ్లడం తగ్గించేను — రామకృష్ణతో కూడా మాటలు తగ్గించేను — అతడు వచ్చి కనకదుర్గ యింట్లో కూర్చొని నిర్మల గురించి మాట్లాడి వెళ్లిపోతూ వుంటాడు — ''అనసూయాదేవి, ఎక్కడ దాగుంది ?'' అంటూ పిలుస్తాడు.

నేను వెళ్తాను — నే వెళ్లేక అతడికి ఉత్సాహం వచ్చేది— ''నిమ్మ చూస్తే నాకు నిర్మలని చూసినట్టే వుంటుంది అనసూయా — నీకన్న ఆప్తులు దానికి లేరని అది నాకు చెప్పింది — నన్ను మరోలా తప్ప అర్థం చేసుకోకు...'' అంటాడు —

ఒకొక్కప్పుడు నా చదువు ప్రసక్తి వస్తుంది — అప్పుడంటాడు — ''నీ చదువు ఆపి పొరపాటు చేసేరు మీవాళ్లు — వచ్చే ఏడు తప్పకుండా కాలేజీలో చేరు — చదువుకి కావలిస్తే నేను ఋణం సేంక్షన్ చేయిస్తాను..'' అనేవాడు

శివరావుకి, యింటిమీద పదిహేను వేలు అప్పు యిప్పించేడు రామకృష్ణ — ముగ్గురు అన్నదమ్ములూ, తలో ఐదు వేలూ తీసుకున్నారు ''ఇంటికి వెల్ల వేయించడం, పెంకులు తిరగేయించడం వుందా లేదా ?'' అని అడిగేసు అన్న ''ఒరే జగ్గూ — అదంతా చెయ్యాలంటే మరో ఐదు వేలు కావాలిరా నాయనా. . నీ పోర్షన్‌కి పెంకులుతిరగేయిస్తాసుకావలిస్తే''అన్నాడుశివరావు

బంగారయ్య భార్యకి పురుడు వచ్చి కూతురు పుట్టింది. ఆ వార్త ఎంతో ఆనందంగా వచ్చి చెప్పేడు మాతో బంగారయ్య — ''మీ స్కూలుకో స్టూడెంటు పుట్టిందండోయ్'' అన్నాడు — ''తప్పకుండా అది మా స్కూల్లోనే చదివి పెద్దదౌతుంది చూస్తూవుండండి .'' అంది దుర్గమ్మ

''కొడుకు పుడతాడని అనుకున్నాను.'' అంది శివరావు భార్య లక్ష్మమ్మ.



''నాకు కూతురే యిష్టం — బాదరబందీ తక్కువ — ఏ ఉద్యమాలలో చేరుతాడో, ఎప్పుడరెస్టవతాడో అని బెంగే, కొడుకయితే ఆ బెంగ అక్కర్లేదు నాకింక — దానికి కట్నం డబ్బులు నిలవజేసి కాస్త చదువు చెప్పిస్తే చాలండి —'' అన్నాడు బంగారయ్య. పదకొండో రోజున సంతర్పణ చేసి మమ్మలందర్నీ భోజనానికి పిలిచేడు స్కూలు పిల్లలతోసహా. దుర్గపిన్నికీ నాకూ చీరలూ, జాకెట్టుగుడ్డలూ పెట్టింది రుక్మిణి.

''మీ దయవల్ల ఈ కాన్పు దక్కుతే వుంది కథ'' అన్నాడు బంగారయ్య —

''మనవలూ, మునిమనవలూ కలిగేవరకు జీవిస్తుంది...'' అని దీవించింది కనకదుర్గ — ఆమెదెప్పుడూ ఆశావాదమే — దుర్గపిన్నికే నిజంగా రాజ్యం ఏలగలిగే అవకాశం వస్తే ఆ రాజ్యం ఎంతో సుభిక్షంగా వుంటుంది అనిపిస్తూ వుంటుంది నాకు ఓటమి అన్న ప్రశ్న లేదు ఆమెకి — ''చూస్తూవుండు రామకృష్ణకీ, నిర్మలకీ పెళ్లి చేసేస్తాను !'' అంటుంది నాతో —

నాకూ ధైర్యం యిస్తుంది ''నీకు పెళ్లి కొడుకు దొరకడంలేదని బెంగ పెట్టుకోకు. వచ్చే ఏడాదిలోగా నీకు పెళ్లి చేసి అత్తవారింటికి పంపే పూచీ నాది'' అనేది

నాకు బాగుంది — నీ దగ్గరే పడివుంటాను " అనే దాన్ని — ఆ మాటలకి ఆనందించినా. . "ఆడదానికి పుట్టినిల్లు శాశ్వతం కాదు — మగడింటికి వెళ్లి పోవాలి... మనిషిగా పుట్టేక అన్నీ లనుభవిం చెయ్యాలి..." అనేది.

*   *   *

విశాల గురించీ, కుమ్మరిదాసు గురించీ కొంత చెప్పాల్సివుంది —

కుమ్మరిదాసు తాగుడు మానలేదు — విశాలని కొట్టడమూ మానలేదు — యిదివరకు వారాని కొకసారి తాగేవాడు — యిప్పుడు చేతిలో రూక వున్నప్పుడల్లా తాగివస్తున్నాడు – మునలి తల్లి అడ్డుపడితే ఆమెనీ తంతున్నాడు. తాగుడికి డబ్బంతా ఖర్చు పెట్టడంతో, వంటకి బియ్యం కూడా వుండడంలేదు అతనెక్కడో ఒకచోట తినేసి వస్తాడు ఇంట్లోవాళ్లు పస్తులుంటారు —

దీనికి సాయం విశాల కడుపులో వుంది ఎనిమిదో నెల దాటింది — తిండి సరీగా లేక నీరసం వచ్చేసింది ఇంటివాళ్లమందరం కొద్దిగా బియ్యం, కూరలూ, పప్పూ ఎప్పుడు కావాల్సినా యిస్తూ వుండేవాళ్లం. కొన్నాళ్లతరవాత దుర్గపిన్ని బంగారయ్యతో మాట్లాడి నెలకి పదిహేను కిలోల బియ్యం ఉచితంగా ఏర్పాటు చేసింది

"నువ్వు ఉత్తమనిషివి కావమ్మా—కడుపులో వున్న కూనకోసమన్నా నువ్వు తినాలి."

మొదటి కాన్పే అయినా, విశాలని తీసుక వెళ్లేందుకు పుట్టింటివారెవ్వరూ రాలేదు. "ఎందు కొస్తారు ? బరువు వదిల్చేసుకున్నారు — కాన్పుకి తీసుకవెళ్లాలన్నా వంద రూపాయల ఖర్చు — వాళ్లెంత దరిద్రులు కాకపోతే రత్నం వంటి పిల్లని ఈ తాగుముచ్చు వెధవకిచ్చి అంటకడతారు ?" అని తిట్టిపోసేది కనకదుర్గ.

ఏడో నెల, నిండగానే గాజులు పెట్టించడం అదీ మేమే చేసేం. మేము అంటే సుగుణ, దుర్గపిన్ని, వదిన, రేవతి, లక్ష్మమ్మ

విచారకరమైన సంగతేమిటంటే ఆమెకి నెలలు మీదపడుతున్నకొద్దీ కుమ్మరిదాసు తాగుడు కూడా ఎక్కువయింది. విశాలని తన్నడమూ ఎక్కువయింది. ఎంతకని ఎవరన్నా అడ్డుపడ గలరు ? ఒక రోజూ రెండు రోజులూ అయితే అర్థముంది కాని యిది నిత్యకృత్యంగా మారి పోయింది శివరావు తన యిల్లు కాళీ చేసిపొమ్మని ఎన్నోసార్లు చెప్పేడు. కాని విశాలని చూసి జాలిపడి తరవాత వూరుకున్నాడు. "ఇంతమందిమి ఆమె తరఫున వున్నాం కాబట్టి దెబ్బలతో వదిలిపెడు చంపేసినా చంపేస్తాడు — అందు కిక్కడేపడి వుండనివ్వండి " అనేది వదిన.

బుర్రకథ బృందంలోని అమ్మాయితో సంబంధం పెట్టుకున్నాడనికూడా మాకు తెలిసింది ఆ అమ్మాయి తరచు యిక్కడికి వచ్చేది, వాళ్ల ప్రోగ్రాము మాట్లాడుకుందుకి. నల్లగా జీడి మరకలా వుండేది సన్నగా రివటలా ఒళ్లు కాని ముఖానికి రంగు వేసుకొని, బుడ బుడక్కుల డొక్కు పట్టుకొని స్టేజి ఎక్కుతే ఆమెలో మాట లలో చెప్పలేని మార్పు వచ్చేసేది మంచి గాత్రం- రంగు కడిగేసుకోగానే, ఆ మనిషేనా ఈ మనిషి అనిపిస్తుంది.

తాగనప్పుడు దాసు చాలా మర్యాదగా, సౌమ్యంగా మసలుకొనేవాడు - తాగుతేమాత్రం మనిషినన్న సంగతి మరిచిపోతాడు

విశాలని చూస్తే దేవుడు కెందుకీ పక్షపాత బుద్ధి ? అనిపిస్తుంది – ఏం పాపం చేసింది విశాల ? అంత అందం, గుణం యిచ్చేదు ఎక్కడున్నాదో తెలీకుండా కాలం గడిపే మనిషి అటువంటిదానికి ఈ బాధలా ? ఇంక బిడ్డ పుట్టేక దాని జీవితం ఏం కావాలి ? తల్లినీ, బిడ్డనీ పోషిస్తాడో, మాంతాడో ? వీళ్ల భావి ఏమిటి ? ఇంకా ముప్ఫయి, నలభై ఏళ్లు ముందు ముందు గడపవల్సివుంది -

ఆ సంగతే నేను దుర్గపిన్నితో అంటే ఆమె అనేది — "ఎదురుగా ఒక జీవితం చూస్తున్నావని బాధపడుతున్నావు — విశాలవంటి ఆడవాళ్లు లక్షలకొద్దీ వున్నారమ్మా దేశం మొత్తంమ్మీద - మనది దరిద్ర దేశం -- దరిద్రదేశంలో దరిద్రుల సంగతెలా వుంటుందో ఆలోచించు - ఎవరి స్వార్థం వాళ్లు చూసుకొనేసరికే అయి పోతోంది. విశాలవంటివాళ్ల సంగతి ఎవరు చూస్తారు ? విశాల వున్న స్థితికన్న యింకా ఘోరమైన స్థితిలో ఎందరో ఆడవాళ్లున్నారు రోడ్లమీద పిల్లల్ని కంటున్నారు — రోడ్లమీదే సంసారాలు చేస్తున్నారు — చేద్దామంటే ఉద్యోగాలు లేవు. ఉద్యోగాలు లేకపోతే డబ్బు లేదు — డబ్బు లేని సంసారాలు ఎలా వుండాలో అలానే వుంటాయి — మా దూరపు బంధువొకడు టాటాలో వుంటున్నాడు — చెప్తే నమ్మవు నెలకి ఎనిమిది వందలు సంపాదిస్తున్నాడే. వాడు నాలుగో క్లాసన్నా చదవలేదు. జీతం, ఓవర్‌టైమ్మూ, బోనసట ఏదో... ఇదీ అదీ — యిక్కడేమో మీ అన్నా వున్నాడు — స్కూలు మేష్టరుగా ఎంత జీతం ? ఆ కలాసీ వుద్యోగం జీతంలో నాలుగో వంతు లేదు ఇదమ్మా మన తెలుగునాటి పరిస్థితి — ఎక్కడ చూడు, కాఫీ హోటళ్లు, బట్టల షాపులు, సినిమా హాల్సు — కాని ఒక్క పెద్ద ఫేక్టరీ, ఓ నలుగురికి నాలుగు కాలాలపాటు ఉద్యోగాలిచ్చే దేదీలేదు మరి విశాల బతుకూ, మన బతుకులూ యిలా వుండక మరెలా వుంటాయి ?" అంటూ అప్పుడప్పుడు ఉపన్యసిం చేది. స్కూలు కోసం బంగారయ్య తెప్పిస్తున్న తెలుగు దిన పత్రిక చదివిన జ్ఞానంతో —



జరిగిన కథ-16 అనసూయ అక్కకీ, అన్నకీ పెళ్ళయిపోతుంది తండ్రి రిటైరై పోతాడు అనసూయ పెళ్లి ఆ యింట్లోవారికి ఓ సమస్య ఎస్ ఎస్ సి పాసయిన అనసూయ చదువు ఆగిపోతుంది ఆర్థిక యిబ్బందులవల్ల ఆడపిల్లలకి చదువనూ, వ్రాయనూ నేర్పించటానికి బడి పెడ్తారు అనసూయా కనకదుర్గ చిన్నతనంలోనే వైధవ్యం పొందిన స్నేహితురాలు నిర్మల చేత మెట్రిక్‌కు కట్టిస్తుంది అనసూయ భర్త వదిలేసిన సుగుణతో పరిచయ మవుతుంది అనసూయకి సుగుణ అక్క సంధ్య రంగారావ్‌ను ప్రేమించిం సంధ్య అతడ్ని నమ్మి తన శీలాన్ని అర్పిస్తుంది నువ్వు నాకు ఉంపుడుకత్తెగా వుంటానంటేనే నీ అక్కను పెళ్ళాడతానన్న రంగారావ్ మాట వినదు సుగుణ సంధ్యకి పన్నవకుమార్ అనే అతనికీ అక్రమ సంబంధం సృష్టిస్తాడు రంగారావ్ రంగారావ్ వేసుకున్న పథకం ప్రకారం సుగుణకి అతనితో పెళ్లవుతుంది సుగుణ తనని మోసం చేస్తుందేమోనని ఆమెని హింసించటం ప్రారంభిస్తాడు రంగారావ్ సంధ్యని పెళ్ళాడిన రంగారావ్ నిన్ను పెళ్ళాడిన రంగారావ్ నేను కాదంటాడు సుగుణతో ప్రక్కింటి పిల్లమ్మ కూతురు అలివేణి తను రవీంద్ర అనే అబ్బాయిని ప్రేమించానని చెప్తుంది అనసూయతో పిల్లలు లేని రేవతి తన సవతికొడుకు జడ్డివాడికి నిన్ను చేసుకుంటానను అనటంతో హడలిపోతుంది అనసూయ నిర్మల చిన్ననాటి స్నేహితుడు 'కోతి' కనిపిస్తాడు నిర్మలని పెళ్లి చేసుకుంటానంటాడు 'కోతి'' నిర్మలని కోతి పెళ్లి చేసుకుంటానన్నాడన్న మాట విన్న నిర్మల తల్లితండ్రులు మండిపడటమే కాకుండా ఆమెని మరో వూరు పంపించేస్తారు వివాహితుడైన రవీంద్రవల్ల గర్భం పొందుతుంది అలివేణి అలివేణిని రవీంద్ర పెళ్ళాడాడని చెప్పి అతని తల్లితండ్రుల కప్పగిస్తుంది కనకదుర్గ

అనుకున్నవి అనుకున్నట్టు జరగవు — అనుకోనివి అనుకోనట్టూ జరగవు అనుకున్నవి అనుకోనట్టూ, అనుకోనివి అనుకున్నట్టూ జరుగుతూ వుంటాయి —

కాని ఈసారి అనుక్కోని ఒక సంఘటన అనుకోనట్టే జరిగింది —

ఒకనాడు అర్ధరాత్రివేళ దుర్గపిన్ని మా భాగానికి వచ్చి నన్ను లేపింది హడావిడిగా — వదినని కూడా లేపింది — ''లే అనసూయా — లేవమ్మా వరలక్ష్మి — వాళ్ళొచ్చి పిలుస్తున్నారు !''

అన్నయ్య విసుక్కుంటూ లేచేడు — ''ఏం దుర్గమ్మా యింత రాత్రప్పుడు నీ గొడవేమిటి? ఎవరొచ్చి పిలుస్తున్నారు ?''

''నిర్మల నాన్నా అమ్మా వచ్చేరు జగ్గా — నిర్మల పరిస్థితి చావుబతుకులలో వుందిట — వెంటనే రమ్మంటున్నారు '' ఆరాటపడుతూ అంది దుర్గమ్మ —

''నిర్మల చావుబతుకులలో వుందా ? ఏమయింది పిన్నీ దానికి ? యిన్నాళ్లూ ఎక్కడ వుంది ?'' అన్నాను, దుఃఖం ఒకవేపు ముంచుకొస్తూ వుండగా

''నాకుమాత్రం ఏం తెలుసునే తల్లీ — టాక్సీ అవతల తయారుగా వుంది — వాళ్ల తాతగారి వూరు వెళ్ళాలి మనం — నిర్మల యిన్నాళ్లూ అక్కడే వుందిట — యిప్పుడు మనన్ని చూడా లంటోందిట వేగం, చిన్న సంచీలో కావలసిన బట్టలు సర్దుకొని బయల్దేరు

ఆమె వెంటనే జానకమ్మా ఆవిడ భర్తా వచ్చేరు జానకమ్మ ఏడుస్తోంది —

నాన్న అడిగేడు — ''అనసూయ వెళ్ళాలా ?''

నిర్మల తండ్రి జవాబిచ్చేరు ''రావాల బాబూ ! తమరు మామీద ఆపాటి దయ చూపాలి— పిల్ల మాటిమాటికీ వీళ్ల పేర్లే వల్లిస్తోంది బాబూ — కోతి అనసూయా దుర్గపిన్ని ఆ కోతి ఏమిటో అర్థం కాకుండా వుంది దానికి మరి ఆంజనేయుడు కనిపించేడో ఏమిటో ?''

''కోతి అంటే రామకృష్ణండీ — ఆంజనేయుడూ కాదు జాంబవంతుడూ కాదు రామకృష్ణని చూస్తానంటోందా పిల్ల ? అతడ్నీ తోడ్కుకవెళ్ళాలి మనం '' అంది కనకదుర్గ

''వాడా ? వాడెందుకు ? వాడు కోతెలాగవతాడు ?'' అని చెప్పేడు — నేను కలుగజేసుకున్నాను ''బాబాయ్‌గారూ — నిర్మల రామకృష్ణకి చిన్నప్పుడు పెట్టిన పేరు కోతేనండీ మేం వెళ్లినా వెళ్లకపోయినా బాధలేదుకాని, రామకృష్ణని మాత్రం తీసుకవెళ్లడం మానకండి —'' అని ధైర్యంగా అన్నాను —

ఆదరాబాదరాగా ఒక సంచిలో బట్టలు వేసుకొని వదినా, నేనూ బయల్దేరేం —

''అసలింతకీ ఏమయిందండీ ?'' దుర్గ అడిగింది

''ఏమో తెలీదమ్మా — అరగంటయి ఆ ఊరు నించి మనిషి వొచ్చేడు — నిన్నట్నించీ ఒకటే పలవరింతలూ, జ్వరంట — మనిషిలో ఎక్కడా సత్తువ లేదుట ''

జానకమ్మ ఏడుపు — ''నువ్వు మరి మాకు దక్కవు కూతురో ! నువ్వంటే ఎందుకే దేవుడికీ ఈసు ?'' ఇలా ఏడుపు ఆరంభించింది జానకమ్మ

గట్టిగా ఆవిడని నాలుగూ మరిపేయాలనిపించింది — నిర్మల స్థితికి ఈ మూర్ఖులే కారణమయి, దేవుడ్ని ఆడిపోసుకుంటున్నారెందుకు ? ఇప్పటికీ, నిర్మల మానసిక వేదన ఏమిటో ఈ మూర్ఖులు అర్థం చేసుకోడం లేదు — రామకృష్ణ రాందీ నేను వెళ్లనని నిర్ణయించుకున్నాను — రామకృష్ణ కోసం దాని కళ్ళు వెతికి, అతడు లేకపోగానే పడే నిరాశ చూడలేను — రామకృష్ణని చూడగానే దాని కళ్లలోని వెలుగు చూడందీ నేను బతకలేను —

''డాక్టర్ని తీసుకవెళ్తే ?'' దుర్గ అంది

''అక్కడొక డాక్టరున్నాడమ్మా అతనే చూస్తున్నాడు మీరు కనిపిస్తే తేరుకుంటుందని మా ఆశ '' నిర్మల తండ్రి అన్నాడు ''ఇప్పుడు దానికి కాస్త తెరిపి యిచ్చిందిట — మిమ్మల్నందర్నీ చూస్తానందిట ''

''కాస్త నిమ్మళించిందన్నమాట ! మమ్మల్ని బెదరకొట్టి సేరనుకోండి న్యూకోలనీకి ముందు పదండి '' అంది దుర్గమ్మ టాక్సీలో కూర్చుంటూ

''రేపు సాయంత్రానికల్లా వచ్చేండి '' అన్నాడు అన్న టాక్సీ దగ్గర కొచ్చి డబ్బులన్నా పట్టుకోలేదు మేం ఖర్చుకి — కనకదుర్గ నా ఊహ గ్రహించినట్టు అంది ''ఉండమ్మా డబ్బులు పట్టుకోడం మరిచిపోయేను ఏవో ఖర్చులుంటాయి '' అంటూ దిగబోయింది

''అమ్మా ! డబ్బు గురించి ఆందోళన పడకండి అంతా నేను చూసుకుంటాను ఒకసారి బండి ఎక్కేక మరి దిగి వెళ్ళకండి '' అన్నాడు నిర్మల తండ్రి

అన్నయ్య నా చేతిలో ఐదురూపాయలనోటు పెట్టేడు ''ఇదుంచు ఖర్చుకి నిర్మల తేరుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తాం మాష్టారూ వేగం వెళ్లండి !'' అన్నాడు అన్నయ్య — అన్నయ్య మంచితనానికి నా కళ్ళు చెమ్మగిల్లేయి

టాక్సీ న్యూకోలనీ చేరుకుంది — రామకృష్ణ యింటిదగ్గర ఆగింది — నేను టేక్సీ దిగబోతే వదిన నా చెయ్యిపట్టుక ఆపింది నే వెళ్తే చాలా చాలా గొడవలున్నాయి - ఆ అర్ధరాత్రి నన్ను చూసి రామకృష్ణ గాభరాపడడం — చుట్టుపక్కల ఇళ్లవాళ్ళు చూస్తే నన్ను అనుమానించడం, టాక్సీలో ఇద్దరూ ఎటు పోయేరా అని ఇవన్నీ ప్రమాదాలే

జానకమ్మా ఆమె భర్తా, దుర్గపిన్నీ టాక్సీ దిగి వెళ్లేరు ఇంటి తలుపు కొట్టీ కొట్టగానే, ఈ పిలుపుకోసమే కాచుకవున్నట్టు రామకృష్ణ లేచి, లైటువేసి తలుపు తీసేడు — ఎదురుగావున్న మనుష్యులని చూసి అతడి గుండె ఆగిపోయివుంటుంది వాళ్ల ముఖాలు చూడగానే ఏదో కొంప మునిగిందని గ్రహించివుంటాడు

''మీరా ! ఏమిటయింది నిర్మలకి ?' అని డైరెక్ట్‌గా అడిగేడు అతడి గొంతులోని భయం నాకు వినిపించింది


''వేగం పద బాబూ ! మిమ్మల్నందర్నీ చూడాలంటోంది — టాక్సీ తెచ్చేను — వేగం మా

మామగారి ఊరు వెళ్లాలి...'' అన్నాడు నిర్మల తండ్రి.

రామకృష్ణ అలా నిలబడిపోయేడు కదలకుండా వాళ్లందరికేసీ చూస్తూ. ''అలా నిల్చుండిపోకయ్యా — బట్టలు మార్చుకరా. నిర్మల కేమీ ప్రమాదం లేదులే — బాగా జ్వరం, ..డివాటూనూ. అనసూయనీ, నిన్నూ, వన్నూ చూడాలంటోంది మాటిమాటికీ...'' అంటూ అతడి భుజంపట్టుక కదిపింది కనకదుర్గ.

రామకృష్ణకి షాక్ తగిలింది — వీరు అగుపించగానే నిర్మల కేదో అయిందని గ్రహించినా, అది నిజం అని తెలిసేసరికి కొయ్యబారిపోయేడు — చెడుని శంకించినా మంచినే కోరుకుంటాడు మనిషి తన విషయంలో — చెడు జరిగినా పైవాళ్లకేగాని, తనకూ తన దగ్గరివాళ్లకీ జరగదని మనిషి నమ్మకం.

బట్టలు మార్చుకవచ్చేడు. ఇంటికి తాళంవేసి టాక్సీ ఎక్కేడు — వెనక సీట్లో వచ్చి నాపక్కని కూర్చున్నాడు — అతడి పక్కని ఎవరున్నారోకూడా



daCunha/Nutra/1 F

చూడలేదు — కొంతసేపయేక చూసి "ఓహో! నువ్వా అనసూయా!" అంటూ లేవబోయేడు.

కాని టేక్సీ స్టార్టయిందీ మధ్యని. "కూర్చోవోయి ... ఎక్కడయితేనేం..." అంది దుర్గ. వదినే కాస్త యిబ్బందిగా నాకేసి చూసింది. ముందు సీట్లో నిర్మల తలిదండ్రులు కూర్చున్నారు.

వాతావరణం ప్రమాదకరంగా వున్నప్పుడు యిటువంటి చిన్న చిన్న విషయాల గురించి పట్టించుకుంటే హాస్యాస్పదంగా వుంటుంది — కాని పరయువకుడితో భుజం భుజం రాపాడుతూ ఒక కన్య కూర్చోడం యిబ్బందిగానే వుంటుంది — మనస్సులో నిర్మల గురించి ఆలోచిస్తున్నా, అతని శరీరం బలంగా నా భుజానికి తగుల్తూవుండడం, ఒక పురుషుడి శరీర స్పర్శని నా శరీరానికి చాటుతోంది — అప్పుడు నా కర్థమయింది మనసు యొక్క మాయ — మనసుకి మంచి చెడ్డలూ, ఉచ్చనీచాలూ వుండవు — ఆ క్షణాని కెలా పరుగెత్తాలనుకుంటే అలా పరుగుతీస్తుంది మనసు — దానిని లొంగదియ్యడానికీ, అదుపులో వుంచుకుందుకీ, బుద్ధిని ఉపయోగించకపోతే అలివేణి పరుగుతీసినట్టూ, రంగారావూ, కుమ్మరిదాసూ పరుగులు తీసినట్టూ మనం దానివెంట పరుగులు తియ్యాలి— స్త్రీ పురుషుల పరస్పర ఆకర్షణ, తాకిడి ఎంత శక్తివంతమో అర్థమయింది —

రామకృష్ణ శరీరం, అంటే అతడి కోటు, నా శరీరానికి తగలడంవల్ల నాలో వికారం కలిగిందని నేను అనడంలేదు — కాని నా మనస్సు టక్కున మేల్కొని ఒక పురుష శరీరపు స్పర్శని నాకు చెప్తోంది — ఒక మగాడు నీ పక్కని కూర్చున్నాడు అని. వెంటనే మనసుని ఆపేను — ఆగాడు... పరుగెత్తకు — నీ ఇష్టం వచ్చినట్టు పరుగు తీస్తానంటే ఒప్పుకోను అని వెంటనే ఆపేను — మనసుని నిర్మలవేపు మళ్లించేను.

రామకృష్ణకి నేనున్నానన్న జ్ఞానమే వున్నట్టు లేదు. అతడి మనసూ బుద్ధీ నిర్మల దగ్గరే వున్నాయి. "ప్రమాదం లేదుకదా?" అంటూ వుండుండి తనలో తానే అనుకుంటున్నాడు. నేను జవాబు యివ్వవలసివచ్చింది — "ప్రమాదం లేదు" అని అతనికి అన్నిసార్లూ జవాబిచ్చేను —

టాక్సీ ఆ ఊరు చేరుకొనేసరికి రాత్రి రెండయింది. ఆ ఇంటిముందు టాక్సీ ఆగింది. అందరం దిగేం. ఆ ఇల్లు జానకమ్మ తండ్రి (నిర్మల తాతగారు) ఇల్లు. ఇల్లు పాతది — వీధిలోని యిళ్లన్నీ కలిసివున్నాయి. ఇళ్లముందు ఎత్తయిన దేవిడీ గోడలాటి గోడ, దానికి తలుపులూ వున్నాయి. తలుపు తీస్తే చిన్న నడవ గచ్చు చెయ్యబడి — ఆ తరవాత యినప కటకటాలు — కటకటాలలోంచి వెళ్తే చిన్న వరండా — తరువాత ఒకదాని తరవాత ఒకటి, మధ్యని భాగాలతో గదులు —

ఊళ్లో విద్యుత్తుందికాని వీరి ఇంటికి లేదు— చితికిపోయిన సంసారంలానే కనిపించింది — మేం వస్తామని ఎదురు చూస్తున్నట్టుంది — టాక్సీ ఆగగానే నిర్మల అన్నయ్యా, నిర్మల తాతగారూ బయటకొచ్చేరు — నిర్మల తండ్రి వెంటనే అడిగేడు... "ఎలా వుంది?" "అలాగే వుంది!" అన్నాడు నిర్మల పెద్దన్న —

అలాగే వుండంటే ఏమిటో నాకు అర్థం కాలేదు—లోపలికి వెళ్లేం — లోపల వరండా దాటేక గది పక్కని గది వుంది. ఆ పక్క గదిలో వుంది నిర్మల. హరికేన్ దీపం మసక వెలుగుని ప్రసరిస్తోంది. గదంతా చిందరవందరగా వుంది. ఆ గదిలోనే ధాన్యం బస్తాలున్నాయి — అటకమీద ఇంకెడి సామాన్లూ వున్నాయి —

మెడవరకూ రగ్గు కప్పబడివుంది — ఆ ముఖం చూసి నిర్మలే అని పోల్చుకోలేకపోయేను. ఎన్నో నెలలయి అన్నపానాదులు లేని మనిషిలా వుంది. బుగ్గలు పీకుకపోయేయి — కళ్లు లోతుకు పోయేయి.

కళ్లు మూతలుపడి వున్నాయి. తండ్రి ఆమె దగ్గరగా వెళ్లి ఒంటిమీద చెయ్యివేసి, జ్వరం

[34వ పేజీ చూడండి]



ఏదో పత్రిక తిరగేస్తూన్న భానుమతి పక్కన నవ్వారు. ఏమిటని అడిగాను. "నేను అందర్నీ నవ్విస్తూంటాను. నన్ను కొందరు నవ్విస్తూంటారు చూడండి

ఈ తార తనను తొలుత బుక్ చేసిన నిర్మాత పేరు ఈ పత్రికలో తెలియజేసింది. వాస్తవానికి మొట్టమొదట ఈమెను బుక్ చేసింది నేనే ననుకోండి. గార్డియన్‌గా ఈమె తల్లిగారు సంతకం పెట్టాక, కాల్‌షీట్ల కాగితం మీద ఈ అమ్మాయి 'ఉన్నిమేరీ' అని కేపిటల్ లెటర్స్‌లో సంతకం పెట్టింది. అలా కాదని, సంతకం ఎలా పెట్టాలో చూపించాను. ఈ అమ్మాయిని తొలుత బుక్ చేసిన క్రెడిట్ నాదని చెప్పుకోవడం కాదుగాని, యిలాంటి చిన్న విషయాన్ని కప్పిపుచ్చవలసిన అవసరం ఏమిటో!" అన్నారామె. దీప అసలు పేరు 'ఉన్నిమేరీ'.



'చాణక్య —చంద్రగుప్త'లో ఎన్.టి.ఆర్.

★ "చాణక్య చంద్రగుప్త" అనంతరం ఎన్. టి. ఆర్. నటించిన ఆదర్శ చిత్ర వారి "మా యిద్దరి కథ", శ్రీ పల్లవీ ఫిలిమ్స్ "యమగోల" వర్ణ చిత్రాలు విడుదలవుతాయి.

★ కృష్ణంరాజు నటించిన ప్రపూర్ణా మూవీస్ "భలే అల్లుడు" విడుదలకు సిద్ధంగా వుంది. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. కె. విఠలేశ్వరరావు, కె. ఎస్. చౌదరి నిర్మాతలు. కుమార్జీ, ధనం సహనిర్మాతలు.

★ ఎం. ఎస్. గోపీనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రాజేశ్వరి చిత్ర కంబైన్స్ "తల్లీ చల్లని దైవం" చిత్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది. మురళీమోహన్, గిరిబాబు, ప్రభ, జి. వరలక్ష్మి, రాజ్‌బాబు, నాగేష్ ప్రధాన పాత్రధారులు. కృష్ణమోహన్ భావగర్భితమైన సంభాషణలు రాశారు.

★ న్యాయం, ధర్మం మూర్తీభవించిన న్యాయవాదిగా, గృహిణిగా, కని పెంచిన బిడ్డకోసం తపించే తల్లిగా సులక్షణా మూవీస్ "నేరం ఎవరిది" చిత్రంలో భానుమతి పాత్ర మరపురానిది.

★ ఎన్. టి. ఆర్., ఎ. ఎన్. ఆర్‌లతో అన్నపూర్ణ స్టూడియోస్ అండ్ జగపతి ఆర్ట్ పిక్చర్స్ పతాకం కింద దర్శక నిర్మాత వి. బి. రాజేంద్రప్రసాద్ త్వరలో ప్రారంభించే సినిమాస్కోప్ వర్ణచిత్రానికి నవరసభరితమైన యితివృత్తాన్ని ఎన్నుకొని, యిప్పుడు 'కుర్తాలం' వద్ద పేపర్ వర్క్ తయారుచేస్తున్నారు.

జి. వి. జి. పేజీ

★ ఎం. మల్లికార్జునరావు దర్శకత్వంలో యు. సూర్యనారాయణబాబు నిర్మించే "మనుషులు చేసిన దొంగలు" వర్ణ చిత్రానికి ఊటీ ప్రాంతంలో ఔట్‌డోర్ షూటింగ్ జరిగింది. కృష్ణ, కృష్ణంరాజు, మంజుల, సంగీత, మోహన్‌బాబు, మాడా ముఖ్య నటవర్గం.

★ శోభన్‌బాబు నటించిన వై. ఎల్. ఎన్. పిక్చర్స్ "ఖైదీ కాళిదాసు", సమత ఆర్ట్స్ "మల్లెపూవు" చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి.

★ "బాలల చిత్రాలు ఎలా వుండాలంటారు ?" అని బి. ఎన్. రెడ్డిగారిని ఒక యువ దర్శకుడు అడిగాడు. అందుకు రెడ్డిగారిచ్చిన జవాబిది: "ఇప్పుడొస్తున్న చిత్రాలలో సెక్స్, క్రయిమ్‌లు తీసేస్తే — అవి బాలల చిత్రాలే !"

★ ఎ. ఎన్. ఆర్. తో వి. మధుసూదనరావు దర్శకత్వంలో విడుదల పద్మాక్షి, పుష్పాభట్‌ల నిర్మించే వర్ణ చిత్రానికి "విచిత్ర జీవితం" అని పేరు పెట్టారు. వాణిశ్రీ నాయిక.

★ దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో ఎ. ఎన్. ఆర్. వాణిశ్రీలు నటించే "దేవదాసు మళ్లీ పుట్టాడు" వర్ణచిత్రం ఎ. ఎన్. ఆర్. జన్మదినోత్సవాన — సెప్టెంబర్ 24న అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రారంభించబడుతుంది. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు. నిర్మాతలు: శ్రీనివాసులు, పాండురంగప్ప.

★ "నాకు తెలిసినంతవరకు తమిళనాడులో రాజనీతిజ్ఞులు ఇద్దరే. ఒకరు కామరాజ్. రెండవవారు కరుణానిధి ... ఎం. జి. ఆర్. ను పరీక్షించడానికి ఇప్పుడు భగవానుడు ఒక అవకాశం ఇచ్చినట్లుంది. ఇది ఆయనకు విధించబడిన దండనయో లేక మనకు విధించబడిన శిక్షో కాలమే త్వరలో నిర్ణయించగలదు !" అన్నారు విఖ్యాత తమిళ కవి కణ్ణదాసన్ తన సంపాదకత్వంలో వెలువడే "కణ్ణదాసన్" అనే మాస పత్రికలో. ఈయన సోదరుడు, సుప్రసిద్ధ నిర్మాత శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ ఇటీవలే పరమపదించారు. కీ. శే. శ్రీనివాసన్ యిద్దరు భార్యలలో ఒకరు నటీమణి, గాయని ఎస్. వరలక్ష్మి.

★ తనను ప్రేమించినవారికోసం తన ప్రేమను, తోడబుట్టినవారికోసం తన జీవితాన్ని త్యాగంచేసిన మహోన్నతమైన పాత్రను హీరో కృష్ణంరాజు గోపీకృష్ణా మూవీస్ "అమరదీపం" చిత్రంలో అద్భుతంగా పోషిస్తున్నారు. యు. వి. సూర్యనారాయణరాజు నిర్మించిన యీ చిత్రానికి కె. రాఘవేంద్రరావు దర్శకుడు. మురళీమోహన్, జయసుధ, మాధవి మున్నగువారు యితర భూమికలు నిర్వహించారు.

★ త్వరలో విడుదలయ్యే కృష్ణ నటించిన చిత్రాలు: అంజలి పిక్చర్స్ "కన్నవారిల్లు" త్రిమూర్తి ప్రొడక్షన్స్ "దొంగలకు దొంగ" ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ "ఇంద్రధనుస్సు."




'నేరం ఎవరిది ?'లో వెన్నిరాడై నిర్మల, భానుమతి


నమస్కారమండి
భారతీ దేవిగారూ!!

ఈ రోజే ట్రాన్స్‌ఫర్ అయి ఊరికి వెళ్తున్నాను
స్వయంగా వచ్చి చెప్పిపోదామంటే
ముగ్గుదాటి ముందుకు రాకూడదుగా!
ఒక్క సందేహం సుమాండి....మీరిలా
ముగ్గులు గిరిగీసుకొని కూర్చుంటే
చూస్తుండగానే ముసలి ముగ్గయిపోతారేమో?
కోపగించకండి.......

అహాహా...... గిరిదాటి కాస్త బయటకు రండి, ఎంత ప్రపంచం ఉందో
చూడచ్చు. ప్రపంచంలో మాయగాళ్లే కాదు మంచివాళ్లూ
ఉన్నారని తెలుస్తుంది. అలాంటి కొద్దిమంది మంచివాళ్లలో
ఈ రవి కూడా ఒకడని అప్పుడు మీకు అర్థమవుతుంది
ఆ రోజు కోసమే ఎదురుచూస్తుంటాను!
యింతకాలం అభిమానంతో నాకు ఆతిథ్యమిచ్చేరు. అందుకు
నా కృతజ్ఞతలు. ఎదురింట్లో వుంటూ ఏదో ఒక నెపంతో తరచు
మనం కలుసుకునే వాళ్లం! యిప్పుడు నేను లేక పోవడం
మీకు తీరని లోటని నాకు తెలుసు అందుకే ఉత్తరంతో
పాటు నా ఫోటో కూడా జతచేర్చి పంపిస్తున్నాను.
తప్పైతే చించి పారేయండి

ఇట్లు
మీ ప్రియమైన కుర్రవాడు





ఈ లక్ష్మీ కంబైన్స్

చలసాని గోపి

లక్ష్మీ ఫిలింస్



'దొంగలకు దొంగ' చిత్రంలో జయమాలిని

దాసరి ... మావుళ్లయ్యగార్ల చిత్రం

ప్రేక్షకుల అభిరుచిని గుర్తెరిగి, మారుతున్న కాలానికి అనుగుణంగా కథలను సృష్టిస్తూ, తనకంటూ ఒక ''మార్కు''ను ఏర్పరచుకున్న దర్శక శ్రేష్టుడు దాసరిగారిని, ''ఓ మనిషీ తిరిగి చూడు'' చిత్రం మరింత ఎలివేట్ చేసింది.

''స్వర్గం ... నరకం'' వంటి కొత్తతారల చిత్రాన్ని బలేగా రూపొందించి, కొత్తబాటకు కారణభూతుడైన దాసరిగారికి, ఆ చిత్ర నిర్మాత మావుళ్లయ్య అలాంటి కొత్తదనం వున్న ఒక చక్కటి ఇతివృత్తాన్ని ఎన్నుకుని ప్రజాదర్శకుడు దాసరి నారాయణరావుగార్ని



సినిమా విశేషాలు

ఆచారం, నియమం, నిష్ట అనే వాటిని మర్చిపోవాలి.'' అంటూ చతురోక్తులు పలికే ఆంజనేయశాస్త్రి పాత్ర ఈ చిత్రంలో హైలైట్.

''బ్రాహ్మడంటే పప్పు మాత్రమే తింటాడని, మంచితీర్థ మొక్కటే త్రాగుతాడని, పిలక పెట్టుకుంటాడని భావిస్తుంటారు సాధారణంగా. కానీ అందుకు పూర్తివిరుద్ధంగా పెరిగాడు కృష్ణశాస్త్రి. అన్నీ తింటాడు. ఏదైనా త్రాగుతాడు. మీసంతో బాటు గడ్డంకూడా పెంచాడు. చిత్రంలో ఈ పాత్ర దూరదృష్టితో సృష్టించబడింది.

''వేష భాషలను చూచి మురిసిపోరాదు. మనిషి యొక్క మనసు లోతుల్ని చూడకుండా మనుగడకోసం ఆరాటపడరాదు'' అనే నైజాన్ని ఈ చిత్రంలో రుక్మిణి పాత్ర ద్వారా నిరూపించడం జరిగింది.

''భగవంతుడు తన వినోదంకోసం మనుషుల్ని సృష్టిస్తాడు. మనుషులు తమ వినోదంకోసం కోర్కెలు పెంచుకుంటారు. మనుషులు తమ కోర్కెలను తీర్చుకునేందుకు మార్గాలను అన్వేషిస్తుంటారు. భగవంతుడు ఆ మార్గాలను ఆటంకపరచడంలో నిమగ్నమై వుంటాడు. ''జీవితమే ఒక నాటకం. ఆ జీవితానికి సూత్రధారి ఆ చక్రధారి. పాత్రధారులే స్త్రీ, పురుషులు'' అనే జగద్విదిత సత్యాన్ని విభిన్న పాత్రల ద్వారా తెలియచేసే చిత్రమే ''జీవితమే ఒక నాటకం.''

ఈ చిత్రంలోని పాత్రలను సృష్టించడంలో, ఆ పాత్రల స్వరూప, స్వభావాలను చిత్రించడంలో దాసరి కనపర్చిన ప్రతిభ గణనీయమైనది. ఆబాలగోపాలం చూడదగిన చిత్రంగా దాసరి చేతిలో తయారైంది ''జీవితమే ఒక నాటకం.''



'జీవితమే ఒక నాటకం'లో దీప

ఈ చిత్రంలో విశ్వనాథశాస్త్రి, గాయత్రి గణపతి, రుక్మిణి మున్నగు పాత్రలు ఒక మామూలు విప్ర కుటుంబంలో జరిగే సంఘటన లేమిటి? ఆ సంఘటనల పర్యవసానం ఏమిటి? అనే విషయాలను గూర్చి చర్చించగా, సంధ్య, ఆంజనేయశాస్త్రి, కృష్ణశాస్త్రి పాత్రలు మనోవ్యాధాన్ని, మనోవికాసాన్ని కల్గిస్తాయి.

''పంతులూ, పిలక పంతులూ — యింతలో ఎందుకూ అంతగా గిలిగింతలూ'' అనే పాట, ''సిగ్గుకు సిగ్గేస్తే సిగ్గేం చేస్తుంది'' అనే పాట, ''సుక్క సుక్కా వేసుసుక్కా, కలపొమంది రెక్క రెక్క'' అనే పాట, ''చింత చచ్చినా పులుపు చావదే రమణీ — చేవ చచ్చినా బులుపు చావదే రమణీ'' అనే పాట, నారాయణరెడ్డి పద సాహిత్యంతో సంగీత దర్శకుడు రమేష్‌నాయుడు

ప్రాణసకన ఎప్పుడం చిటుకున్నట్టు అలనంద.

విజయదశమి పర్వదినాన రికార్డింగ్ జరప డానికి, "దేవదాసు మళ్లీ పుట్టాడు" చిత్రానంతరం షూటింగు చెయ్యడానికి అగ్రదర్శకుడు సరేనన్నట్టు తేల్చింది.

ప్రజలకు మావుళ్లయ్య పేరు బాగా ఎరుక. పరిశ్రమ కొచ్చిన అయిదేండ్లలో, మావుళ్లయ్య అందరివాడు అయ్యాడు.

'దాసరి...మావుళ్లయ్య'గార్ల బంధుత్వంలో మరో "స్వర్గం...నరకం"వంటి చిత్రాన్నిఆశిద్దాం.

దాసరి కథకు అక్కినేని ప్రశంస

దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మాతల్లో ఒకరయిన శ్రీనివాసులు, అగ్రదర్శకుడు దాసరి జులై 27 న, అగ్రనటుడు అక్కినేనికి "దేవదాసు" కథను వినిపించారు.

అదేరోజున ఈ విలేఖరి అన్నపూర్ణ స్టుడియోస్‌లో అక్కినేనిగారిని కలిశాడు. (విజయ ... మాధవి షూటింగులో.) "దేవదాసు మళ్లీ పుట్టాడు" కథపై అక్కినేని అమూల్యమైన అభిప్రాయాన్ని వెల్లడించారు. "కొత్తదనం ఉన్న బలమైన కథ", అని దాసరి వ్రాసిన కథను ప్రశంసించారు.

దాసరి కీర్తిని పెంచే జీవితమే ఒక నాటకం

చక్కటి చిత్రాలను, హిట్ చిత్రాలను నిర్మించే సంస్థగా యస్. వి. యస్. ఫిలిమ్స్‌కు పేరుంది. కె. శే. మిద్దె జగన్నాధరావుగారి ఆధ్వర్యంలో ఆ సంస్థ క్రితం 6 చిత్రాలను అందించింది. తండ్రి నాటిన మొక్కను మరింత పెంచడమే తమ ధ్యేయంగా పెట్టుకున్న వారి తనయులు కొంతకాలం చిత్ర నిర్మాణాన్ని ఆపి,



'రాసలీల'లో కమల్‌హాసన్, జయసుధ



'అవ్ మ్యారేజీ'లో జయచిత్ర

దర్శకుడిగా నియమించారు. దాసరి దర్శకత్వ ప్రతిభతో ప్రకాశవంతంగా తయారైన ఆ సప్తమ చిత్రమే "జీవితమే ఒక నాటకం." ఈ చిత్రాన్ని యిటీవల అనుభవజ్ఞులైన కొందరు సినిమా పెద్దలు చూడడం జరిగింది. నారు పేర్కొన్న ఒక్కొక్క అంశాన్ని మీకూ తెలుపుతున్నాను.

"ఈరోజు యింత దొరికింది. రేపుకూడా ఇంతే దొరికితే చాలు అనుకోవడం ఆశ. ఈరోజు యింతే దొరికింది. రేపు యింకా ఎక్కువ దొరకాలి అనుకోవడం దురాశ. దురాశ దుఃఖముచేటు" అని ఈ చిత్రంలోని విశ్వనాధశాస్త్రి పాత్ర విశద పరుస్తుంది.

"తాళి కట్టినవాడు దుష్టుడైనా, దుర్మార్గుడైనా, వ్యసనపరుడైనా, భక్తితో పతి సేవ చేయుటయే సతి ధర్మము" అని యీ చిత్రంలోని గాయత్రి పాత్ర ప్రబోధిస్తుంది.

"పవిత్ర ప్రేమకు అంతస్తులు అడ్డుకావు. కలిసిన మనసులు కలుసుకుంటేనే అందం — ఆనందం" అని ఈ చిత్రంలోని సంధ్య పాత్ర చెబుతుంది.

"సనాతనాచారాలను విస్మరించలేడు. కానీ వాతావరణం అధునాతనంగా వుండమని బలవంతపెడుతూంటే ఏమిటి చేయడం" అంటూ సందిగ్ధంలోపడే గణపతి పాత్ర బలే గమ్మత్తుగా మలచపడింది.

"అబద్ధం చెప్పడం తప్పుకాదు. ధనం ఆర్జించాలంటే అబద్ధాలు చెప్పేతీరాలి. అవసర మైనపుడు కొన్ని సూత్రాలను ప్రయోగించాలి.

సంగీత దర్శకత్వంలో మధురిమ లొలికించాయి. దాసరి నారాయణరావు (సినిమా అనుకరణ, మాటలు, దర్శకత్వం), కె. యస్. మణి (కెమెరా), రమేష్‌నాయుడు (సంగీతం), భాస్కరరాజు (కళ), బాలు (కూర్పు), రవి, రాధాకృష్ణ, రమణబాబు (సహకార దర్శకత్వం) సాంకేతిక సారథ్యం వహించిన ఈ చిత్రానికి శ్రీయుతులు యం. చంద్రకుమార్, యం. విజయకుమార్, యం. జీవన్ కుమార్, యం. వెంకటరమణకుమార్ నిర్మాతలు. ఆగస్టులో ఈ చిత్రం తారకరామా ద్వారా విడుదలౌతుంది.



'కన్నవారిల్లు'లో నాగేష్, రమాప్రభ

సినిమా



'భద్రకాళి'లో మురళి, జయప్రద

అన్నా - చెల్లెలు పాడిన యుగళగీతం

ప్రముఖ నేపథ్య గాయకుడు బాలసుబ్రమణ్యం, అతని చెల్లెలు శైలజ కస్ట జులై 28 వ తేదీ ఒక డ్యూయెట్టు పాడారు. ఏ. వి. యం. "సి" థియేటర్లో జరిగిన ఈ రికార్డింగ్ ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ వారి అయిదవ చిత్రానికి సంబంధించినది.

"ఏదో ఏదో ఎంతో చెప్పాలని
మనసంతా విప్పాలని, అంతే అంతే"

అంటూ బాలు, శైలజ పాడుతుంటే రికార్డింగ్ థియేటర్లో కూర్చున్న అందరి తనువులు అమితంగా ఊగసాగాయి. కారణం ఏమైవుంటుందనుకుంటున్నారు? మైమరపించే ట్యూన్ విన్పిస్తుంటే ఊరకుండాలని ఎవరి కన్పిస్తుంది? శైలజ గొంతు అచ్చు సుశీల గాత్రంలా ధ్వనించింది. విశేష మేమిటంటే ఈ పాటకు కూడా స్వరకర్త రమేష్‌నాయుడే.

పాట వినడం పూర్తయ్యాక రాఘవగార్ని చిత్ర వివరా లడిగాను. "ఆగష్టు 24 నుంచి షూటింగ్ చేయాలనుకుంటున్నాము, జులై ఆఖరికి పాటల పని పూర్తి చేయదలచుకుని. అందుకే రికార్డింగ్స్ వరుసగా పెట్టడం జరిగింది. సెప్టెంబర్‌కు చిత్రాన్ని పూర్తిచేయాలని ఆశిస్తున్నాము" అన్నారు "తాత – మనవడు" (ఏ బిగ్ హిట్) చిత్ర నిర్మాత రాఘవగారు.

రాఘవగారు చేసే ప్రతి పనిలో ప్రత్యేకత వుందని చెప్పేందుకు వీలుగా ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ వారి ఈ పంచమ చిత్రానికి తమిళ రచయిత గుహనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. గుహనాథన్‌కు తోడుగా జంధ్యాల (మాటలు), రమేష్‌నాయుడు (సంగీతం), సోమన్ (కెమెరా), బాలు (కూర్పు) పని చేస్తున్నారు. సత్యనారాయణ, చంద్రమోహన్, గుమ్మడి, విజయనిర్మల, లత, ప్రవీణ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.





'కరుణామయుడు'లో వెన్నిరాడై నిర్మల

వెల్ డన్ రాజా!

వెల్ డన్ రాజా! అంటూ యిటీవల రెబల్‌స్టార్ కృష్ణంరాజుగార్ని చాలామంది అభినందించడం నా చెవిన పడింది. విషయం చెప్పకుండా ''వెల్ డన్ అనేసి వూరుకుంటున్నారేమిటి'' అనే సందేహం వచ్చింది నాకు. నా సంశయాన్ని హీరోగారి ముందుంచాను. హీరోగారు నవ్వుతూ ''అదా!'' అందులో సస్పెన్స్ ఏమీ లేదండి. మా ''అమరదీపం'' చిత్రం రష్ చూచారట. అందులో నా పాత్ర వారికి నచ్చిందట. అందుకే ఈ కాంప్లిమెంట్ అన్నారు.

జీవితాన్ని ఎంతో హాపీగా, జాలీగా గడిపే ఒకానొక శ్రీమంతుడు, ఒకానొక స్త్రీ నేర్పిన పాఠంవల్ల పూర్తిగా మారిపోయి మరొకరు చెయ్యలేని త్యాగాలను చెయ్యడానికి సిద్ధపడ్తాడు. ఇచ్చిన మాట కోసం ఒక ప్రక్క, రక్తసంబంధం కోసం మరొక్రపక్క, తాను నిరపరాధి అని నిరూపించుకునేందుకోసం వేరొక్రపక్క శతవిధాల ప్రయత్నిస్తూ, అడుగడుగునా నిందలను, నిష్ఠూరాలను ఎదుర్కొంటూ, తన విశాల హృదయంలో వాటిని బంధించి, బంధం, బంధుత్వం, బాధ్యత అనే మూడింటిమీదే తన దృష్టిని కేంద్రీకరించి, తన జీవితాన్ని త్యాగం చేసిన పుణ్యమూర్తిగా, పెద్దమనిషిగా కృష్ణంరాజు నటన పరాకాష్ఠనందుకుంది. పైకి నిబ్బరంగా కన్పిస్తూ, లోలోపల అగ్నిపర్వతాన్ని భరిస్తూ కన్పించే ఉదాత్త హృదయుడిగా కృష్ణంరాజు ప్రదర్శించిన నటన పదుగురి ప్రశంసలకు పాత్రమౌతుంది. రెబల్‌స్టార్ జీవితంలో కన్నప్పలాగే యిదొక మరపురాని పాత్రగా నిల్చిపోతుంది.

''అమరదీపం'' చిత్రం అన్ని హంగులు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమౌతూంది. మురళీమోహన్, సత్యనారాయణ (గెస్ట్), ప్రభాకర రెడ్డి, సారథి, సాక్షి రంగారావు, మాడా, జయసుధ, జయమాలిని, మాధవి, రమాప్రభ, ఝాన్సీ తదితర ముఖ్య పాత్రలను పోషించిన ఈ వర్ణచిత్రానికి కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వన్నె తెచ్చింది. వి. యస్. ఆర్. స్వామి కెమెరా, జంధ్యాల మాటలు, భాస్కరరాజు కళ, రామచంద్రయ్య కూర్పు, సమకూరుస్తున్న ఈ చిత్రానికి జయకృష్ణ నిర్వహణ. హీరో కృష్ణంరాజుగారి సమర్పణలో యు. వి. సూర్యనారాయణరాజుగారు నిర్మిస్తున్న గోపీకృష్ణా మూవీస్‌వారి తృతీయ కానుకే ''అమరదీపం''. ఈ చిత్రంలోని పాటలను ఆత్రేయ, ఆరుద్ర, వేటూరి సుందరామ్మూర్తి వ్రాసారు.

చిట్టెమ్మకు రమేష్ గసమయ బాణి

దాసరి నారాయణరావుగారి దర్శకత్వంలో 20 రోజుల్లో పూర్తయిన ''చిల్లరకొట్టు చిట్టెమ్మ'' చిత్రంలో ''సుక్కల్లో పెదసుక్క సందమామా, ఎన్నెలకే ఎలుగమ్మ ఎన్నెలమ్మా! ఆ సందమామకు, ఆ ఎన్నెలమ్మకు సల్లని గోదారి ఒడిలో పెళ్లమ్మ! ముత్యాల జల్లమ్మ'' అనే పాటకు సంగీత దర్శకుడు రమేష్‌నాయుడు పసందైన రాగాన్ని కూర్చారు. మురళీమోహన్, ఉషాచౌదరిలకు పెండ్లి జరిగే సందర్భంలో వారిద్దరిని సల్లగా చూడమని ఆ భగవంతుడ్ని వేడుకుంటూ, పై అనునయ గీతాన్ని పాడుతుంది



'తరం మారింది'లో శ్రీధర్, పల్లవి

జయచిత్ర (చిట్టెమ్మ). చిట్టెమ్మ (జయచిత్ర) దత్తుడు (మురళీమోహన్) ప్రేమించుకున్నా, విధి ఆడిన వింత నాటకంలో వారి ప్రేమ మాసిపోయింది. దత్తుడికి మరొకరితో పెండ్లి జరిగింది. చిట్టెమ్మ తన అక్కయ్య మొగుడినే కట్టుకోవల్సిన విషమ స్థితి వస్తుంది.

లక్ష్మీజ్యోతి ఫిలిమ్స్ బ్యానరుపై ఆర్.యస్. రాజుగారు నిర్మించిన ఈ రంగుల చిత్రం ఎదుర్లంక, యానాం, ముదమండ్ల, పొడూరు మున్నగు ప్రదేశాల్లో పూర్తిచేయబడింది. దాసరి నారాయణరావుగారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వం సమకూర్చిన ఈ చిత్రానికి దాసం గోపాలకృష్ణ కథ, మాటలను, కె. యస్. మణి కెమెరాను, రమేష్ నాయుడు సంగీతాన్ని, భాస్కరరాజు కళను, జి. జి. కృష్ణారావు కూర్పును, దుర్గా నాగేశ్వరరావు కో–డైరెక్షన్ను, కోడి రామకృష్ణ, నందం హరిశ్చంద్రరావు సహకార దర్శకత్వమును నిర్వహించారు. ఆగస్టు మొదటి వారంలో రీ–రికార్డింగ్ జరిపి, నెలాఖరుకి ఫస్ట్‌ప్రింట్ రెడీ చేయదలచుకున్నట్టు నిర్మాత రాజుగారు తెలియచేసారు.

'మల్లెపువ్వు'లో శోభన్, జయసుధ



శోభన వెరిగుడ్

లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ రంగుల్లో నిర్మిస్తున్న నవరస చిత్రం జులై షెడ్యూలు పూర్తయ్యేసరికి, సగాన్ని పూర్తి చేసుకుంది.

నవరసభరితమైన కొడుకు పాత్రను, కరుణరసపూరితమైన తండ్రి పాత్రను... శోభన్‌బాబు ఎంతో గొప్పగా పోషిస్తున్న విజాన్ని,

సినిమా

రషన్ తెలిపింది. రెండు పాత్రలకు గల వైవిధ్యాన్ని, శోభన్ తన విశిష్ట నటనా ప్రమాణంతో రక్తికట్టిస్తున్నారు.

దర్శకుడు లాల్‌గారు, తన ప్రజ్ఞాప్రాభవాలను, దీక్షాదక్షతలను, శ్రద్ధాసక్తులను ఈ చిత్రానికని వినియోగిస్తూ, హిట చిత్రం కావడానికి కృషి చేస్తున్నారు.

నిర్మాత అనురాధాదేవిగారికి ఈ కొత్త చిత్రం ధనలాభాన్ని ఆర్జించిపెట్టగలదన్న నమ్మకం అందరికీ ఏర్పడింది. శోభన్, జయచిత్ర, దీప, సత్యనారాయణ, గుమ్మడి, విజయకుమార్, స్వప్న ముఖ్య పాత్రధారులు.





'చైలాబాబు'లో రాజేష్, జీనత్ అమన్‌లు

ఆగస్టుకు రెడీ దొంగలకు దొంగ

పి. బాబ్జీ, జి. సాంబశివరావు త్రిమూర్తి ప్రొడక్షన్స్ బ్యానరుపై నిర్మిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ "దొంగలకు దొంగ" ఆగస్టుకంతా రెడీ అవుతుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మొత్తం ఏడు పాటలున్నాయి. ఇప్పటికి మూడు పాటలు రికార్డ్ చేయడంతోబాటు చిత్రీకరించడం కూడా పూర్తయింది. ఆగస్టులో జరిగే షెడ్యూల్లో మిగతా పాటల చిత్రీకరణ పూర్తవుతుంది.

నాచురల్ స్టార్ హీరో కృష్ణ టైటిల్ పాత్రను పోషిస్తున్న ఈ వర్ణచిత్రానికి భమిడిపాటి (మాటలు), సత్యం (సంగీతం), పుష్పాల గోపీకృష్ణ (కెమెరా), ఎన్. యస్. ప్రకాశం వెంకటరత్నం (కూర్పు), కృష్ణారావు (కళ) తెరవెనుక అలంకారికులు.

స్టంట్ చిత్రాల మాష్టర్ కె. యస్. ఆర్. దాస్ దర్శకత్వంలో రూపురేఖలు దిద్దుకునే ఈ రంగుల చిత్రంలో జయప్రద, మోహన్‌బాబు, జయమాలిని, ప్రభాకరరెడ్డి, నాగభూషణం, పద్మనాభం, అల్లు రామలింగయ్య, జయమోహన్, పండరీబాయి, రావి కొండలరావు, పి. జె. శర్మ, జగ్గారావు, భీమరాజు, మిష్టర్ మద్రాస్ రామకృష్ణ ముఖ్య తారాగణం.

ఛేంబర్‌కు రాజుగారి ఎంపిక

దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి, క్రొత్త సంవత్సరానికి శ్రీ డి. వి. ఎస్. రాజును అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఆయన ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యాలను, అందరూ ఎదురుచూస్తున్నారు.

ప్రేక్షకులకు మంచి చిత్రాలను యిచ్చే కొద్ది సంస్థలలో డి. వి. ఎస్. రాజుగారి సంస్థ ఒకటి. ఆ సంస్థనుండి వచ్చిన చిత్రాలలో ఎనభై శాతం ప్రజాదరణకు పాత్రమయ్యాయి.

ప్రస్తుతం రోజా కథా చర్చ జరుగుతున్నదని, రాజుగారు వెల్లడిచేస్తూ, నవంబర్ నుంచి మార్చి వరకు షెడ్యూల్సు వేసినట్టు తెలిపారు.

డి. వి. ఎస్. రాజుగారి 'నవంబర్...టు... మార్చి' వర్ణ చిత్రానికి కె. విశ్వనాథ్ దర్శకుడు. వేల్యూబుల్ విశ్వనాథ్‌గారి దర్శకత్వంలో రూపొందనున్న రాజుగారి చిత్రంలో శోభన్ ... జయసుధ ... సత్యనారాయణ ముఖ్య పాత్రలను పోషించగలరని తెలిసింది.

ప్రేక్షకులు కోరే మానసోల్లాసాన్ని, శ్రోతలు ఆశించే మధుర సంగీతాన్ని, బలాన్ని యిచ్చే పటిష్టమైన కథను దృష్టిలో పెట్టుకుని, అన్నీ వుండగల మంచి చిత్రాన్ని నిర్మించగలనని రాజుగారు పాఠకులకు తెలపమన్నారు.

మున్ముందు 24 ప్రింట్లు విడుదల చెయ్యడమే అందరికీ ఆరోగ్యకరమైనదని, రాజుగారు చెప్పారు. అప్పుడే చిత్రానికి రన్ రావడానికి కూడా ఆస్కారం వుంటుంది, అన్నారాయన.

చిత్ర పరిశ్రమపట్ల, ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

— శ్రీనివాస్

'మల్లెపువ్వు'లో శోభన్‌బాబు, జయసుధ

'ఇంద్ర ధనుస్సు'లో కృష్ణ, శారద







రావిశెట్టి రామారావు

గూటిలోని గువ్వలు

చలికాలం. మంచుపొర దట్టంగా పట్టివుంది. అప్పుడే పుదయించే సూర్యుడు ఆ పొగమంచు లోంచి పొడుచుకొస్తున్నట్లుగా కనిపిస్తున్నాడు.

పెరట్లోకి వచ్చి చూశాను. ఎదురుగా వేపచెట్టు తొర్ర కనిపించింది. ఆ తొర్రలో నీరెండ పడ్డచోట మగ గువ్వ రెక్కలు ముడుచుక్కూర్చుంది లోపలనుంచి ఆడగువ్వ వచ్చిన జాడ కనబడలేదు. అదింకా తొర్రలోనే వుంది.

పక్కింటి పైడమ్మ గొంతు కర్ణ కఠోరంగా వినబడుతోంది. ఈ పైడమ్మకి తెల్లారితే పరగడుపు కాబోలు. పరగడుపునే మొగుడిపై తిట్లకి లంకించుకుంది.

''ఏవమ్మో! పైడమ్మో! ఈ రోజుకి నీ రేడియో కాస్త ఆపేస్తావా? శుభమా అని ఇంటిలో దిగుతున్నాం. చుట్టాలూ — పక్కాలూ అంతా వచ్చివున్నారు. అందరూ వింటే నవ్వుతారు. కాస్త రభస చేయకుండా వుండవమ్మా తల్లీ!'' కొత్తగా ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేసుకుంటున్న రామంగారు వార్నింగిచ్చారు.

''ఇది నా యిల్లు. నా యింట్లో లక్ష్మా తొంబై అనుకుంటాను, కాదంటానికి నీకేం అధికారం వుందయ్యా!'' ఆ మాటలు ఆయన చెవిలో పడ్డాయో లేదోగాని, నా చెవిని మాత్రం పడ్డాయి.

''అలా పేలే లంజఖానా! మొన్న జబ్బ విరగ్గొట్టి హాస్పటల్‌కి పంపించానుగాని, ఈసారి తలకాయ బద్దలుగొట్టి నేనే నేరుగా జైలు కెళ్లిపోతాను. దాంతో ఈ యింటి పీడా పోతది.'' ఇంటి వసారాలో పడుతున్న ఎండపొడలో చుట్ట కాల్చుకుంటూ అంటున్నాడు డాక్టరు.

చెప్పడం మరిచాను. ఆయన డాక్టరంటే పట్టా పుచ్చుకుని ప్రాక్టీసు పెట్టిన డాక్టరు కాదు. ఆయన అసలు పేరేమిటో ఎవరికీ సరిగ్గా తెలీదు. అప్పుడప్పుడూ నాటు వైద్యం చేస్తుంటాడు. అందుకు అందరూ డాక్టరుగారని పిలుస్తారు. బుర్రలో పురుగు సరిగ్గా వుంటే పైడమ్మ కూడా అంటుంది. ''మా డాక్టరంటే ఏమిటనుకున్నారూ...'' అని.

వీళ్ళిద్దరి కాంబినేషన్ చూస్తుంటే అప్పుడప్పుడూ — నాకొక సినిమా పాట గుర్తుకొస్తుంటుంది. అదేమిటంటే :

''ఏడూ కొండలవాడా! వెంకటేశా! అయ్యో ఎంత పనీ చేశావు తిరుమలేశా! చెట్టుమీది కాయనూ, సముద్రంలో వుప్పునూ, కలిపినట్టే కలిపావూ శ్రీనివాసా!...''

* * *

పైడమ్మ, డాక్టరు పెళ్లి చేసుకున్న దంపతులు కాదు. పెళ్లి మొగుడికి విషం పెట్టి డాక్టరుతో లేచివచ్చేసిందని పైడమ్మని అంటుంటారు. ఏది ఏమైనా లోగుట్టు పెరుమాళ్ళకెరుక. డాక్టరుకి పైడమ్మకి మధ్య వయోభేదం చాలా వుంటుంది. పైడమ్మలో యవ్వనపు బిగువు ఇంకా తగ్గిపోలేదు. పైగ సినిమాలో సైడ్ హీరోయిన్‌లా వుంటుంది. ఆమె నోరు మాత్రం బావుండదు. డాక్టరు అరవై యేళ్ళు పైబడ్డ వ్యక్తి. నల్లగా నాపరాయిలా వుంటాడు. బట్టతల, వరిబీజం. ఇటువంటాయనలో ఆమె ఏమి చూసి వరించి వచ్చిందో...

మొదట్లో అందరూ అనుకుంటుంటే విన్నాను. డాక్టరు బంగారం తయార్లు చేస్తాడని, మూఢ ప్రజలూ — మూఢ నమ్మకాలూను. నేను యిప్పటికీ నమ్మలేదు... వేమన అంతటివాడే ఒకరు బంగారం కోరితే మట్టికుండను చేసిచ్చి బజారులో అమ్ముకో బంగారం అవుతుందన్నాడట.

మొదట్లో ఏణ్ణర్థంపాటు వారి దాంపత్య జీవితం బాగానే సాగింది. ఆ వీధిలో కారుచౌకగా ఒక ప్లాటు కొనుక్కొని పెంకుటిల్లు కట్టించుకున్నారు. మొగుడి దగ్గరనుంచి తెచ్చుకున్న నగలు పెట్టుకుని అప్పుడప్పుడూ పైడమ్మ పెళ్లికూతురులా తిరిగేది. కొంత కాలం గడిచేసరికి ఎందుకో ఆమెలో జుగుప్స, నిరాశ ఏర్పడ్డాయి. ఒంటిమీది నగలు ఒక్కొక్కటి తాకట్టులోనికెళ్ళడం మొదలెట్టాయి.

ఇంతకుముందు మూనె — తెలగపిండి అమ్మడంలో పైడమ్మదే పైచేయి అని ప్రతీతి. పైడమ్మ నెత్తికి మళ్లీ గంపొచ్చింది. ఈసారి వ్యాపారం బాగానే చేసి లాభాలు గుంజసాగింది. డాక్టరు చేసే పనిలేక పల్లెలంటవే వెళ్లి నువ్వులు ఖరీదు చేసేవాడు. ఇంటి పనీ — వంట పనీ కూడా ఆయనదే.

పైడమ్మ కష్టపడి సంపాదిస్తుంటే, డాక్టరు కూర్చుని ఒళ్ళు కందకుండా తింటున్నాడని కొందరు కిట్టనివాళ్ళు కడుపొంగు తీరక అనేవాళ్ళు. జనవాక్యం నిజమన్నట్టుగానే వాళ్ళిద్దరూ సరిపంక్తిని కూర్చుని సుష్టుగ భోంచేసేవారు. పిల్లా—పీచు లేనివారు. వాళ్ళ అనురాగం ఆనందం చూస్తుంటే నాకు వేపచెట్టు తొర్రలోని గువ్వల జంట గుర్తుకొచ్చేది. అంతే. మూడు సంధ్యలూ కులుకుతూ, కేరుతూ

ఒకథాన్నొకట ముక్కుత పొడుచుకుంటూ — ఆహారాన్ని తెచ్చుకుని పంచుకుతింటూ దర్శన మిచ్చేవి. రోజూ ఆ గువ్వల్ని స్టడీ చేయడం నాకొక అలవాటైపోయింది. రోజులు దొర్లుతున్నాయి.

* * *

డబ్బు పాపిష్టిది. అది మనిషిని కోతిలా చిందులు వేయిస్తుంది. వ్యాపారం మీద వచ్చిన డబ్బుతో వడ్డీ వ్యాపారం మొదలెట్టింది పైడమ్మ. డాక్టరు పద్దులూ — పత్రాల గొడవ చూసుకునే వాడు. తాకట్లు బాపతులూ — నోటు బాపతులు వచ్చినప్పుడల్లా నా దగ్గరికి వచ్చి రాయించుకునే వాడు డాక్టరు. అప్పుడప్పుడూ సాక్షి సంతకాలు నావే పడేవి. పైడమ్మ నూనె గానుగ పిండి కాస్త అగలాగ యిస్తూ నా భార్యను మచ్చిక చేసుకుంది. మొగుడికి తెలియకుండా యితరులకిచ్చే డబ్బు, దస్కం తాలూకు చిట్టాలు నా భార్యచేత రాయించుకునేది. వడ్డీలు లెక్క కట్టించుకునేది. నేను చూసీ చూడనట్లుగా వుండేవాణ్ణి.

డబ్బు విషయంలో పైడమ్మకి — డాక్టరుకీ మనస్పర్ధలొచ్చాయి. ఒకరిమీద ఒకరికి అనుమానం పెరిగింది. పెట్టెలో పెట్టిన డబ్బు కనిపించలేదని డాక్టర్ని పైడమ్మ వీధిన పెట్టేది. మాటా — మాటా పెరిగి యిద్దరూ కొట్టుకునేవారు, తిట్టుకునేవారు. కొట్లాటలో పైడమ్మ దే పైచేయి. మీది మీదికొచ్చి డాక్టరు క్రాపింగ్ (అఫ్‌కోర్సు పుంజుడు వెంట్రుకలే ననుకోండి) పట్టుకునేది.

ఇంచుమించు డబ్బూ — దస్కమంతా పైడమ్మ హేండ్ ఓవర్‌లోనే వుండేది ఇల్లు మాత్రం డాక్టరు పేరున వుంది. ఆ యిల్లుకూడా తన పేరునే పెట్టమని గొడవపెట్టేది. అదంతా తన కష్టార్జితమే. డాక్టరుకి నయాపైసా సంపాదించడం రాదనేది. అదీ ఒక విధంగా నిజమే. డాక్టరు బంగారం సింగారం చేయడం అంతా వట్టిది.

ఎన్ని స్పర్ధలున్నా, ఎంత కాదనుకున్నా. విభిన్న మనస్తత్వాల్ని ఒక గూటి కిందకు చేర్చేది జీవితం. అది మానవుల అభిమతం కాకపోయినా అవసరం. అందుకే ఎంత కొట్టుకున్నా ఎంత తిట్టుకున్నా వాళ్ళిద్దరి మాట ఒక్కటే. డాక్టరు వేదాంతధోరణి మనిషి. అందుకే తెగేవరకూ లాగేవాడు కాదు. పైడమ్మ వేడిమీద ఎంత నోరు పారేసుకుంటున్నా తను మాత్రం చెవి పారేసేవాడు కాదు. భిన్నత్వంలో ఏకత్వం అంటే వారిదే.

సహనానికి కూడా ఒక హద్దుంటుందేమో ? ఒక రోజున పెట్లో పెట్టిన రెండొందలు కనిపించ లేదని కిందా — మీదా డాక్టర్ని తిట్టుకుంటుంది పైడమ్మ.

''చిల్లర బాకీలకు ఓ నూటయాభై జమ చేసి, మిగతా యాభై పెట్టి పంచెలసాపు, లాల్చీలు తీసుకున్నాను. ఎందుకలా వురోసుకు నస్తావూ'' అన్నాడు డాక్టరు.

''నాతో చెప్పకుండా ఎందుకు పెట్లో డబ్బు బాబు కష్టపడిందనుకున్నావా ? నీ ఇష్టానారంగా ఖర్చు పెట్టుకొడానికి'' చిందులు వేసింది పైడమ్మ.

''అబ్బా ! వూరుకోవే ! నీచేత్తో నువ్వు బాకీలు తీర్చవు. బట్టలు కొనవు. వున్న రెండు జతలూ చిరిగిపోయినయ్. అందుకే డబ్బు వాడేసేను.'' సర్ది చెప్పాడు డాక్టరు.

అయినా పైడమ్మ వూరుకోలేదు. సరికదా పుడుక్కుంది. యిద్దరి మధ్యా వాదన పెరిగింది. పైడమ్మ కర్ర తీసుకుని డాక్టర్ని కొట్టింది. డాక్టరు మొదట సహించి వూరుకున్నాడు. పైడమ్మ కోపం చల్లారలేదు. మళ్ళీ రెచ్చిపోయి వచ్చి కర్రెత్తింది. ఆడదానికే అంత పౌరుషం వుంటే మగాడికి మాత్రం వుండదూ ! పైడమ్మ చేతిలోని కర్ర లాక్కొని నెత్తిమీద బలంగా బాదాడు డాక్టరు. ఆ దెబ్బతో మొదలు నరికిన మానులా పైడమ్మ నేలమీద పడిపోయింది. తల కాయ పగిలి నెత్తురు ఏకధారగా కారసాగింది. స్పృహ తప్పింది.

డాక్టరుకి కంగారు పుట్టుకొచ్చింది. ఆ వీధి లోని జనం చుట్టూ మూగారు. తలకొకరు డాక్టర్ని దుయ్యబట్టారు. ఆయన వాళ్ళ మాటలు ఖాతరు చేయలేదు. నలుగుర్ని సాయం పట్టమని పైడమ్మని నవిట్లో వేశాడు. నెత్తురు తుడిచి ఏదో మందువేసి కట్టు కట్టాడు. అయినా నెత్తురు కట్టడలేదు. రిక్షా పిలిపించి పైడమ్మని హాస్పిటల్లో చేర్చాడు. గవర్నమెంటు డాక్టరు కుట్లు కుట్టి — కట్టు కట్టి ఇంజక్షన్ యిచ్చాడు వెంటనే. అప్పటికి డాక్టరు మనసు స్థిమితి పడింది. నన్ను చూసి గండం గడిచిందండి ప్రసాదు బాబు అన్నాడు.

వారం రోజులు పైడమ్మ హాస్పిటల్‌లోనే వుంది. మూడు పూటలా కాఫీలు, భోజనాలు పట్టుకెళ్ళి అందించేవాడు డాక్టరు.

పైడమ్మను కొట్టినందుకు తర్వాత చాలా బాధ పడ్డాడు డాక్టరు.

''పైడమ్మని చేతులారా చంపేసుకుందును— ఏ దేవుడు రక్షించాడోగాని, పైడమ్మ ప్రాణాలు దక్కినయ్. ఇంకెప్పుడూ దాని ఒంటిమీద చెయ్యి చేసుకోను'' రెండ్రోజులకి పైడమ్మని డిశ్చార్జి చేస్తారనగా అన్నాడు డాక్టరు.

గడచిన కాలంలో పైడమ్మని విడిచిపెట్టి క్షణం వుండలేదాయన. ఆ కాస్త వియోగానికి కొండంత బాధ పడ్డాడు. నిద్రా హారాలు మాని మనిషి చిక్కిపోయాడు.

''పైడమ్మను కొట్టి యిప్పుడెందుకు బాధ పడుతున్నారు. ఆ మనిషికి తగిన శాస్తి చేశారు కదా'' అన్నాను.

''అలా అనకండి ప్రసాదుబాబూ ! అదంటే నాకు పంచ ప్రాణాలు. పైడమ్మ చాలా మంచిదే నండీ ! ఎవరో గిట్టనివాళ్ళు మప్పుతున్నారు. దాంతో దాని బుద్ధి మారిపోతోంది. అది ఫలానా వాడితో చీకట్లో మాట్లాడుతుందని, ఫలానా మనిషికి డబ్బు పెడుతుందని... ఇలా... ఎందరో ఎన్నో చెప్పి చూశారు. అయినా నేను ఖాతరు చేయలేదు ఎవరి మాటా. వాళ్ళు చెప్పింది నిజమే. అందుక చూసి చూడనట్లు వూరుకుంటు వచ్చాను. నాకెవరున్నారు. దాని ఆనందానికి నేనే అడ్డు రాలేదు. అయినా అది కలుపుకుపోలే పోతుంది. మాటాడితే యిదంతా తనే గడిం పెట్టిందట. నేను పొదుపుచేసి అమర్చిపెట్టబట్టే కదా అది వీధిలో అమ్మకు రాగలుగుతుంది వచ్చిందానికే కష్టమూ తెలియకుండా వండి పెడుతున్నాను. నాలో జవ తగ్గిపోతోంది. బతికి నన్నాళ్ళు ఏదో గుట్టుగా యీ ఘటం దాని చేతులమీదగా వెళ్ళిపోవాలని నా కోరిక'' అంటూ కంటతడి పెట్టుకున్నాడు.

అతని గుండెల్లో గూడుకట్టుకున్న బాధను నేనర్థం చేసుకోగలిగాను. పైడమ్మే అర్థం చేసుకోలేక పోయింది. డాక్టరు సర్టిఫికేటు తీసుకుని పోలీసు రిపోర్టు యిచ్చింది.

పోలీసులొచ్చి డాక్టర్ని పిలుచు కెళ్ళారు. ఆ క్షణంలో నేనుండబట్టి, నేనూ డాక్టరు వెనుక వెళ్ళాను. పోలీసు స్టేషన్‌లో పైడమ్మ కూర్చుని వుంది. యస్సైతో ఏవో చెపుతోంది.

సబ్—ఇన్స్పెక్టరు డాక్టర్ని చాలా ప్రశ్నలు వేశాడు. అన్నింటికీ ఆయన సమాధానం చెప్పకొచ్చాడు.

పోలీసువాళ్ళ పర్మిషన్ తీసుకుని పైడమ్మని పక్కకి తీసుకెళ్ళాను.

''ఎందుకొచ్చిన గొడవ. కోర్టులంట తిరగడమంటే మాటలుకాదు. అనవసరంగా ప్లీడర్ని మేపడమెందుకు. పోలీసోళ్ళు యిప్పటికి తిన్నది చాలు. రాజీపడిపో. డాక్టరుచేత యికముందు యిలా జరక్కుండా పూచీ రాయించి యిస్తాను కావలిస్తే'' అన్నాను.

పైడమ్మ ఏ కళనుందో ఒప్పుకుంది.

ఇటుపై ఎప్పుడూ పైడమ్మమీద ఎటువంటి అఘాయిత్యం జరిగినా అందుకు డాక్టరే బాధ్యుడు అనే సారాంశం గల రిపోర్టుమీద డాక్టరు సంతకం పెట్టాడు.

ఆనాటినుండి డాక్టరు జీవచ్ఛవం అయి పోయాడు. వంక దొరికిందని పైడమ్మ మరీ అలుసుగా చూడసాగింది. ఎన్ని డొంకతిరుగుళ్ళు తిరిగినా డాక్టరు కిమ్మనకుండా పడివున్నాడు.

* * *

ఆ రోజు తెల్లవారుజామున డాక్టరొచ్చి తలుపు తట్టాడు. పైడమ్మ ఎవడితోనో డబ్బు, దస్కం పట్టుకు లేచిపోయిందని నెత్తి నోరు బాదుకున్నాడు. అంతా అయిపోయిం తర్వాత యింక చేసేదేముంది. ఏవో రెండు వుపశమనం మాటలు చెప్పి ఆయన్ని వోదార్చి పంపేశాను. ఆ మాట విని నా భార్య బుగ్గమీద వేలేసుకుంది.

పెరట్లోకి వచ్చి చూశాను. గువ్వల జంట దర్శనమిచ్చాయి. మనుషులకంటే పక్షులే నయ మనిపించింది. ఆ గువ్వలు ఎంత దెబ్బలాడుకుంటున్నా ఒకే గూటిలో కలిసి మెలిసి వుంటున్నాయి. మరి మనుషులే యిలా రెక్కలు కట్టుకు ఎగిరిపోయేది !

ఒక కన్య చెప్పిన కథ

[23వ పేజీ తరువాయి]



ఉమాలక్ష్మీ కంబైన్స్ వారి
తొలి చిత్రంలో వాణిశ్రీ

ఎక్కువగానే వుందన్నాడు. కూతురు కాళ్లదగ్గర కూర్చొని భళ్లున ఏడ్చింది జానకమ్మ. ఆమె తల్లి (నిర్మల అమ్మమ్మ) నోరు మూసింది. "ఏడవకే! ఇప్పుడే యిలా పడుకుంది పిల్ల. డాక్టరు యిప్పుడే వెళ్లేరు. పొద్దున్నే వస్తారు..." అని చెప్పింది. అయినా ఆమె మెల్లిగా ఏడవటం మానలేదు.

ఏడ్చింది ఆమె ఒక్కర్తేనా? అందరం ఏడ్చేం. నా కళ్లనించి ధారగా కన్నీరు కారుతూనే వుంది. ఈ మూఢులందరూ కలిసి నిర్మలని ఈ స్థితికి తెచ్చేరు. నాకు నిర్మల అనే మాటలు గుర్తుకొచ్చేయి — "అనసూయా ... ఈ పంజరం వదిలి మరో పంజరంలోకి నేను పోతానే. ఇక్కడ మరి వుండలేను!" ఆరోజున ఆమె తల్లితో అన్న మాటలు: "ఎందుకమ్మా నేను బతకడం? అన్నం తినడానికా? బతుకంతా ఒకరి మెడకి గుదిబండలా వుండడానికా? ఎక్కడే పడుండ మన్నావ్ చావుకోసం రోజులు లెక్కపెడుతూ?"

రామకృష్ణకేసి చూసేను — అతను నిర్మల మంచం ముందు చతికిలపడ్డాడు. ఆమె చేతిని అతడు పట్టుకొని శరీరపు వేడి చూసినప్పుడు ఎవ్వరూ అభ్యంతరపెట్టలేదు; ఇప్పుడు నిర్మల ఒక రోగి — ఆమె జ్వరం ఎలావుందో ఎవరన్నా చూడొచ్చు. రామకృష్ణనీ, అతడి మనసులోని బాధనీ ఎవరు గమనిస్తున్నారు కనక? రామకృష్ణ ఏడుస్తున్నాడా? లేదు — ఆమెయొక్క మూసుకున్న కనురెప్పలకేసి తదేకంగా చూస్తున్నాడు మనసులోనే ఆమెతో మాట్లాడుతూ.

ఒక పావుగంట అందరం ఆ గదిలో గడిపేక నిర్మల తాతగారన్నారు ... "అమ్మా! మీరందరూ వెనక గదిలో పడుకోండి. ఏదో నిద్రపట్టింది దానికి. మీరొచ్చేవరకూ ఏవో సంధిమాటలే..."

రామకృష్ణ మాత్రం లేవలేదు. అక్కడే నేలమీద మఠంవేసుక కూర్చున్నాడు.

నిర్మల తల్లికూడా అక్కడే కూర్చుంది. ఇంతమంది ఆ గదిలో వుండడం రోగికి మంచిది కాదని నేనూ, వదినా, దుర్గమ్మా, బయటకి వచ్చేసేం. ముసలాయన మాకొక గది చూపించేడు. ఆ గదిలో నేలమీద వరసగా పరుపులు పరిచి వున్నాయి. మరొకరి పరుపులమీద పడుకోవడం నాకిష్టం వుండదు. అక్కడే ఈతచాపలుంటే వేసుకొని, పంచులు తలకింద పెట్టుకొని పడుకున్నాం.

తలుపులు గడవేసి వచ్చి కనకదుర్గ మెల్లిగా అంది — "పిల్లని చంపేసేరే అనసూయా! వీళ్ల చాదస్తాలు మండిపోనూ!"

"అదేమిటి పిన్నీ అలా అంటావు? నిర్మల ఆరోగ్యం తప్పకుండా కోలుకుంటుంది..."

"కోలుకోవాలనే దేవుణ్ణి ప్రార్థిస్తున్నానమ్మా. ప్రాణంతో అస్థిపంజరం మిగిలిందే — ఖైదులో పెట్టినట్టు పెట్టేసి, తిండి, నీళ్లూ ఇవ్వకుండా కట్టిపడేసేరంటావా?"

"అదే మానేసివుంటుంది పిన్నీ తనకితాను— దాని పంతమే దానిది."

నిర్మల గురించే మాట్లాడుకుంటూ యిలా కళ్లు మూసేమోలేదో, రామకృష్ణ తలుపుతట్టి మమ్మల్ని లేపేడు. తలుపు తియ్యగా లోనికొచ్చి తలుపు వేసేడు. తాగినవాడి కళ్లలా ఎర్రగా వున్నాయి అతని కళ్లు.

"ఏం కృష్ణా... ఏమయింది?" పిన్ని అడిగింది —

రామకృష్ణ వచ్చి కూర్చున్నాడు... "ఇంకా పడుకోనేవుంది..."

"నువ్విలా ఆ పరుపుమీద పడుకో బాబూ" అంది దుర్గపిన్ని —

"నిద్దరోయినట్టే వుందండీ నా బతుకు! ఒక సంగతి అడుగుదామని వచ్చేను. నిర్మల మేలుకున్నాక మనల్ని చూస్తుంది — దాంతో దానికి కొంత ధైర్యం, బలం వస్తాయి—కోలుకుంటుంది. కాని, దానిని మళ్లా ఈ కటకటాల వెనక వుంచేస్తారేమో అన్న అనుమానం వుండిపోతుంది— ఆ అనుమానం పోవాలి దానికి..." మెల్లిగా చెప్పేడు —

"ఎలా పోతుందా అనుమానం?"

"ఆ మనోవ్యాధి పోగొట్టాలి — అది కోరుకుంటున్నది దానికివ్వాలి..."

"ఏం యివ్వాలి బాబూ?"

"నేను దాని మెడచుట్టూ ఒక పసుపుతాడు కట్టాలి — అదే దాని కోరిక — అందుకే అది కలవరిస్తోంది. నాకు దాని మనసు తెలుసు — చిన్నతనంలో చెట్టుమీద మీదకెక్కడో జాంపండు కోసేది — అది తెచ్చి తనకిచ్చేవరకూ నా ప్రాణా లుంచేదికాదు...! అదంతేనండీ!"

"వాళ్లొప్పుకుంటారా?" వదిన అడిగింది —

"ఎందుకొప్పుకోరే — వుండు... నే వెళ్లి వాళ్లతో మాటాడివస్తాను —" దుర్గపిన్ని అంది.

"ఒద్దు — వాళ్లతో మాట్లాడొద్దు — అది కోరినది మనం చేద్దాం — దారం పేని, దానికో పసుపుకొమ్ము కట్టగలరా?" అని అడిగేడు —

"అంత శ్రమ ఎందుకు — నా మంగళసూత్రం వుంది బాబూ — నేను పసుపుతాడు తరవాత వేసుకుంటాలే — అందులో ఒక తాళి అలివేణికి వెళ్లింది... ఒకటి నిర్మలకి వెళ్లనీ..." అంటూ మెడలోని తాళిని తీసింది పిన్ని —

ఇంత నిస్వార్థం, ఈమెకి ఏ దేవుడిచ్చేడో నాకు ఆశ్చర్యంవేస్తూ వుంటుంది. ఇటువంటి ఆడది ఎక్కడా లేదు — ఎప్పుడూ చూడబోము అనిపించిందా క్షణం —

"అది మీ దగ్గరే వుండనీండి — అది మేల్కొగానే యివ్వండి, కడతాను." ఆ మాటలని రామకృష్ణ వెళ్లిపోయేడు — యిది అనుకోని కొత్త పరిణామం. "వాళ్లు గొడవచేస్తే?"

"చేస్తే చెయ్యనిద్దూ. మనల్ని అది ఎందుకు పిలిపించిందో ఆ పని చెయ్యడం మన బాధ్యత..." అని పిన్ని చెప్పింది.

ఇంతలో తెల్లవారింది — అందరం ముఖాలు కడుక్కున్నాం — నిర్మల యింకా కళ్లు మూసుకొనే వుంది — జ్వరం అలానే వుంది — ఎవరో కాఫీ లందిస్తే తాగేం. రామకృష్ణ అక్కడే అలానే కూర్చున్నాడు — కాఫీ కూడా ముట్టలేదు.

ఏడు గంటలకి డాక్టరుగారొచ్చేరు — పరీక్ష చేసి "ఫరవాలేదింక —" అన్నారు. "నిద్ర పోతోంది... లేపకండి" అని అతడు అన్నాడో లేదో ఆ మాటలు వినిపించినట్టు నిర్మల మెల్లిగా కళ్లు విప్పింది — నాలుగువేపులా నీరసంగా చూసింది —

ఆమె కళ్లు తిప్పడమేమిటే, జానకమ్మ ఆమె దగ్గరగా వెళ్లి... "ఎలా వుందమ్మా?" అని అడిగింది, దుఃఖాన్ని ఆపుకుంటూ — నిర్మల తల్లి ముఖం చూసింది — ఆ చూపులలో తల్లి వచ్చినందుకు ఆనందం కనిపించలేదు నాకు.

రామకృష్ణ వెంటనే ఆమెకి అగపడలేదు వెంటనే కనిపిస్తే తట్టుకోలేదని భయపడ్డాడు నిర్మల కళ్లు ఎవరికోసమో వెతకడం గమనించి నేనూ, దుర్గపిన్నీ దగ్గరగా వెళ్లేం. మమ్మల్ని చూడగానే ఆమె కళ్లు ఆనందంతో మెరిసేయి ఆమె పెదవులు కదిలేయి. కాని నోటంట మాట రాలేదు.

[ఇంకా వుంది



నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే కమ్మని రుచితో
నూతనోత్సాహాన్ని
పొందండి.
నెస్‌కాఫే
NESTLÉ
NESCAFÉ
instant coffee
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛ
మైన కాఫీతో తయారయ్యే
ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ
ప్రపంచంలోకెల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ

శాంతి తీరం

(18వ పేజీ తరువాయి)

నవ్వుడు ఓరగా చూస్తూ కూర్చున్నాను. అప్పుడే స్నానంచేసి పౌడర్ అద్దుకున్నాడేమో... సువాసనలు ఆ వైపునుండి తేలి వస్తున్నాయి. మాటలమధ్యలో అతడు నవ్వుతూ వుంటే ముత్యాల పెట్టె మూత తీసినట్టుగావుంది. ఎర్రని గుప్పిళ్ళలోంచి మల్లెలు ఎగజల్లితే గుండెలనువచ్చి తాకి నట్టుగా గిలిగింతలుగా వుంది. మగవారి నవ్వులోకూడా ఇంత అందం, ఇంత ఆకర్షణ వుంటుందని అప్పుడే తెలుసుకున్నాను. కళ్ళు మరీ చిన్నవి! చిన్న కళ్ళలోలా పెద్దకళ్ళ లోంచి చూపులు అంత వాడిగా వుండవేమో నక్షత్రాల్లా మెరుస్తూ గుచ్చినట్లుగా, వాడిగా...!

కాసేపటికి లేచివచ్చాము. వచ్చేప్పుడు కూడా జయ ఆనంద్‌తో పోట్లాడింది, "ఇకమీద ఆదివారాలు నీవే రావాలి. నేను చచ్చినా రాను" అంటూ.

"రాకు. బ్రతికిపోతాను" గొణిగాడు ఆనంద్.

"ఏమిటి?"

"అబ్బే, రాకుండా వుండగలనా అంటున్నాను" అన్నాడు అమాయకంగా ముఖం పెట్టి.

"దట్స్ గుడ్" తీవిగా అంది.

మేం వచ్చేశాము. తర్వాత రెండు ఆదివారాలూ ఆనంద్ వచ్చాడని చెప్పింది జయ. మూడో ఆదివారం ఉదయం ఆనంద్ రానందుకు ఆ సాయంకాలం అతని గదికి వెళ్తూ మా యింటికి వచ్చి నన్నూ రమ్మంది. ఆ రోజు మా యింట్లో బంధువులు వచ్చి వున్నందున నాకు వీలుపడక రానన్నాను, ఆ తర్వాత క్వార్టర్లీ ఎగ్జామ్స్ తర్వాత దసరా శలవులిచ్చారు.

జయ వాళ్ళ వూరు వెళ్ళిపోయింది.

కాలేజీ రీ వోపన్ చేశాక వారానికిగానీ రాలేదు జయ. వస్తూ వస్తూ జ్వరాన్ని వెంటబెట్టుకు వచ్చింది.

"జ్వరంతో కాలేజీకి ఏం వస్తావు? వూరికి వెళ్ళి నాలుగు రోజులు రెస్ట్ తీసుకుని రా" అన్నాను దిగులుగా చూస్తూ.

"వారం రోజులు రెస్ట్ తీసుకునే వచ్చాను. ఇంకేం వెళ్తానులే" అంది.

వచ్చిన మూడవ రోజు... శనివారం జయకు జ్వరం తీవ్రంగా వుంది. మా యింటికి రమ్మంటే రానంది. చీకటిపడే దాకా వుండి యింటికి వచ్చేశాను. మర్నాడు ఆదివారం. పదిగంటలకు వెళ్ళాను హాస్టల్‌కు. జయకు జ్వరం అల్లాగే వుంది.

నన్ను చూడగానే "చూశావా వాడు రాలేదు" అంది.

"ఏవో పనులుండి రాకపోయివుంటాడులే బహుశా సాయంకాలం వస్తావని అనుకుని వుంటాడు" అన్నాను సర్దుబాటుగా.

"చూశావా జ్వరం? ఎలా వెళ్తాను? వెళ్ళినా ఇంత జ్వరంలో వెళ్ళినందుకు తంతాడు వెధవ" నవ్వింది జయ.

అన్నా చెల్లెళ్ళిద్దరూ తిట్టుకుంటారు, తన్నుకుంటారు. కాని ఒకరంటే ఒకరికి ప్రాణం—కాదు—ప్రాణాధికం. వాళ్ళిద్దర్నీ చూసినపుడంతా నాకూ అలాంటి ఓ అన్న వుంటే...? అనిపించేది. ఒక్కోసారి జయను చూసి అసూయకూడా పడేదాన్ని.

"సర్లే వచ్చేవారం చూసుకుందాం" అన్నాను తన తలమీద తడిగుడ్డవేస్తూ!

"అయ్యో ఎలాగా! రేపు వాడి బర్త్‌డే" అంది కంగారుగా.

"అయితే?" అన్నాను విసుగ్గా. దాని వుద్దేశం నా కర్థంకాలేదు.

"మధూ, నా బుజ్జికదూ, ఓపని చేసి పెడ్తావ్?" బ్రతిమిలాడింది గారంగా.

"చెప్పి తగలడు"

"అమ్మ నేను వచ్చేటప్పుడు వాడికి పంచలచాపు, పట్టు వుత్తరీయం పంపింది. వాడి పుట్టినరోజు తలస్నానం చేసి అవి ధరించి నామం దిద్దుకుని దేవుడికి మొక్కుకోవాలట. ప్లీజ్, సాయంకాలం వెళ్ళి ఇచ్చి రావూ?"

"బాగుంది! ఇంకేదో కొంపలంటుకుపోయే పని అనుకున్నాను. ఆ మాత్రం పంచలచాపులు ఇక్కడ దొరక్కపోవులే" అన్నాను తేలిగ్గా.

"అదికాదే. వాడి పుట్టినరోజుకు అవి పంపాలి; వీడే కట్టుకోవాలి. అది ఆమెక సెంటిమెంట్. ప్లీజ్ హెల్ప్‌మీ" న గెడ్డం పట్టుకుంది.

పాపం, వాళ్ళమ్మ సెంటిమెంట్ "సరే" ననక తప్పలేదు.

(ఇంకా వుంది

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. ఎల్ — తణుకు

.... విజ్ఞత కలవాళ్ళు, విచక్షణా జ్ఞానం కల వాళ్ళు మీరు చెప్పే మాటలలోని సత్యాన్ని కాదనరు. మీవంటి వాళ్ళు మీ జీవితాన్ని సుఖం చేసుకోడమే కాకుండా, మీకన్న చిన్నవాళ్ళకి, మీ తరువాతి వాళ్ళకి మంచి భవిష్యత్తుకి కావలసిన ఆలోచనలనీ, విచక్షణా జ్ఞానాన్ని ఇవ్వకలరు. మీరు నచ్చిన వాటిని ఆచరణలో పెట్టడానికి, మీరు చెప్పదల్చుకున్నవాటిని చెప్పడానికి మీరు చూపెట్టే పట్టుదలకీ, ధైర్యానికి మిమ్మల్ని అభినందిస్తున్నాను ...

సంతోషం సోదరీ, నాది పట్టుదలే గాని మంకుపట్టు గాదనీ, ధైర్యమే గాని పొగరు కాదనీ గుర్తించినందుకు, చెప్పినందుకు నిజంగా నాకు సంతోషం కల్గింది.... చెప్పేదీ చేసేదీ— బ్రతికేదీ బ్రతకాలని చెప్పేదీ నాకంత వ్యత్యాసం ఉండకపోవడానికి కారణం— ఒక్కటే — చిన్నతనంనుంచీ కష్టపడి చదువుకోడమే కాదు. స్వశక్తిమీద పైకి రావడంకూడా. అందుకే—తిండికీ, బట్టకే కాదు— ఆలోచనలకీ, రచనకీ కూడా ఎవరి మీదా ఆధారపడక్కరలేని స్థితిలో ఉన్న నేను — నా నమ్మకాలను, నా ఆశలను, ఆదర్శాలను, ధైర్యంగా చెప్పకలుగుతున్నాననిపిస్తుంది. భర్త, సంసారం సుఖంశాంతి—అన్నీ కూడా ఆనందాన్ని యివ్వాలంటే ఆడదానికి ఇంట కూడా తగిన గౌరవంస్థానంఉండాలని నమ్మే తత్వం నాది. అది ఆ స్త్రీమీదేకాదు. ఆ ఇంటి పురుషుని వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుందని — గ్రహిస్తే ఆ ఇల్లు నిజంగానే ఇల్లు అవుతుంది— కొంప కాకుండా.

బుజ్జి, మూర్తి, నాగు - ఏలూరు

కె. రా. గారూ మీరు హైందవ పుణ్యస్త్రీకి ముఖ్య చిహ్నములైన బొట్టు పెట్టుకోరనీ, సనాతన సద్గుణ సంప్రదాయాలంటే నమ్మరనీ విన్నాము నిజమేనా?

హైందవ పుణ్యస్త్రీకి — కాటుక, బొట్టూ, మట్టెలూ, మంగళసూత్రాలూ, తల పువ్వులూ, చేతులకి గాజులూ మాత్రమేనా? కావలసింది? కాదు. అవి వుట్టి బాహ్య చిహ్నాలు. మనిషి మనసులో గౌరవించేవి ముఖ్యంగాని బాహ్య చిహ్నాలు తు. చ. తప్ప కుండా పాటిస్తే చాలా అని నా ప్రశ్న! అయిన యీ చిహ్నాలన్నీ సరదాకేగాని ముఖ్యమని నేనుఅనుకోడంలేదు. కావాలనుకుంటే పెట్టుకోవచ్చు. లేదనుకొంటే మానుకోవచ్చు. ఇక మీరనే సనాతన సద్గుణ సంప్రదాయాలు ఏమిటో? వంటింటి గడప దాటకపోవడం, తలుపు చాటున దాగి అడిగిన వారికి బదులు చెప్పడం, భర్త ఎంగిలాకులో భోజనం చెయ్యడం, ఏ తప్పు చేయకపోయినా తిట్టినా కొట్టినా పడి ఉండడం ఎదురు చెప్పక పోవడం— యివేగా?! ఇవి అస్సలు నాకు పడవు .... నావరకంటే వయస్సులో పెద్దవారిని గౌరవించడం ఎదుటివారి మనస్సు అనవసరంగా నొప్పించడం లాంటివి సద్గుణాలు కావా? బేషజం లేని సంప్రదాయం నా మతం.

పి. యు. కుర్నారోడ్డు

ఆశకు ప్రశ్నకు ఉన్న సంబంధం ఎలాంటిది?

ఆశకు అంతులేదు. ప్రశ్నలకు ఒక్కొక్కప్పుడు అంతుండదు! (సూది నూతిలో పడ్డ కథలోలాగా—)

జి. ఎస్ స్ — సోండిపూడి

వర్ణాంతర వివాహాలపై మీ అభిప్రాయం ఏమిటి?

వర్ణాంతర వివాహాలు — ఎవరికి వారు ఇష్టపడి చేసుకొనేవి. దీనికి మన అభిప్రాయం అనవసరం. కూడే కూడే వాళ్ళ సంసారాలని మన సలహాలతో, అనుమానంతో, జోక్యంతో కూలద్రోయకుండా ఉంటే అదే పదివేలు.

చనిపోయిన తరువాత మనలో కొందరు నరకానికి, కొందరు స్వర్గానికి వెళ్ళుదురని పెద్దలు చెప్పుదురు. స్వర్గం నరకం అన్నవి వేర వేరుగా ఉన్నవా?

లేవు. రెండూ మనిషి మనస్సులో ఉన్నవేగాని ఎవరో ఎక్కడో సృష్టించినవి కావు.

ఎమ్. బి హెచ్ — సిరిసిల్ల

మీ భావాలు గొప్పవే.....అని మీరు తెలిపే తరహా కాస్త ఎబ్బెట్టుగా ఉంటుంది.

అయితే మీరు యింకా పయోజనులు కారని అర్థం. చిన్నపిల్లలకి షుగర్ కోటెడ్ మాత్రలు కాని— పెద్దవాళ్ళకెందుకు?!

పి. పి — విశాఖపట్నం


మీ జాతి పురోభివృద్ధికి మా జాతిని ద్వేషిస్తారా?


మా జాతి పురోభివృద్ధి మీ జాతి చెప్పుకింద తేలనుకో తమ్ముడూ— కాస్త నద్దుకుని కాటేసి— ఊపిరి పీల్చుకోవాలని అనుకోవడం స్వార్థంకాదు. ఆత్మరక్షణ.


వై. ఎన్ విశాఖపట్నం

వేశ్య తళుకు బెళుకులు వాడితే భార్య పిల్లల్ని వాడుతుంది వో సినిమాతోనో, ఒక కొత్త చీరతోనో, భార్య అలక తీర్చవచ్చు అలా తీర్చినప్పుడు వేశ్యకంటే ఎక్కువగా ప్రేమ చూపెడుతుంది— ఇవి ఒక రచయిత ఒక నవలలో వ్రాసిన వాక్యాలు.

నాకా రచయిత భార్యని తల్చుకుంటే— బాధగా ఉంది. చీర కొనినంత మాత్రాన భార్య. వేశ్యలా నటించదు— కట్టుకున్న పురుషుడు కోరితే నటించవచ్చు! పెళ్ళాన్ని గౌరవించలేనివాడు ఏ స్త్రీని గౌరవించలేడని నమ్మేవాళ్ళలో నేను ఒకతెని.







everest/723/HL Tel

సీరియల్

తమసోమా జ్యోతిర్గమయ



ఎం.పి.ఆర్. రాధాకృష్ణ

(గత సంచిక తరువాయి)

"జీవితం మనిషికి భగవంతుడు ప్రసాదించిన వరం, అరుణా! ప్రతివ్యక్తి బ్రతకాలి ఏదోలా? ప్రాణం తీసుకునే హక్కులేదెవరికీ! ఆత్మహత్య మహా పాపమని అంటారు..."

"పాపం..." అరుణ పేలవంగా నవ్వింది ఆత్మహత్యకంటే ఘోరమైన పాపంచేశాను ఆ బ్రతుకు బ్రతికేబదులు చావేమేలు" అంది!

"పాపం మీదికాదు." మురళిఅన్నాడు పాపమంటూఉంటే, మీచుట్టూఉన్న ప్రపంచానిది. కల్లబొల్లి మాటలకు కరిగి మంచి చెడుల మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోలేని వయసులో తప్పుచేస్తే ఆ అమాయకమైన తప్పును పట్టుకొని జీవితాంతం సాధించాలని చూసే ఈ సమాజానిది, పాపం! అబలలైన ఆడవారినే శిక్షించి. ఆ తప్పులో భాగస్వామి అయిన మగవాడిని వదిలేసే ఈ సామాజిక న్యాయానిది, పాపం!

"పాపం.. ఆచారాల చీకటిలో నరక కూపాన్ని సృష్టించిన ఈ వ్యవస్థది! మీరీ మాత్రానికే యింత దురాగతానికి పూనుకోవడం భావ్యంకాదు జరిగినదేదోజరిగింది నేనువెళ్లిఅతన్ని ఒప్పిస్తాను. నయానదారికి రాకపోతే కట్టిపడేసిమీకాళ్లమీద పడేస్తాను"

"అసంభవం." అరుణ అంది. "అతనికి పెళ్లయిపోయింది మొన్ననే!"

మురళి నివ్వెర పోయాడు అంతలోనే అతని వదనం జేవురించింది. "స్కౌండ్రల్... నరికి పోగులు పెడ్తాను వాడిని. మిమ్మల్ని నమ్మించి గొంతుకోసి.. వేరే పెళ్లి చేసుకుంటాడా? వాడి అంతు చూస్తాను.." అన్నాడు, కోపంగా పిడికిలి బిగించి.

"ఆపనిచేస్తే ఇంకొక అమాయకురాలు ఈ సమాజానికి పడి తను చేయని పొరపాటుకు జీవితాంతం ఏడుస్తుంది." అంది అరుణ బాధగా!

మురళి శాంతించాడు

అతని మనసు అల్లకల్లోలమైంది.

'అయితే. ఈమె బ్రతుకింతేనా? ఈ జన్మకిక పరిష్కారమే లేదా? ఎంత దారుణం? ఎంత దురన్యాయం?..' అనుకున్నాడు, ఆవేదనగా!

"అసలు జరిగినదేమిటో చెప్పండి." అన్నాడు

"ఏంజరిగిందని అడిగితే. సూటిగాచెప్పలేను 'నాతో ప్రేమకలాపాలు సాగించిన దానివి. ఇంకోరితో సాగించవని నమ్మకమేమిటి?' అనేవాడు అప్పుడప్పుడూ! నాకు బాధనిపించేది అతన్నినమ్మి నన్ను వంచించడనే అతివిశ్వాసంతో స్వేచ్ఛగా తిరిగానతనితో! నాసర్వాన్ని దోచుకున్నాడు" అరుణ ఒక్క క్షణం చూపు తప్పించి, తలదించుకుంది. తర్వాత గొంతు పెగల్చుకొని అంది "అతని నైజంనాకు చాలాకాలం అర్థం కాలేదు ఒక రోజు అతని గురించి సుజాత రజని రహస్యంగా మాట్లాడుకుంటూంటే చాటుగా ఉండి విన్నాను అప్పుడు తెలిసింది నాకు.. శేఖర్, తనవలను సుజాతపైనకూడ విసిరాడని! కోపంతో మనసు భగ్గుమంది సుజాత వివేకం కలది, స్థిరమైన వ్యక్తిత్వం ఉన్నది కనుక, శేఖర్‌ను నాలుగు తిట్టి బుద్ధిచెప్పింది కానీ అతనిలా ఇంకెంత మంది అమ్మాయిలను వంచించాడో? అదే మాట అతన్ని అడిగితే 'నాయిష్టం' అన్నాడు 'నీకు నేనేం తాళికట్టానా? నీ సరదాలు తీర్చుకోడానికి యిష్టపడి నాతో తిరిగావు అది నీఖర్మ...'అన్నాడు నాకు ఏం చేయాలో తోచలేదు, ఆ తరువాత ఓ పది రోజులు అతను కనిపించలేదు వాకబుచేస్తే తెలిసింది పెళ్లిచేసుకున్నాడని!

"దానితో బ్రతుకంటే అసహ్యంవేసింది నామీద నాకేరోత పుట్టింది ప్రేమించడం తప్పు కాకపోవచ్చు కానీ, హద్దుల్ని అతిక్రమించిన ప్రేమ ప్రాణాంతకమే అని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను నేను తెలుసుకున్న నాటికే నా జీవితం పతనమైపోయింది తప్పు చేస్తే సరిదిద్దుకోవచ్చు కానీ సరిదిద్దుకోలేని తప్పు చేశాను, నేను!"

చెప్పడం ఆపి భారంగా నిట్టూర్చింది

మురళి తల పంకించాడు: "ఏ తప్పూ సరిదిద్దుకోలేనిది కాదు అరుణా! ఆవేశంలో హత్య చేస్తాడొకడు. అతను తన తప్పును దిద్దుకుందామనుకున్నా హత్య కావింపబడిన వ్యక్తి బ్రతకడు. అంత మాత్రాన ఆ హత్య చేసినవాడు తన తప్పు తాను దిద్దుకోలేడని కాదు ఎందుకు ఆ పని చేశాడు? దానికి కారణం ఏమిటి? ఆవేశం. ఆవేశమే తనను తప్పుదారి తొక్కించింది. ఆ నిజాన్నితను గ్రహిస్తే ఆవేశాన్ని త్యజించి సన్మార్గుడే ఔతాడు. నిప్పు కాలుస్తుందని దానిని ముట్టుకోకుండానే తెలుసుకున్నవాళ్లెందరు?

జరిగినకథ 10: చలపతిరావు, కామాక్షమ్మలకు సుజాత ఒక్కతే కూతురు సుజాత పెద్దన్న రామం ఉద్యోగంలేక, చిన్నన్న మురళి నాటకాల పిచ్చితోను తిరుగుతుంటారు. సుజాత, అరుణ, రజని క్లాస్‌మేట్స్. అరుణ టెన్నిస్ ఆటగాడు శేఖర్‌ని ప్రేమిస్తుంది. తన పెళ్లికి కట్నంకోసం ఇల్లమ్మాలనుకోవటంతో పెళ్లే చేసుకోనంటుంది సుజాత. పరధ్యానంగా నడుస్తూ బస్సుకింద పడబోతున్న సుజాతని రక్షిస్తాడు విక్టర్. మిమ్మల్ని అరుణని ప్రేమించినంతకంటె గాఢంగా ప్రేమిస్తున్నాను మీకోసం ఏదైనా చేస్తానన్న శేఖర్‌ని చీవాట్లేస్తుంది సుజాత. విక్టర్, సుజాత సన్నిహితులవుతారు శేఖర్‌మీది వెర్రి వ్యామోహం అతని రూమ్‌కెళ్లేలా చేస్తుంది అరుణని. విక్టర్‌కీ, సుజాతకీ వివాహం చేయమని అడగవచ్చిన రజని తండ్రి శివరావుగార్ని నిందిస్తాడు చలపతిరావు తల్లితండ్రులని కాదని సుజాత విక్టర్‌ని పెళ్లాడుతుంది. సుజాత విక్టర్‌ని పెళ్లాడటంవల్ల తమ పరువు ప్రతిష్ట పోయాయని బాధ పడుతుంటారు చలపతిరావు కుటుంబ సభ్యులు శేఖర్‌వల్ల మోస పోయి ఆత్మహత్య చేసుకోబోతున్న అరుణని కాపాడుతాడు మురళి

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే యింధనాన్ని సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

రైలు మాస్టరుగానే మీకు కూడా ప్రతీ రోజు ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఇంధనం కావాలి అందుచేతనే ప్రతీ ఉదయం మీరు బూస్ట్ సేవించాలి

మీరు చకచకా పనులు చేసుకొనడంలో మీకు తోడ్పడే శక్తిదాయకమైన ఇంధనం, ముఖ్యంగా పనిలోను, ఆటల్లోను అదనంగా శక్తిని వెచ్చించే మీ పిల్లలకు ఇది కావాలి

వారికి బూస్ట్ యివ్వండి ఇది మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసింది

సంపన్నమయిన క్రీమ్‌తో కూడిన బూస్ట్ మీకు మరింతగా శక్తినిస్తుంది ఎందుచేతనంటే ఇది సంపూర్ణమయిన మీగడ పాలతోను, గోధుమతోను, బార్లీ మాల్ట్‌తోను, కోకోతోను తయారయింది.

బూస్ట్‌లో మీ పిల్లల పెరుగుదలకుగాను, ఇటువంటి మరే ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పౌష్టిక పదార్థాలు ఉన్నాయి

అంతేకాదు బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా యిష్టపడే క్రీమ్ మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన ఉన్నాయి.

బూస్ట్, మీ రోజుని ప్రారంభించేందుకు ఖచ్చితమైన మార్గం—ప్రతీ రోజు

రెండు సైజులలో లభిస్తుంది

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుండి.

B 4575 TEL 1

తమసోమా జ్యోతిర్గమయ

ఇదీ అంతే! మీరింకా చిన్నవాళ్ళు అనుభవం లేదు ఆవేశం, తొందరపాటు పాలపొంగు లాంటివి పొంగుతుంది అది దాని నైజమే గాని, పాపం కాదు. మీకింకా నిండునూరేళ్ళ జీవితం ముందుంది సూర్యాస్తమయం తరువాత అంతా చీకటే బ్రతుకంతా చీకటనా కాదు మళ్ళీ సూర్యోదయ మౌతుంది క్రొత్త వెలుగుల్ని తెచ్చి, క్రొత్త ఆశల్ని నింపుతుంది ప్రకృతి అంత క్రమబద్ధమైనదే ఈ జీవితం కూడా" అన్నాడు!

"మీరు నాకు బ్రతుకుమీద ఆశను కలిగించాలని అంటున్నారీ మాటలన్నీ! నిజమే కానీ ఏం చూసుకొని బ్రతకమంటారు? ఏం మిగిలిందని జీవించమంటారు?" అరుణ నిస్పృహగా అంది

మురళి చిన్నగా మందహాసంచేశాడు "ఏది లేకపోయినా మనిషికి ఆశ ఉంది అదే మిగిలేది ఎవరికైనా! దాన్ని చూసుకొనే బ్రతకాలి ఎవరైనా! అదే మనకు అవలంబన" అని క్షణం ఆగి "మళ్ళీ మీజీవితంలో వసంతం విరుస్తుందని ఆశిస్తున్నాను." అన్నాడు.

అరుణ మాట్లాడలేదు ..

మురళిక్షణం ఆమెవైపు కన్నార్పకుండా చూసి. "మీరు మరోలా అనుకోనంటే ఒకమాట" అన్నాడు

ఏమిటన్నట్టు చూసింది!

"మీకు అభ్యంతరం లేకపోతే . నేను మిమ్మల్ని వివాహం చేసుకుంటాను"

అతని మాటలకు త్రుళ్ళిపడింది అరుణ!

"మురళీ !"

"నేను జాలివలనగాని, ఇప్పటికిప్పుడే మిమ్మల్ని ప్రేమించేసిగాని అంటున్నానని అనుకోకండి, యిలా! ఈక్షణంలో వచ్చిన ఆలోచనయిది ఎందుకు మిమ్మల్ని నేను వివాహం చేసుకో కూడదనిపించింది' మురళి అన్నాడు

"దయచేసిఅటువంటిమాటలుమాట్లాడ వద్దు మురళీ నాకు ఏ విధమైన కోరికలు లేవు ఈజీవితంలో!"

"అంటే వాటినిచంపుకున్నారన్నమాట మీయిష్టం కానీ ఒక్కవిషయం ఆలోచించండి మీరెందుకు చనిపోవాలనుకున్నారు? ఎందుకు జీవితాన్ని వ్యర్థం చేసుకోవాలనుకుంటున్నారు? వీటికి కారణమై



క్తి ... ? అంటే ఏదేలోకన్యాయ మన్నమాట! మగవాడేం సినా చెల్లిపోనిచ్చి ఆడదే చెల్లకుండా వాలా? ఇక నా సంగతంటారా? నేనింత రకూ పెళ్ళిగురించి ఆలోచించలేదు నాడు మిమ్మల్ని చూసిన తరువాత ఈ భిప్రాయం కలిగింది! కారణం? మా సుఖీ, ంతోషిస్తుంది అయితే ఆ సంతోషం సమే నేను నిర్ణయానికిరాలేదు ఒకవేళ రు కాదు పొమ్మన్నారనుకోండి అమాంతం ళ్ళి సముద్రంలో ఉరికెయ్యను, అంత ాత్రానికే! కానీ, మీరు అంగీకరిస్తే చాలా ంతోషిస్తాను అంతే ''అన్నాడు, మురళి!

అరుణ క్షణం మౌనంగా ఊరుకుంది

''మీ కెలా చెప్పాలో అర్థం కావటం లేదు, నాకు వద్దులెండి ఆ ప్రసక్తి '' ంది అరుణ!

''మీరు వద్దంటే మానేస్తాను. చెప్పా నుగా .. మీ యిష్టమేనని! కానీ... మీరు వద్దనడానికి కారణం. మిమ్మల్ని మీరు కించపరుచుకునేది కానపుడు ఇంకొకసారి బాగా ఆలోచించమని అడగగలను నేనంటే మీకు ఇష్టంలేకపోయినా, లేక వేరే యింకే కారణమున్నా. ఈ ప్రసక్తి అనవ సరమే!'' మురళి చిన్నగా నవ్వేశాడు

అరుణ మురళి వైపొకసారి చూసి, తలదించుకుంది .. ''మీ మంచితనానికి. మీకు నా కృతజ్ఞతలు కానీ మీరు తొందర పడి ఈ నిర్ణయానికి వచ్చారు లోకం ఏమంటుంది నలుగురూ మిమ్మల్ని ఒక విధ మైన నీచభావంతో చూస్తారు అప్పుడు, మీరెంత తొందరపడ్డారో తెలిసివస్తుంది'' అంది

మురళి మళ్ళీ నవ్వాడు ''అదీ చూద్దాం కుక్కకాటుకి చెప్పుదెబ్బ కొట్టనివాళ్ళున్నంత కాలం ఈ లోకం తీరింతే! అయితే ఒక్క విషయం మాత్రం మీకు చెప్పాలి. నా విషయంలో మీకు అనుమానముంటే చెప్పండి కాదనను ఇక ముందేం జరుగు తుంది, ఎవరేమంటారు. ఈ విషయాలు అనవసరం కాలం నిర్ణయించే సమస్యలవి జీవితమంటే రిస్క్! అలా రిస్క్ తీసుకో వడంలోనే ఉంది, పరమార్థం ఇప్పుడో మీరు నా కేవిషయం చెప్పనక్కర్లేదు కావలసినంత సమయం తీసుకోండి బాగా ఆలోచించే చెప్పండి మీ అభిప్రాయం '' అన్నాడు

అరుణ కళ్ళల్లో నీరు చిప్పిల్లాయి.

''నా సంగతి తెలిసీ మీరు క్షణంలో నా మేలుకోరి మీరొక నిర్ణయానికి వచ్చారు జీవితాంతం ఆలోచించినా మీ ఔన్నత్యాన్ని ఏ విధంగా అర్థం చేసుకోగలను ఏ నిర్ణ యాన్ని తీసుకోగలను?.'' అంది గాద్గది కంగా!

తూర్పున ఉషః కాంతులు అలుము కున్నాయి.

క్రమంగా చీకటి పూర్తిగా అంతరించి అంతా వెలుగే అయింది!

10

చలపతిరావు, చదువుతూన్న పుస్తకాన్ని మూసి వాలుకుర్చీలో చారబడ్డాడు

అతని చేతిలోఉన్నపుస్తకం రామాయణం.

'రామాయణమంటే

అదొక సజీవ గ్రంథం.

తండ్రి,తనయుల అపూర్వప్రేమబంధాన్ని చాటే కావ్యమది

ఆ తండ్రికి కొడుకంటే ఎంత ప్రాణం?

ఆ కొడుక్కి తండ్రి ఆజ్ఞ శిరోధార్యం.

భార్యా భర్తల అనురాగానికి చిహ్నమది. ఏకపత్నీ వ్రతాన్ని పాటించిన మహాపురుషుడు పత్నికి దూరమై ఎంతగా విలపించాడు? ఆ తల్లి మాత్రం భర్తకు దూరమై ఎంత క్షోభించింది?

అటువంటి మహత్కావ్యాన్ని రచించిన వాల్మీకి ధన్యజీవి. అనుకున్నాడు అలా అనుకోగానే అతనికి అనుమానం వచ్చింది. వాల్మీకి కులమేమిటని?

జగద్విదితం వాల్మీకి ఎవరో!

వ్యాసుడో? మత్స్య కారుల రాజపుత్రిక .. ఆమె, తనయుడేగా!

మత్స్య కారులంటే చేపలు పట్టే వాళ్ళు. అంటే జాలర్లు ..

తమసోమా జ్యోతిర్గమయ

'నదికి, కొండకు,చెట్టుకు కులమేమిటి? నువ్వు నిత్యం పూజించే భగవంతునిదేకులం? భరత ఖండమిది .

ఆ భరతుని మాత అయిన శకుంతల కుల మేమిటి?

భారత గురువర్యుడైన ద్రోణాచార్యుడు అతనిమనసే అతన్నినిలదీసి అడుగుతున్నట్లని పించింది

బాధగా కళ్ళు మూసుకున్నాడు .

అలా ఎంత సేపున్నాడో అతనికేరెలేదు

''చలపతీ'' అన్నఅలవాటైన పిలుపువిని తేరుకుని ఒక్కఅంగలో వెళ్ళి, రామావధాని గార్ని సాదరంగా ఆహ్వానించి కూర్చో బెట్టాడు.

''ఎల్లుండి మళ్ళీవెళ్ళి పోతున్నారయ్యా! మాపెద్దాడు రోజుకోఉత్తరం వ్రాస్తున్నాడు వచ్చేయమని రేపు మా బంధువులయింటికి వెళ్ళాలి. ఒక్కరోజయినా వచ్చి ఉండమని ఒకటే బలవంతం అందుకని ఈవాళే వచ్చాను. మీయింటికి'' అన్నారాయన, సావధానంగా కూర్చొని!

తరువాత పక్కనే ఉన్న పుస్తకాన్ని అందు కొని చూసి .. ''రామాయణమా? అపు రూపమైన గ్రంథమయ్యాయిది! శ్రీరాము డంటే శ్రీమన్నారాయణుడే! అటువంటి వాడు శబరిమాత యిచ్చిన ఎంగిలి ఎండ్లు తిన్నాడు. గుహుడి ఆతిథ్యాన్ని స్వీకరించాడు వానరులను ఆశ్రయించాడు. చాలాసంస్కార పూరితమైన గ్రంథం. .'' అన్నారు

చలపతిరావు తల వూపాడు

''ఒకడు గొప్పవాడని, వేరొకడుతక్కువ వాడని ఈ సంకుచిత మనస్తత్వం మనకే! పరమాత్ముడతను అతని దృష్టిలోఅందరు ఒక్కటే! రామాయణంలో శ్రీరాముని అవ ర్యమూ అదే!'' అన్నారాయన మళ్ళీ!

ఈసారి కూడా చలపతిరావు పెదవి విప్పలేదు

''మాట్లాడవేం? కోపంగాని రాలేదు కదా. ఈ ముసిలాడిమీద?'' నవ్వారు అవ ధానిగారు

''ఎంత మాట! తమరు చెప్పేది వింటు న్నాను మీరు చెప్పింది వినడమే తెలుసు నాకు ''అన్నాడు, చలపతిరావు!

అవధానిగారు మళ్ళీ నవ్వారు. ''చాలా చిత్రమైన లోకమయ్యా యిది ! ఏప్పుడే నక్షత్రం పుడుతుందో [illegible] పుట్టి వుండకపోతే . [illegible] మానేదోగాని అయిన [illegible] జన్మించి [illegible] లూథర్ కింగ్ [illegible] మహోద్యమాన్ని [illegible] అయినా [illegible] చట్టాలు [illegible] ఉన్మాదులు వాళ్ళను [illegible] అది వేరే మాట !

''అంతవరకూ ఎందుకు [illegible] శ్రీకృష్ణ భగవానుడు [illegible] యాదవుని బాణం తగిలి! క్రీస్తు [illegible] వేశారు మహాత్ముడు [illegible] కొట్టి చంపారు [illegible] వాళ్ళు పోయిన [illegible] విన పిమ్మట వాళ్ళ [illegible] దీపం పెట్టుకుంటున్నాము [illegible] విలువనేది మనిషికంటే ఆ మనిషి [illegible] మహోత్కృష్టాకే [illegible] మాట భారత మంటే నాకు [illegible] ధనుడుగాని [illegible] వాళ్ళ వంశాలమధ్యే జరిగింది !

''నాకు భారతం [illegible] వచ్చే వ్యక్తులు ఇద్దరె ఇద్దరు [illegible] భారత సారథి శ్రీకృష్ణుడు [illegible] కర్ణుడు'' అన్నారు !

''కర్ణునికంటె [illegible] పలుకుడు కదా!'' అన్నా, [illegible]!

అవధానిగారు [illegible] అలా మంచి భారత [illegible] పుట్టి అనుకుంటూ [illegible] రించను అదొక మహోత్కృష్టమైన [illegible] గ్రంథం! [illegible] నడిపిన వాడు [illegible] పోకుండా, కేవలం అభిమానానికి, కృతజ్ఞతకు తలవంచిన వాడు కర్ణుడు [illegible] హీరోలు, ఆ గ్రంథంలో!

''భారతాన్ని [illegible] చాలా యిష్టపడతాను ఎందుకో తెలుసా? అందులో ఎవరిపుట్టుకలూ మనం చెప్పుకునే సాంప్ర దాయ, ఆచారాలకు అనుగుణంగా కనిపించవు

''కౌరవులందరూ ధృతరాష్ట్రుని కొడుకులే! పాండవులలో పాండురాజు కొడుకు మచ్చుకు కూడాలేదు. అయినావారు పాండవ

నామమంతా నే వర్ధిల్లారు అది రహస్యం కాదే అందరూ ఎరిగిన సత్యమే అయినా ఎవరూ ఎందుకు అపేక్షించలేదు? రాజవంశీయులని భయపడా? అయిఉండదు. వర్గ, వర్ణ విచక్షణ ఆదినాల్లో ఉండిఉండదు బ్రాహ్మణ వేషంతోనేకదా అర్జునుడు మత్స్యయంత్రాన్ని కొట్టింది ఏకచక్రపురంలో బకాసురిడికి వంతులవారీగా మనుషుల్ని ఆహారంగా పంపేవాడు అన్ని వర్ణాలవారూ వాళ్లవంతు రాగానే పంపారన్నమాటేకదా? అగ్రవర్ణాల వాళ్ళు తాము అధికులమని చెప్పి ఆ ప్రమాదం నుండి ఎందుకు తప్పించుకోలేదు ఆనాడు అందరూ కలసి, మెలసి జీవించారనే తెలుస్తున్నది దీనివలన!''

''మీరు కర్ణున్నొక హీరో చేశారు...'' అన్నాడు చలపతిరావు, గుర్తుచేస్తూ!

''అక్కడికే వస్తున్నాను!! కర్ణుడు నిజంగా ఉత్తమనాయకుడు కుంతికొడుకే కదా! అతనే తలచుకుంటే భారత సంగ్రామంలో పాండవ పక్షం వహించి, ధరణీతలానికి చక్రవర్తి అయేవాడే! కానీ రారాజు మీద అభిమానం, విశ్వాసం అతన్ని, రాజ్యాన్నేకాకుండా, ప్రాణాలనుకూడా త్యాగం చేసేలా చేసింది స్వార్థంలేని వ్యక్తి కర్ణుడు లతనికి అభిజాత్యం లేదు, అహంలేదు మహాదాత తన ప్రాణ రక్షకాలైన కవచకుండలాలనే తృణప్రాయంగా తీసి సమర్పించాడు అతని నాశనాన్ని కోరి వాటిని దానమడిగిన ఇంద్రుని కంటే ఆ విషయం తెలిసీ .. ఒక నియమానికి కట్టుపడి, వాటిని దానమిచ్చిన కర్ణుడు, గొప్పవాడు కాదా? రథచక్రాన్ని భూమినుండి పెకలించే తరుణంలో అర్జునుడు అధర్మంగా కర్ణుడిని చంపాడుగాని కర్ణుడు అస్త్రాన్ని ధరించి వున్నపుడు కాదు అందుకే అన్నాను భారతం కేవలం 'పాలిటిక్స్' గాని పరాక్రమాల ప్రతీక కాదని!'' అన్నారు అవధానిగారు

''వారి కులాలేవైనా వారు ఆనాటి వ్యక్తులు మహనీయులు'' అన్నాడు చలపతిరావు

''ఏనాడైనా మహనీయులు, మహనీయులే చలపతీ! మానవత్వాని దెప్పుడూ పైచేయే!'' అన్నారు అవధానిగారు

''నిజమే మాష్టారూ! ఎంత కాదనుకున్నా మర్చిపోలేక పోతున్నాను అమ్మాయిని ఏదో తీరని వెలితిగా వుంది మనసులో!

డయాబిటీస్ రోగుల ఆశాకిరణం

అవయవాలను, కణజాలాలను అమర్చే మాస్కో ఇన్‌స్టిట్యూట్ [మిటోట్] డయాబిటీస్ వ్యాధి చికిత్సకు రూపొందించిన నూతన పద్ధతిని ఆచరణలో పెట్టడం ద్వారా డయాబిటీస్ రోగుల కష్టాలు త్వరలోనే తొలగి పోనున్నాయి. ఈ పద్ధతి కృత్రిమ వృక్వకం అమర్చడం మీద ఆధారపడి వుంది. 'మిటోట్' సంస్థ సర్జన్లు యిలాంటి కృత్రిమ వృక్వకాన్ని ప్రపంచంలోనే తొలి పర్యాయం అమర్చారు

రక్తంలో చక్కెర స్థాయిని స్థిరంగా వుంచడానికి అవసరమైన హార్మోను ఇన్సులిన్‌ను వుత్పత్తి చేసే వృక్వకం దెబ్బతినడమే డయాబిటీస్ వ్యాధికి ప్రధాన కారణం ఈ వ్యాధి నివారణకు ప్రస్తుతం అమలులోవున్న పద్ధతికి,యిప్పుడుకనుక్కొన్న నూతన పద్ధతికి పెద్ద తేడావుంది ప్రస్తుతం అమలులో వున్న పద్ధతి, బయటి నుండి ఇన్సులిన్‌ను ఇంజక్షన్ల ద్వారా రోగి శరీరంలోకి ఎక్కించడం ఇది చెడిపోయిన వృక్వకం పనులను పూర్తిగా క్రమబద్ధం చేయలేదు సోవియట్ వైద్యులు రూపొందించిన నూతన పద్ధతి వృక్వకాన్ని పూర్తిగా క్రమబద్ధంగా పని చేయిస్తుంది.

ఈ కృత్రిమ వృక్వకంలో, కృతిమ పదార్థాలతోనూ, మిశ్రమ లోహాలతోనూ తయారు చేసిన ఒక ఎలక్ట్రానిక్ మైక్రో పంపు వుంటుంది దానిలో ఒక రిజర్వాయరు వుంటుంది దీనిలో నుండి ఇన్సులిన్ నిర్ణీత సమయాల్లో, నిర్ణీత మోతాదులో ఆటోమాటిక్‌గా రోగి రక్తంలోకి ప్రవేశిస్తుంది

[సో వా]

చిన్నపుడు వాళ్లమ్మ కొట్టినా, తిట్టినా నా దగ్గరకు వచ్చి చుట్టేసేది, రాత్రుళ్లు నా గుండెలమీదనే నిద్రపోయేది ఎక్కడికి వెళ్లాలన్నా కాళ్ల కడ్డం పడేది, తననూ తీసికెళ్లమని ఈనాడు లది నాకేంకాకుండా పోయింది. నన్ను కాదని తనదారి తను చూసుకుంది '' అని క్షణం ఆగి గుండెల నిండా ఊపిరి పీల్చుకుని ''పోనివ్వండి ఎక్కడో ఒకచోట సుఖంగా ఉంది అంతే చాలు. అబ్బాయి వంచివాడే పాపం '' అన్నాడు చలపతిరావు భారంగా!

అవధానిగారు నిండా నవ్వేశారు ''చూశావా! అదేవయ్యా మన సంస్కృతిలో ఇంకా మిగిలిన సుగుణం కడుపుతీపి చలపతీ! దానికి నిర్వచనం లేదు మనం కాదనుకున్నా కాలతన్నినా చుట్టూ తిరిగి మన మెడకే పెనవేసుకుంటాయి, ఈ మమతానురాగాలు నేను చాలా చూశాను. రిటరయాక పనేం లేదుగా. అందులోనూ ఉండేది ఢిల్లీలోకదా! అక్కడ నాబోటి ముసలివాళ్లం నలుగురుచేరి వో సమాజాన్ని స్థాపించాము. ఇప్పటికి వో ఇరవయ్యో పాతికో ఇటువంటి పెళ్లిళ్ల చేశాం. పెళ్లి ముందు వాళ్ల పెద్దవాళ్లు రావడం మా దగ్గర లబోదిబోమని ఏడ్చి పిల్లల్ని, వాళ్ల పెళ్లిళ్లు చేయించే మమ్మల్ని నోటికి వచ్చినట్లు తిట్టిపోవడం. . ! అలవాటైపోయింది. తరువాత మళ్లీ వాళ్లలో వాళ్లు కలిసిపోయి కట్టగట్టుకొని మావద్దకు వచ్చేవాళ్లు అటువంటి సంఘటనలు చూస్తుంటే ఆ తృప్తి ఉంది చూశావ్ .. అనిర్వచనీయమే అనుకో! ఈమధ్య మరో పితూరీ కూడా లేవదీశాం. భర్తపోయిన విధవరాలికి గాజులు తొడిగి, పువ్వులుముడిచి నుదుట తిలకం దిద్ది, కంటికి కాటుకఅద్ది కాళ్లకు పారాణి పూయడం! ఇక చూసుకో చలపతీ ఒకటే గొడవ 'ముసలి వెధవల్లారా .. తిని కూర్చొక .. మీకిదేం పొయ్యే కాలం ' అంటూ! పోయేకాలం దగ్గరపడింది కాబట్టే. కాస్తయినా పుణ్యం ఆర్జించుకుందామనే ఈఆరాటం నాయనా అని చెప్పేవాళ్ళం. మొదటిలో ఎవరూ రాలేదుగాని రానురాను బాగానే వస్తున్నారు

''సమాజ మొన్నతరువాత అందరికీ ఒక్కటే న్యాయం ఉండాలి భార్య చస్తే మగాడు టింగురంగాలా తయారై మూడో నాటికి పీటల మీదకూర్చోనచ్చుగాని ఒదే

మ్రోగని గంటలు - మ్రోగే భ్రమ

ప్రతివానికీ ఏదో ఒక భ్రమ కావాలి మనిషికి భ్రాంతిని కలిగించే విద్యలు కొన్ని వున్నాయి అద్భుతాలుగా తోచవచ్చు చూసే వాళ్ళకే ఇది నిజమా అనేటంత భ్రమ కలుగుతుంది. ఇప్పుడు మీకు అట్లాంటి భ్రమ కల్గించే ఒక మ్యాజిక్ వివరిస్తాను.

మొన్న ఆదివారంనాడు హఠాత్తుగా పది మంది స్నేహితులు మా యింటికి వచ్చి "ఏయ్ కామేష్ యీ రోజు మాకు ఏదో ఒక మంచి మ్యాజిక్ చేసి చూపెట్టాలి" అని పట్టుబట్టారు.

వాళ్ళని నిరుత్సాహ పరచడం యిష్టంలేక సరే కూర్చోమని చెప్పి మూడు యిత్తడి చిరుగంటలు తెచ్చి వారి ఎదురుగా లోపలి యిత్తడి నాలుకలు తీసేశాను.


వారిలో స్నేహితుడు కుటుంబరావుని ఆహ్వానించి యిత్తడి నాలుకలను తొలగించిన మూడు చిరుగంటలను విడివిడిగా మ్రోగించి పరీక్షించమని,కోరాను ఇత్తడి నాలుకలుతీసి వేయడం వల్ల కుటుంబరావు ఎంత మ్రోగించినా గంటలు మ్రోగలేదు. మ్రోగవు కదా

పరీక్షానంతరం వాటిని అందంగా అలంకరించిన టేబులుమీద పెట్టి, స్నేహితుల ముందుంచాను.

తమసోమా జ్యోతిర్గమయ

మొగాడు పోయిన ఆడది ఎందుకు చేయకూడదు? ఎవడయ్యా చెప్పాడీ న్యాయం? పోనీ ఎవడో చెప్పాడే అనుకుందాం ఇన్ని తరాలైనాయి ఒక్కడూ అడగడేం ఇదేవి ధర్మమని? మరీఅంత చవటాయిమనస్తత్వాలైనాయా మనవి?

"ఎవరు వ్రాశారీ సూత్రాలు? ఎక్కడి నుండి ఊడిపడ్డాయి మతిలేని కట్టుబాట్లు? ఇవి మారాలని ఎవడైనా అంటే అలా అన్న వాడు నాస్తికుడా? మీరు బాగుపడలేరు. ఎవరైనా బాగుపడి ముందడుగువేస్తామంటే సహించలేరు, మారాలయ్యా అందరూ! మార్పుసునకోసంకాదు. మనముందు తరాల



మాయాజాలం మణికట్టు



తర్వాత మా ఫ్రెండ్సుని ఉద్దేశించి, "మీలో ఒకరు టేబుల్‌మీదవున్న ఏదో ఒక చిరుగంటను కోరుకోండి మీ కళ్ళఎదుటనే నా "మణికట్టు" శక్తిద్వారా మీరు కోరుకున్న చిరుగంట మ్రోగేలా చేస్తాను" అన్నాను

"మొదటిగంట మ్రోగాలి మ్రోగించలేవని ఎందెం" అన్నాడు శ్రీనివాస్ వెంటనే మొదటిగంట అందుకుని మ్రోగించను

వెంటనే స్నేహితుడు రవణశర్మ లేచి "మూడవ చిరుగంట మ్రోగించవోయ్ చూద్దాం" అన్నడు

మూడవ చిరుగంటకూడా మ్రోగేసరికి స్నేహితులంతా ఆశ్చర్యంతో నిర్ఘాంతపోయారు

ఈ విధంగా ఆ రోజు స్నేహితులు కోరిన ప్రతిసారి చిరుగంటలు మ్రోగించడంతో వాళ్ళంతాకూడా నా దగ్గిర ఏవో అతీత శక్తులున్నాయని 'భ్రమ'పడి నాకు జ్వాల ప్తులు ఎమియా ప్యోయారు

వాళ్ళని అలా సాగనంపేయిలా యింటోకివచ్చి వాళ్ళకి కల్గించిన 'భ్రమ' గురించి నాలో నేను నవ్వుకుంటూ చొక్కా విప్పి, నా ఎడమచేతి మోచేతి క్రింద ఎదర్శనకు ముందే కట్టుకున్న మ్రోగే చిరుగంటను విప్పి భద్రంగా దాచుకున్నను

చేసే విధానం:

మీరు కూడా యిటువంటి సందర్భం వచ్చినప్పుడు ముందుగా ఒక మ్రోగే చిరుగంటను మీ ఎడమచేతి మణికట్టు క్రింద దారంతో కట్టుకోవాలి స్త్రీ, పురుషు లెవరైనా సరే పొడుగు చేతుల చొక్కా వేసుకుంటే చిరుగంట కనిపించకుండా ఉంటుంది వేసుకోవాలి మీ చేతి అంటిక విలువ, మీ మణికట్టుకు కట్టుకున్న చిరుగంట మ్రోగుతుంది కాని చూసేవారికి వారు కోరిన చిరుగంట మ్రోగినట్లుగా 'భ్రమ' కలుగుతుంది

గమనిక

ఒకసారి చేసిన ట్రిక్ మూడు నాలుగుసార్లు చేసిన పర్వాలేదు మరికొ శ్రేయస్కరం

– భావరాజు కామేష్

వారికోసం, వారి ఆనందం కోసం, వారి కెలాంటి యితర సమాజీవనం కోసం ఎంచ సైపుగా మార్చుకోవాలి" అన్నాడు, ఆవేశంగా!

ఇంతలో రాము పరుగుపరుగున వచ్చాడు

అతని వదనం వివర్ణమై ఉంది, మనిషి బాగా రొప్పుతున్నాడు

"నాన్నా ఏం జరిగింది" అన్నాడు పెనుకాస్తే.

"ఏమైందిరా, రాము" ఆత్రంగా అడిగాడు, వలపలరావు.

కాంతాలక్ష్మమ్మ కూడా లోపలినుండి వచ్చి ఆత్రపడింది.

"యిమా కేసు యాక్సిడెంటయింది కాలేజి నుండి రిక్షాలో యింటికి వెళ్తుంటే. లారీ గుద్దేసిందట. అందుచే హాస్పిటల్‌లో ఉన్నారిపుడు" అన్నాడు

చలపతిరావు, కాంతాలక్ష్మమ్మ అదిరిపడి, ఒకరి ముఖాలొకరు చూసుకున్నరు

బాలిరెడ్డి సందేహించడాన్ని గమనించి, అపనారావుగారు అతని భుజం మీద చెయ్యివేసి, అన్నారు "సందేహించకు బాలి ఎవరో కాదు నీ రక్తం పంచుకుపుట్టిన సంతానం పంతాలు, పట్టింపులు ప్రాణాపాయంలో కాదు నేనూ వస్తున్నాను అందరం కలిసే వెళ్దాం ఇప్పటి వరకూ సాగిన మూర్ఖత్వంచాలు ఇప్పటికైనా నిజం తెలుసుకొని కళ్ళుతెరవడం మనిషిగా నీ కనీస ధర్మం"

(ఇంకా వుంది)

వారఫలం

2–9–1977 శుక్రవారం మొదలు

8–9–1977 గురువారం వరకు

మేషం — ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది మీ ప్రయత్నాలు ఫలిస్తాయి రావలసిన డబ్బు అందుతుంది వ్యాపారం ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మిత్రులు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం — శ్రమకలుగుతుంది ఏమాత్రం వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి మిత్రులు బాగుంటాయి స్త్రీలకు- ఆరోగ్యం బాగుండదు సాహిత్య కళారంగాల్లో వ్యాప్తి ఉంటుంది.

మిధునం — ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి స్త్రీలకు- కుటుంబ వ్యవహారాల్లో శ్రద్ధ కలుగుతుంది అలంకార వస్తువులు పొందుతారు

కర్కాటకం — అధికారులవల్ల ఒరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి నూతన పరిచయం లభిస్తుంది రావలసిన డబ్బు అందుతుంది వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి వారం ఆఖరులో వ్యతిరేకమైన వార్తలు వింటారు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి

సింహం — అనుకూలమైన వార్తలు వింటారు విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి స్త్రీలకు— బంధుమిత్రులను కలుసుకొంటారు అలంకారవస్తువులు పొందుతారు

కన్య — మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో శ్రమకలుగుతుంది వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు సంతోషకరమైన సమాచారం అందగలదు

తుల — రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు

యువతరం

ఒక ప్రక్క నాటకాల్లో నటిస్తూ మంచి నటుడిగా రూపం దిద్దుకుంటున్న యు. నాగరాజు మరో ప్రక్క విజయవాడ కె బి ఎన్. కళాశాలలో బీ. కాం చివరి సంవత్సరం చదువుతున్నాడు. గుంటూరు హిందూకళాశాల నిర్వహించిన అంతర్ కళాశాలల నాటక పోటీలలోనే గాక ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహించిన నాటికల పోటీలలోను ఉత్తమ నటుడు, దర్శకుడిగా బహుమతులు సంపాదించాడు



ఏకపాత్రాభినయాలు చేసాడు రేడియో నాటికల్లో పాల్గొన్నాడు చిత్రలేఖనం, కథ వ్రాయటం ఇతని హాబీలు కె బి ఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వారికి స్వయంగా 'యప్‌బ్లం' వ్రాసి ఇచ్చి బహుమతి పొందాడు కళాత్మకమయిన సినీమాలు చూస్తాడట! సిరిసిరిమువ్వలోని "అందానికి అందం ఈ పుత్తడి బొమ్మ" అనే పాట, ఆ సన్నివేశం నచ్చాయట సినీతారల్ని చూడాలన్న సరదా వుంది!

ఈ మధ్యనే వోటింగ్ హక్కు సంపాదించుకున్న ఈ యువకుడికి బీర్, విస్కీ లాంటివి త్రాగాలని లేదుట "నే నెప్పుడూ అమ్మాయిల్ని ఏడిపించలేదు అసలు ఈ రోజుల్లో అమ్మాయిలే అబ్బాయిల్ని ఏడిపిస్తున్నారు" అని ఆరోపణ చేసాడు నాకు ఆటలు ఆడాలనే వుంది కానీ నాటకాల్లో పాల్గొనటంవల్ల ఆటలు ఆడటానికి తీరిక దొరకటం లేదు అన్నాడు వాళ్ల కాలేజీ నాటకవిభాగం సెక్రటరీగా ఎన్నుకోబడ్డాడు ధరలు పెరగటానికి కారణం దొంగ నిల్వదారులు, వారికి తోడ్పడేవారేన* అంటున్నాడు. ఈతడి ఆశయం మంచి నటుడిగా స్థిరపడాలన్నదని వేరేచెప్పక్కరలేదు [సు—]

వారఫలం

వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వారం ఆఖరులో నూతన వ్యవహారాలు లాభించగలవు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అనవసరమైన వ్యయం జరుగుతుంది

వృశ్చికం — వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి మీ ఆలోచనలు ఫలిస్తాయి భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఎవరితోను వాదప్రతివాదాలు తగవు.

ధనుస్సు — వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది మిత్రుల సహాయం లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి యితరుల విమర్శ భరించవలసివస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి

మకరం — ఆర్థిక వ్యవహారాల్లో వెంగపాటాలు తగవు ప్రయాణాలు వాయిదా పడతాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో మీ అంచనాలు తారుమారుకాగలవు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది బంధువులకు సహాయం చేస్తారు.

కుంభం — వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం — ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి రావలసిన డబ్బులందగలదు వృత్తిలో పోటీదారిపోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది బంధువులు సహాయం చేస్తారు.

—మహేష్

ప్రదేశ్ సాహిత్య అకాడెమీ
వార్షికోత్సవం

సి రాజగోపాలాచారి ఒక్క విషయాన్ని గురించి పదిసార్లు ప్రసంగించినా, పదిసార్లు పునరుక్తి లేక సరికొత్త సంగతులు చెప్పేవారు రాజకీయాలలో ఆయన శిష్యుడయిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికి కూడ ఆ పద్ధతే అలవడిందనుకుంటాను ఇదేళ్లుగా ఆ విధానిలో ఆయన ప్రసంగాలు వింటున్నాను ప్రతి ప్రసంగంలోను నిత్య నూతనత విరాజిల్లుతూంటుంది ఆగస్టు 6, 7 తేదీలలో ఆంధ్ర సారస్వత పరిషత్తులో హాలులో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ 20 వ వార్షికోత్సవం లోను ఇది మరల నిరూపితమయింది 20 సంవత్సరాల క్రితం ఆంధ్ర యువతీ మండలి హాలులో ఆరంభమయిన సాహిత్య అకాడెమీ లోపల పుచ్చులు, బయట తుఫానులు లేక నేడు శాఖోపశాఖలుగా విస్తరిల్లి మహా వటవృక్షమయింది 20 సంవత్సరాల సాహిత్యానికి అద్దంపట్టే అవకాశం దీనికి కలిగింది ఒక బలనాయంలో (బాధ్యతతో) కేవలం సింహావలోకనమే కాక, అకాడెమీ ద్వారాలు అందరికీ తెరిచి, ఈ నాటి సాహిత్యానికి కూడా దర్పణంగా ఉండడానికి కృషి చేశాము గడచిన 20 సంవత్సరాలలో సాహిత్యమేమీ పలవబడలేదు అని గౌరవం ఏమీ కొరవడలేదు కాని, ఆ గౌరవానికంతా మేమే కారణమని గొప్పలు చెప్పుకోవటం లేదు మేమూ రథాన్ని లాగుతున్నాము లనే మాట్లనే చెబుతున్నాము కాని మన రచయితలు ఇంక ఎదగాలి ఏ కోడిలాగానో, కాకిలాగానో పాములాగానో నేల మీద ఎగరడం కాక, గరుత్మంతుల్లాగా ఎగిరి విహరించాలని కోరుతున్నాను అని 6 వ తేదీ అధ్యక్ష పీఠం నుంచి డాక్టర్ రెడ్డి అన్నారు ఉత్సవాలను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ శారదాముఖర్జీ దేశంలో వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సామరస్య సౌహార్దాల సాధనకు దేశంలోని వివిధ భాషలలోని ఉత్తమ గ్రంథాల పరస్పర అనువాదం కావాలన్నారు. ఆమె అకాడెమీ ప్రచురించిన భాగవతం రచయితుల మహోన్నత ప్రత్యేక సంచిక ముద్రగు ఆరు పుస్తకాలను ఆవిష్కరించారు ప్రారంభంలో కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం చెబుతూ 20 సంవత్సరాల నివేదికను చదివారు డాక్టర్ వెంకటావధాని అకాడెమీ 20 సంవత్సరాల కృషిని వివరిస్తూ, అకాడెమీ త్వరలో ప్రామాణికమైన తెలుగు నిఘంటువును ప్రచురిస్తున్నారు శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ఆధునిక కవితలో ఉద్యమాలను గురించి ప్రసంగించారు 7 వ తేదీ సమావేశంలో ముఖ్య అతిథి, విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ తెలుగులోని ఉత్తమ గ్రంథాలు ఆంధ్రప్రదేశ్ సరిహద్దులలోని వివిధ భాషలలోకి అనువాదం కావాలని సూచించారు అకాడెమీ భవనం నిర్మాణానికి లక్ష రూపాయలు మంజూరు చేస్తామని హామీ

హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర


యిచ్చారు తర్వాత కథానికను గురించి డాక్టర్ పోరంకి దక్షిణామూర్తి ప్రసంగిస్తూ అకాడెమీ ఈ సాహిత్య ప్రక్రియను పాటించాలని కోరారు తెలుగులో విమర్శను గురించి డాక్టర్ కొలకలూరి ఇనాక్ ప్రసంగిస్తూ శ్రీ విశ్వనాథ సత్యనారాయణపై వచ్చినంత విమర్శ ఏ రచయిత మీదా రాలేదన్నారు తెలుగు నాటక నాటికలను గురించి శ్రీ డి రామలింగం ప్రసంగిస్తూ నేడు శ్రీ గణేశ్ పాత్రో నాటికలు సాహిత్య దృష్టితోను, ప్రదర్శన దృష్టిలోను, ప్రజాదరణ దృష్టితోను గొప్పవన్నారు డాక్టర్ బోయి భీమన్న కృతజ్ఞతా సమర్పణతో 20 సంవత్సరాల ఉత్సవం సమాప్తమయింది


ఉస్మానియా కొత్త కులపతి

ఏ పరిపాలనలో ఉన్నవారో, రాజకీయనాయకులో కాక, విద్యావేత్త మరల ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కులపతి కావడం హర్షించదగిన విషయం పరిపాలన, రాజకీయాలు వంటి విద్యేతర రంగాల నుంచి వచ్చిన వారికి కర్రపెత్తనం తప్ప మరొకటి తెలీదంటే చాలమందికి కోపం రావచ్చు ఈ సారి అట్లా కాకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ శాఖ అధిపతి, ఆర్ట్స్, సోషల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాలు ప్రొఫెసర్ డాక్టర్ జి రామిరెడ్డి కులపతి అయ్యారు ఇంతకు ముందు కులపతిగా వున్న శ్రీ పి జగన్మోహనరెడ్డి నగర్వాలా, బన్సీలాల్ అభియోగాల విచారణకు ఏక సభ్య కమిషన్‌గా నియమితులయినందున కులపతిపదవికి రాజీనామా యిచ్చినందున డక్టర్ రామిరెడ్డి కులపతిగా నియమితులయ్యారు ఈయన మిత భాషి, మృదు హృదయుడు, విద్యా పాలనా రంగాలలో అపారానుభవం గలవారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పొలిటికల్ సైన్సులో ఎం ఎ పట్టంపుచ్చుకున్న తర్వాత లండన్‌కువెళ్లి ఎం ఎస్‌సి డిగ్రీ పొందారు ఉస్మానియా విశ్వ విద్యాలయం పి హెచ్‌డి లయ్యారు 1973—74 లో విస్కాన్సన్ విశ్వవిద్యాలయం ఫెలోషిప్పు పొంది పరిశోధన జరిపారు రాజకీయ శాస్త్రం పైన, పరిపాలనను గురించి పెక్కు గ్రంథాలు, వ్యాసాలు, వ్రాశారు వరంగల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కేంద్రములో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ప్రొఫెసరు గాను, ఐ సి ఎస్. ఎస్ ఆర్ దక్షిణ ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్‌గా పని చేశారు ఈయన పదవి కాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యస్థాయి మరింత పెరుగగలదని పలువురు ఆశిస్తున్నారు

ఉపశ్రుతి

"ఏమి సార్ మీరు సాహిత్య విమర్శలోను, భాషా శాస్త్రంలోను కృషి చేసి, ఎన్నో గ్రంథాలు వ్రాశారు తెలుగులో విమర్శను గురించి ప్రసంగించిన డాక్టర్ కొలకలూరి ఇనాక్ మీ పేరే ఎత్తక, పదవులలో ఉన్నవారిని మాత్రం ప్రస్తావించారేమండీ? అని సాహిత్య అకాడెమీ 20వ వార్షికోత్సవంలో ఒక శ్రోత అడిగారు "అదిగో ఆయన అక్కడే ఉన్నారు గదా అడగకపోయారా? అన్నాను నేను పక్కన ఉన్న మరొక పెద్దమనిషి అన్నారు గదా "సార్! బాగానే వుంది మీ ప్రశ్న పదవుల్లో వున్న వారిని పొగడక ఏ ప్రయోజనమూ లేని రామచంద్రవంటి వారిని పొగుడుతూ కూచోడానికేనా వక్తల ఎని? అని ఎదురు ప్రశ్న వేశారు నేను వింటూ పూరుకున్నాను





దర్శనాలనుగురించి

వేదాలు నాలుగున్నట్లూ, వేదాంగాలు నాలుగు ఉన్నట్లు మనకు ప్రధానంగా ఆరుదర్శనాలు ఉన్నవి అవి పూర్వ మీమాంస, ఉత్తర మిమాంస, న్యాయం, వైశేషికం, సాంఖ్యం, యోగం అనెవి ఈ దర్శనాలకు సూత్రగ్రంథాలు ఉన్నవి పూర్వ మీమాంసా సూత్రాలను జైమిని ముని, ఉత్తర మీమాంసా సూత్రాలను వ్యాసుడు, న్యాయ సూత్రాలను గౌతముడు. వైశేషిక సూత్రాలను కణాదుడు. సాంఖ్య సూత్రాలను కపిలుడు, యోగసూత్రాలను పతంజలి రచించారు ఇవి వేదప్రామాణ్యాన్ని అంగీకరిస్తాయి ఇవి వైదిక దర్శనాలు ఆస్తిక దర్శనాలు!

ఈ దర్శనాల ప్రయోజనం ఏమిటి?

ఈ దర్శనాలు తత్వాన్ని బోధిస్తాయి. దేని వలన చూడబడునో అది దర్శనమని దీని యర్థము ఆ చూడబడు పదార్థమేది? అను ప్రశ్నకు సమాధానము తెలుసుకోవలసి యున్నది

ఈ విషయమును చర్చించునపుడు శ్రీరమణ మహర్షులు చెప్పినట్లు తొలుత 'నేనెవ్వరు?' అని ప్రశ్నించు కొనవలెను. పిదప మరికొన్ని సందేహములును కలుగును. 'ఈ శరీరము నేనా? ఈ దేహమునకును నాకును గల సంబధమేమి? నాయథార్థ స్వరూపమేమి? ఈ దేహము అస్థిరముకదా? నశించునది కదా? ఈదేహమునకు నాశరహితమైన పదార్థమేదయిన ఉన్నదా? అనియు ప్రశ్నలు కలుగును అంతతో తీరదు. ఈ విశ్వానికంతటికీ ఒక కర్త ఉన్నాడా? ఉంటే అతనికీ మానవులకూ సంబంధమేమైనా ఉన్నదా? అనేరీతి ప్రశ్నలకు చర్చలకు ఎంతో అవకాశం ఉన్నది. వీటి కన్నిటికీ ఈ దర్శనాలలో—వివిధ మార్గాలలో సమాధానం ఇవ్వబడింది. ఈ దర్శనాలలో ఈవిధమైన అవలోక ఉండడం వల్ల వీటికి దర్శనాలనే పేరువచ్చినదని కూడా చెప్పవచ్చును ఇలాతెలుసుకోవడమే తత్వజ్ఞానం.

ఇవి వేదాలమీద ఆధారపడి ఉన్నవి. అంతర్దృష్టులైన మహనీయుల అనుభవాలు వీటికి ఆధారాలు మానవుడు ఐహికసుఖాల వలన విరక్తిని పొంది, ఉత్కృష్టమగు శాంతిని పొందడం ఎలాగో, ఆ మార్గాన్ని ఈదర్శనాలు చూపుతున్నవి

పయి ఆరూ వేద సంబంధం కలవగుట వల్ల ఆస్తిక దర్శనాలు. వేద ప్రామాణ్యం అంగీకరించని—నాస్తికదర్శనాలున్నూ ఉన్నవి. అవి చార్వాక దర్శనం, బౌద్ధదర్శనం, మొదలైనవి అయితే మొదటి ఆరు దర్శనాలే బహుళ వ్యాప్తిలో ఉన్నవి.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Stree
Gandhinagar, Vijayawada-3. Editor. S. Radhakrishna

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక
దిన పత్రిక పెట్టింది పేరు ... మీరు మీ కాపీ మీ ఊరి ఏజెంటు
ద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3
లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి
గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి

పురుషులందరూ సృష్టింపబడ్డారు ఒకలాగే
అదృష్టవశాత్తూ స్త్రీలందరూ లేరు అలాగే



ప్రేయసీ! నువ్వో స్త్రీని కలుసుకున్నంత మాత్రాన అందర్నీ కలుసుకున్నట్లు కాదు. బోంబే డైయింగ్ మీలో ప్రతి ఒకరికీ తన ప్రత్యేకమైన రూపకల్పనలందిస్తూ, అందాలతో చిందులు తొక్కుతోంది. స్నిగ్ధంగాను, ముగ్ధత్వంతోను లేదా పరవళ్ళు తొక్కుతున్నట్లు. అసలు స్త్రీల సంగతే అంత

బోంబే డైయింగ్

BD 1625